www.ninadam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం


శనివారం 14- 6 - 2025 | సంపుటి : 21 | సంచిక : 268 | పేజీలు : 12 + 8 | వెల : రూ. 7/-

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ఇప్పటికైనా ఒప్పందం చేసుకోండి..

ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక!



**ఇరాన్:** ఇరాన్ అణు సమస్యను దౌత్య మార్గాల్లో పరిష్కరించు కునేందుకు అమెరికా కట్టుబడి ఉందని ఇప్పటికే ఆ దేశా ధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. తాజాగా అణు ఒప్పందంపై ఇరాన్‌కు ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదని.. ఇకనైనా అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలన్నారు. పరిస్థితి చేయి దాటకముందే తమతో చర్చలు జరపాలని స్పష్టం చేశారు.

2వ పేజీలో..

### సీటు విరిగి ఎగిరిపడడంతో

# బతికిపోయా

## అంతా క్షణాల్లో జరిగిపోయింది ఎలా బతికానో ఆశ్చర్యంగా ఉంది

### మృత్యుంజయుడు రమేశ్ విశ్వాస్ వెల్లడి
### ఆస్పత్రిలో రమేశ్‌ను పరామర్శించిన ప్రధాని మోడీ


- ప్రమాదస్థలాన్ని పరిశీలించిన మోడీ
- ప్రమాద వివరాలపై అధికారులతో ఆరా
- ప్రధాని వెంట సిఎం భూపేంద్రపటేల్, రామ్మోహన్ నాయుడు
- ఘటనపై విమానాశ్రయంలో అధికారులతో సమీక్ష
- ఆస్పత్రిలో క్షతగాత్రులకు పరామర్శ



అహ్మదాబాద్,జూన్13(నినాదం): అహ్మదాబాద్ నుంచి లండన్‌కు బయలుదేరిన ఎయిరిండియా విమానం గురువారం ఘోర ప్రమాదానికి గురైన ప్రాంతాన్ని ప్రధాని మోడీ పరిశీలించారు. ప్రమాద ఘటనలో మొత్తం 265 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ శుక్రవారం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఘటనాస్థలానికి వెళ్లి అక్కడి పరిస్థితిని పరిశీలించారు. ప్రమాద వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదస్థలిలో కేంద్రమంత్రి రామ్మోమన్ నాయుడు, గుజరాత్ సిఎం భూపేందర్ పటేల్ కూడా ఉన్నారు. అక్కడ వీరంతా కలియతిరిగి ప్రమాద తీరును పరిశీలించారు. విమానం కుప్పకూలిన ఆనవాళ్లను మోడీ నిశితంగా పరిశీలించారు. ఘటనాస్థలాన్ని పరిశీలించిన తర్వాత మోదీ అహ్మదాబాద్ ఎయిర్‌పోర్టులో ప్రమాదంపై సమీక్ష నిర్వహించారు.

అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రికి చేరుకున్న మోడీ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన ఏకైక విమాన ప్రయాణికుడు విశ్వాస్ కుమార్‌ను ప్రధాని పరామర్శించారు. గాయపడిన ఇతర మెడికోలతోనూ మోదీ మాట్లాడి ధైర్యం చెప్పారు. ఆయన వెంట గుజరాత్ సీఎం భూపేంద్ర పటేల్, కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర హోంమంత్రి హర్ష్ సంఘవి తదితరులు ఉన్నారు. అనంతరం ఈ ప్రమాదంపై మోదీ స్పందించారు. ఇది ఊహించని పెను విషాదమని, బాధిత కుటుంబాల బాధను తాను అర్థం చేసుకోగలననంటూ విచారం వ్యక్తం చేశారు. ఆప్తులను కోల్పోయినబాధ దీర్ఘకాలం ఉంటుందని, ఆ వేదనను మాటల్లోనే చెప్పలేమని అన్నారు. ఈ విషాద సమయంలో తన ఆలోచనంతా బాధిత కుటుంబాల గురించేనని తెలిపారు. మరోవైపు ఎయిరిండియా ఎండీ, సీఈఓ

02





సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు.

02

**దొరికిన బ్లాక్ బాక్స్..**

**విమాన ప్రమాదానికి కారణం అదేనా..?**

02

### కర్ణాటకలో ఘోర

# రోడ్డు ప్రమాదం..

## ఆరుగురు ఏపీ వాసుల మృతి

### బాధిత కుటుంబాలకు సహాయం అందేలా చూస్తాం: మంత్రి మండిపల్లి



హొస్కోటె: కర్ణాటకలోని హొస్కోటె వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చిత్తూరు నుంచి బెంగళూరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఓ లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో 3 నెలల చిన్నారి సహా ఆరుగురు మృతి చెందారు. మృతులను చిత్తూరు జిల్లా గంగాధర నెల్లూరు నియోజకవర్గ వాసులుగా గుర్తించారు.

**బాధిత కుటుంబాలకు సహాయం అందేలా చూస్తాం: మంత్రి మండిపల్లి**

కర్ణాటక హొస్కోటె వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనలో చిత్తూరు జిల్లాకు చెందిన వారు మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి అధికారులను అడిగి సమాచారం తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి సహాయం అందేలా చూస్తామన్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

### విత్‌డ్రా చేసుకోకపోతే

# న్యాయపోరాటం

### విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్



**విజయవాడ, (నినాదం):** తల్లికి వందనంలో రూ. 13వేలు ఇచ్చి రూ. 2వేలు నా ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతలకు తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రూ. 2వేలు నా ఖాతాలో పడినట్టు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే వారిపై చట్టప్రకారం ముందుకెళ్తానని తేల్చి చెప్పారు. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలోని 80శాతంమంది పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందించామని లోకేశ్ తెలిపారు. "స్కూళ్లు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు అందించాం. మిగిలిన 20శాతం మందికి ఈనెల 20వ తేదీ లోపు అందిస్తాం. ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తాం. కొందరి ఖాతాలు యాక్టివ్ లేక నిధులు తిరిగి వచ్చాయి. ఆయా ఖాతాలు యాక్టివ్ చేసుకోవాలని తల్లులను కోరుతున్నాం. ఖాతాలు యాక్టివ్ అయ్యాక

02

### తప్పులు కప్పిపుచ్చుకునేందుకు

# బురదజల్లే యత్నం

నకిలీ పట్టాలతో పేదలను మోసం చేసిన పేర్నినాని

**దొంగపట్టాలపై విచారణతో వణికి పోతున్నాడు**

అరెస్ట్ భయంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న నాని

**మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర**



**మచిలీపట్టణం, జూన్13 (నినాదం):** చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేం దుకు బురదజల్లే కార్యక్ర మాలకు మాజీమంత్రి పేర్ని నాని పాల్పడుతున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఎన్నికల్లో తన కొడుకుని గెలిపించు కోవడం కోసం పడరాని పాట్లు పడి, చేయరాని తప్పులు చేశారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని నకిలీ పట్టాల వ్యవహారంపై మంత్రి కొల్లు రవీంద్ర షాకింగ్ కామెంట్స్ చేశారు. పేర్ని నానికి మతి భ్రమించిందని ఆరోపించారు. అరెస్ట్ భయంతో పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి నేతలను ఎందరినో చరిత్రలో చూశామని..అవాకులు చవాకులు పేలిన చాలమంది నేతలు కాలగర్భంలో కలిసిపోయారని ఆక్షేపించారు.

02

### నన్ను వేధించాలని

# చూస్తున్నారు..

### నఖిలీ పట్టాల కేసుపై పేర్నినాని

02



**కడప, (నినాదం):** తనను అరెస్ట్ చేయించడమే మంత్రి కొల్లు రవీంద్ర లక్ష్యం అని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. మోకా భాస్కర రావు మర్డర్ కేసులో కొల్లు రవీంద్ర అరెస్ట్ కావడంతో తనపై కక్ష కట్టారని విమర్శించారు. నకిలీ పట్టాల కేసులో తనను అరెస్ట్‌చేయాలని చూస్తున్నారని చెప్పారు. ఎన్నికల ముందే తాను నఖిల పట్టాలు పంచుతున్నానని ప్రచారం చేశారని మరి అప్పుడే ఎందుకు అరెస్ట్ చేయించలేదని అన్నారు.

### కొమ్మినేని అరెస్ట్‌పై

# సుప్రీం తీర్పు'..

02



### మాజీ మంత్రి రోజా ట్వీట్

సుప్రీంకోర్టు తీర్పుపై రోజా హర్షం వ్యక్తం చేశారు. "ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో కొమ్మినేనికి ఎటువంటి సంబంధం లేదని కూడా న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది.

### ఇక్రిశాట్ స్కూల్‌ను

# సందర్శించిన పవన్

### మార్క్ శంకర్ అడ్మిషన్ కోసమేనని సమాచారం





**హైదరాబాద్, (నినాదం):** ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హైదరాబాద్ శివారు సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరు వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన ఇక్రిశాట్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌ను సందర్శించారు. ఒక తండ్రిగా తన విధి నిర్వహణ కోసం డిప్యూటీ సిఎం సెలవు తీసుకున్నారని, కుమారుని అడ్మిషన్ కోసం ఆయన అక్కడికి వెళ్లారని సమాచారం.

02

### 16న విచారణకు

# రండి

### కెటిఆర్‌కు మరోమారు ఎసిబి నోటీసులు



**హైదరాబాద్, (నినాదం):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఏసీబీ మరోమారు నోటీసులు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కేసుకు సంబంధించి ఈనెల 16న సోమవారం ఉదయం పది గంటలకు విచారణకు హాజరుకావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొంది. అయితే ఈ కేసుకు సంబంధించి గత నెల మే 28న విచారణకు హాజరుకావాల్సిందిగా మే 26వ తేదీన కేటీఆర్‌కు ఏసీబీ నోటీసులు పంపింది. అయితే ఆ సమయంలో కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఈ నేపథ్యంలో విదేశీ పర్యటన ముగిసిన తర్వాత విచారణకు హాజరువుతానని ఏసీబీకి మాజీ మంత్రి సమాచారం ఇచ్చారు. దానికి అంగీకారం తెలిపిన ఏసీబీ.. తాజాగా మరోసారి కేటీఆర్‌కు నోటీసులు జారీ చేసింది.

## జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు: మంత్రి సీతక్క

**జూలైలో ఎన్నికలు.. త్వరలోనే నోటిఫికేషన్‌విడుదల**

**సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు**

02



### ఇజ్రాయెల్ భీకర దాడుల్లో

# ఆరుగురు న్యూక్లియర్ సైంటిస్టులు మృతి



**జెరూసలెం:** పశ్చిమాసియా మరోసారి రగులుతోంది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ భీకరంగా విరుచు పడింది. ఇరాన్ న్యూక్లియర్, మిలటరీ స్థావరాలపై శుక్రవారం జరిపిన దాడుల్లో ఆ దేశానికి చెందిన ఆరుగురు ప్రముఖ అణ్వస్త్ర శాస్త్రజ్ఞులు మరణించగా.. పలువురు మిలటరీ సీనియర్ నేతలు గాయపడ్డారు. 'రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడి ఇటీవల కాలంలో ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్‌పై జరిగిన అతిపెద్ద దాడిగా గుర్తించారు.

02



## 'సుప్రీం ఆదేశాలు వారికి చెంపపెట్టు'.. మాజీ సీఎం

02

సుప్రీంకోర్టు ఆదేశాలు సీఎం చంద్రబాబుకు పెద్ద చెంపపెట్టు అంటూ మాజీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు గట్టిగా బుద్ధి చెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం.

# అర్హులందరికీ సాయం..

### తల్లికి వందనంపైమంత్రి లోకేశ్ సమీక్ష



**అమరావతి:** కూటమి ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా ప్రారంభించిన తల్లికి వందనం పథకం అమలు తీరుపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌తో విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు. ఉండవల్లిలోని నివాసంలో జరిగిన ఈ సమీక్షలో విద్యాశాఖ అధికారులతో పాటు ఆర్థికశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తల్లికి వందనం పథకం కింద ఇప్పటి వరకు ఎంతమంది లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమయ్యాయో వివరాలను నారా లోకేశ్ అడిగి తెలుసుకున్నారు.

అర్హులు ఎంతమంది ఉన్నా వారందరికీ సాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌బీఐ దగ్గర ఫండ్ క్లియరెన్స్‌లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉండి నిధుల జమకాని వారికి షెడ్యూల్ ప్రకారం గ్రామ, వార్డు సచివాలయాలు, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఫిర్యాదులు స్వీకరించాలని ఆదేశించారు. తల్లుల బ్యాంక్ అకౌంట్లు ఇన్ యాక్టివ్‌గా ఉన్నవారి విషయంలో యాక్టివ్ చేసేందుకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు ఫోన్ నెంబర్లకు సందేశాలు పంపాలని, వారు యాక్టివ్ చేసుకున్న వెంటనే నిధులు నేరుగా ఖాతాలో జమచేయాలని సూచించారు.

## కారులో తరలిస్తున్న రూ.4.5కోట్లు మాయం

### డ్రైవర్, గుమస్తా పరారీ

02

### పలు అభివృద్ధి పనులకు

# ఆమోదం

- రూ.1,052 కోట్లతో టెండర్లకు ఆమోదం
- సీడ్ యాక్సెస్ రోడ్‌ను నేషనల్ హైవేకు కలిపేందుకు రూ.682 కోట్లతో టెండరు

### సీఆర్‌డీఏ సమావేశంలో పాల్గొన్న చంద్రబాబు



**అమరావతి, (నినాదం):** ముఖ్య మంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో సీఆర్‌డీఏ అథారిటీ49వ సమా వేశం జరిగింది. అమరా వతి గవర్నమెంట్ కాం ప్లెక్స్ పరిధిలోని 1,450 ఎకరాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ. 1,052 కోట్లతో టెండర్లు పిలవడానికి ఆమోదించింది. సీడ్ యాక్సెస్ రోడ్‌ను నేషనల్ హైవేకు కలిపేందుకు రూ. 682 కోట్లతో టెండరు పిలవాలని నిర్ణయించారు. గ్రీన్ అండ్ బ్లూ సిటీ నిర్మాణంపై నిపుణులతో మాట్లాడామని పట్టణాభివృద్ధి శాఖమంత్రి నారాయణ తెలిపారు. ఉత్తర ప్రదేశ్ పర్యటనలో లక్నో లో రివర్ బండ్ ఎలా కట్టారు.. అక్కడ సాలిడ్ వేస్ట్ ప్లాంట్లు ఎలా ఉన్నాయనేది అధ్యయనం చేశామన్నారు. యూపీ అధికారులు కూడా ఇక్కడకు వచ్చి సాలిడ్ వేస్ట్ ప్లాంట్లపై అధ్యయనం చేయనున్నారని వివరించారు.



### కొమ్మినేనికి

# సుప్రీంలో ఊరట

### మరోమారు ఇలాంటి చర్చలు చేయరాదని హెచ్చరిక

**న్యూఢిల్లీ, (నినాదం):** అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీం కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన జస్టిస్ పీకే మిశ్రా ధర్మాసనం బెయిల్ మంజూరు చేస్తూ.. వెంటనే విడుదల చేయాలని ఆదేశాలిచ్చింది. అయితే మరోసారి అమరావతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయవద్దని కొమ్మినేనికి సుప్రీం ధర్మాసనం సూచించింది. భవిష్యత్తులో మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. కింది కోర్టు విధించిన షరతులకు లోబడే బెయిల్ మంజూరీ చేస్తున్నామని పేర్కొంది.

02

నినాదం

శనివారం, ఆంధ్రప్రదేశ్
14 జూన్ 2025
www.ninadam.co.in

# కారులో తరలిస్తున్న రూ.4.5కోట్లు మాయం..

మర్రిపాడు: కారులో తరలిస్తున్న రూ.4.5కోట్ల నగదు మాయమైన ఘటన నెల్లూరు జిల్లా సరిహద్దులో విజయవాడ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. వ్యాపారి లావాదేవీల్లో భాగంగా అహ్మదాబాద్‌కు చెందిన వ్యాపారి రూ.4.5కోట్ల నగదును ఢిల్లీ నుంచి చెన్నైకి కారులో డ్రైవర్, గుమస్తాకు ఇచ్చి పంపించారు. నగదుతో ఉన్న కారు నెల్లూరు జిల్లా సరిహద్దు వద్దకు రాగానే జీపీఎస్ సిగ్నల్ కట్ అయినట్టు వ్యాపారి గుర్తించారు. గుమస్తా, డ్రైవర్‌కు ఫోన్ చేయగా ఇద్దరి ఫోన్లు స్విచ్ఛాఫ్ అయ్యాయి. దీంతో నగదు మాయమైనట్టు తెలుసుకున్న వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేశారు. రంగంలోకి దిగిన పోలీసులు నెల్లూరు జిల్లా సరిహద్దులో మర్రిపాడు వద్ద జాతీయ రహదారిపై కారును గుర్తించారు. కారులో ప్రత్యేక లాకర్లను గుర్తించి.. వాహనాన్ని మర్రిపాడు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ



ఘటనకు సంబంధించి నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## దొరికిన బ్లాక్ బాక్స్.. విమాన ప్రమాదానికి కారణం అదేనా..?

అహ్మదాబాద్: ఎయిర్ ఇండియా బోయింగ్ 787-8 విమానం ఘోర ప్రమాద ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ప్రమాదానికి సంబంధించిన కీలక సమాచారాన్ని వెల్లడించే బ్లాక్‌బాక్స్ శుక్రవారం నాడు లభ్యమైంది. విమానం ఢీకొట్టిన డాక్టర్ల హాస్టల్ పైకప్పుపై ఈ బ్లాక్ బాక్స్ దొరికినట్లు ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో తెలిపింది. గుజరాత్ ప్రభుత్వానికి చెందిన 40 మంది సిబ్బంది సాయంతో ఏఏఐబీ టీమ్ జరిపిన గాలింపు చర్యల్లో ఇది దొరికింది. పేరుకే బ్లాక్ బాక్స్ కానీ మెరిసే ఆరెంజ్ కలర్‌లో ఈ బాక్స్ ఉంటుంది. శిథిలాల్లోనూ, నీటిలోనూ సులభంగా దీన్ని గుర్తించే వీలుంటుంది.విమానం వేగం, ఎంత ఎత్తులో ఎగురుతోంది, ఇంజన్ పనితీరు, కాక్‌పిట్ ఆడియో వంటి కీలక సమాచారం ఈ బ్లాక్‌బాక్స్‌లో ఉంటుంది. పైలట్లు, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ మధ్య సంభాషణలు రికార్డవుతాయి. ఎలాంటి విపత్తులు ఎదురైనా డేటా చెక్కుచెదరకుండా ఉండేలా బ్లాక్ బ్యాక్‌ను రూపొందిస్తారు. తీవ్ర ఉష్ణోగ్రతను, నీటిలో పడినా తట్టుకుని ఇది నిలబడుతుంది. స్టీల్, టైటానియం వంటి మెటీరియల్‌తో రూపొందిస్తారు. ప్రమాదం వాటిల్లినప్పుడు 'మేడే' అంటూ సమీపంలోని ఏటీసీకి పైలట్ సందేశం పంపుతారు. పైలట్–కోపైలట్ సంభాషణలు డిజిటల్ ఫ్లైట్ డేటా రికార్డర్‌లో నమోదవుతాయి. ఈ డీఎఫ్‌డీఆర్‌నే బ్లాక్‌బ్లాక్‌గా పిలుస్తారు

## విత్‌డ్రా చేసుకోకపోతే
# న్యాయపోరాటం

తల్లికి వందనం నగదు వేస్తాం. మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్– వన్ టీచర్ మోడల్ తీసుకొచ్చాం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో ఏడాదిలో చూపిస్తాం. ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికీ ఉచిత కరెంట్ ఇస్తున్నాం. సోమవారం నాటికి ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేస్తాం.మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ బడుల్లో నాణ్యత పెంచాలనేదే మా లక్ష్యం. అంగన్వాడీ పిల్లలకు తల్లికి వందనం వర్తించదు. వైకాపా హయాంలో విద్యాశాఖను నాశనం చేశారు. గతంలో విద్యాశాఖ మంత్రి ఏం చేశారో మాకు తెలియదు. ప్రభుత్వ బడుల్లో ఎంతమంది చదువుతున్నారో తెలుసుకునేందుకు వందరోజులు పట్టింది" అని మంత్రి లోకేశ్ అన్నారు.

## జీఎస్ఐ జాబితాలో
# బెలూం గుహలు..
### హర్షం వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్





అమరావతి, (నినాదం): భౌగోళిక వారసత్వ జాబితాలో ప్రఖ్యాత బెలూం గుహలకు గుర్తింపు దక్కడంపై పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నంద్యాల జిల్లా కొలిమిగుండ్లలోని బెలూం గుహలకు జీఎస్ఐ ప్రత్యేక గుర్తింపునివ్వడం సంతోషకరమన్నారు. పురాతన సంస్కృతికి నిలయాలు ఈ బెలూం గుహలని పేర్కొన్నారు. జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా ప్రకటనతో పర్యాటకంగా ఈ ప్రాంతానికి మరింత ప్రాచుర్యం లభిస్తుందని మంత్రి తెలిపారు. జీఎస్ఐ జాబితాలో చోటు దక్కడం వల్ల బెలూం గుహలు మరింత అభివృద్ధికి నోచుకోనున్నాయన్నారు. ప్రపంచంలో రెండోది, దేశంలోనే పొడవైన అంతర్భాగ గుహలుగా బెలూం గుహలు ప్రసిద్ధి చెందాయని వ్యాఖ్యానించారు. దేశ పర్యాటక ప్రదేశాల్లో రాష్ట్రంలోని బెలూం గుహలకు స్థానం దక్కుతుందని అన్నారు. విదేశీ పర్యాటకులను ఆకట్టుకునేలా మరింత ప్రచారం కల్పిస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతోందని మంత్రి దుర్గేష్ అన్నారు.

## ఇప్పటికైనా ఒప్పందం చేసుకోండి..
## ఇరాన్‌కు ట్రంప్ హెచ్చరిక!

ఇరాన్:ఇరాన్ అణుసమస్యను దౌత్య మార్గాల్లో పరిష్కరించుకునేందుకు అమెరికా కట్టుబడి ఉందని ఇప్పటికే ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ పేర్కొన్న విషయం తెలిసిందే. తాజాగా అణు ఒప్పందంపై ఇరాన్‌కు ట్రంప్ మరోసారి హెచ్చరికలు చేశారు. దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదని.. ఇకనైనా అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలన్నారు. పరిస్థితి చేయి దాటకముందే తమతో చర్చలు జరపాలని స్పష్టం చేశారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడుల అనంతరం ట్రంప్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు ఒక అవకాశం తర్వాత మరో అవకాశం ఇస్తూ వచ్చానన్నారు. యూఎస్‌తో అణు ఒప్పందం కుదుర్చుకోవా లని ఎన్నిసార్లు సూచించినప్పటికీ అందుకు టెహ్రాన్ అంగీకరించలేదని పేర్కొన్నారు.

ఇరాన్‌పై దాడి అద్భుతం: ట్రంప్

ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడిచేయడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్వాగతించారు. ఇజ్రాయెల్ అద్భుతమైన దాడుల చేస్తోందని వ్యాఖ్యానించారు. ఇజ్రాయెల్, ఇరాన్ పరిణామాలపై ఓ అంతర్జాతీయ మీడియా ట్రంప్‌ను ప్రశ్నించగా.. ఆయన ఈ మేరకు స్పందించారు. "ఇజ్రాయెల్ దాడులు అద్భుతంగా ఉన్నాయి. మేం ఇరాన్‌కు ఓ అవకాశం ఇచ్చాం. వాళ్లు సద్వినియోగం చేసుకోలేదు. పైగా తిప్పి కొట్టారు. ఎన్నిసార్లు తిరస్కరిస్తే.. పర్యవసానాలు అంతే తీవ్రతతో ఉంటాయి" అంటూ అమెరికా ప్రతిపాదనను ఇరాన్ తిరస్కరించిన విషయాన్ని పరోక్షంగా ప్రస్తావించారు. ఆ రెండు దేశాల మధ్య యుద్ధంలో అమెరికా ప్రత్యక్షంగాగానీ, పరోక్షంగా గానీ భాగస్వామి అవుతుందా అని ప్రశ్నించగా.. దీనిపై ప్రస్తుతానికి స్పందించాలనుకోవడం లేదంటూ సమాధానం దాట వేశారు.

## జూలై నాటికి సర్పంచ్ ఎన్నికలు: మంత్రి సీతక్క

హైదరాబాద్, (నినాదం): స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధం అవుతోంది. ఈ క్రమంలోనే లోకల్ బాడీ ఎన్నికలపై తాజాగా మంత్రి సీతక్క ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇవాళ మహబూబాబాద్ జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలను జూలైలో నిర్వహించబోతున్నామని, ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే విడుదల కానుందని చెప్పారు. ఈ ఎన్నికల్లో అన్ని జీపీలను కాంగ్రెస్ కైవసం చేసుకోవాలని, అందుకోసం పార్టీలో కొత్త, పాత నేతలు అనే భేదాభిప్రాయాలు లేకుండా అందరూ సమిష్టిగా పని చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు.

# ఇక్రిశాట్ స్కూల్‌ను సందర్శించిన పవన్

. అడ్మిషన్‌కు సంబంధించి వివరాలను సేకరించారని, పాఠశాలలో సౌకర్యాలను కూడా తనిఖీ చేసినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక వార్త వెలువడలేదు. ఇటీవల సింగపూర్‌లో మార్క్ శంకర్ చదువుతున్న పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. మార్క్ శంకర్‌ను తీసుకువచ్చేందుకు చిరంజీవి, ఆయన భార్య సురేఖలతో కలిసి డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్ సింగపూర్ వెళ్లారు. మార్క్ శంకర్‌ను ఇక్కడికి తీసుకుని వచ్చేందుకు నిర్ణయించి ఇక్రిశాట్ ఐఎస్‌హెచ్‌ను సందర్శించి.. అక్కడి టీచర్లతో మాట్లాడారు. కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌ను ఇక్రిశాట్‌లో చేర్పించేందుకే పవన్ అక్కడకు వెళ్లినట్లు– తెలుస్తోంది. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన ప్రమాదంలో పవన్, అన్నా లెజినోవా కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారు. ఈ ఘటనలో మార్క్ కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. అంతేకాకుండా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో ఇబ్బందిపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే మార్క్ శంకర్‌ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. కుమారిడికి ప్రమాదం జరిగిన సమయంలో పవన్ కళ్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పర్యటనలో ఉన్నారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ– సీఎం హుటాహుటిన సింగపూర్‌కు వెళ్లారు. అక్కడ చికిత్స తరువాత మార్క్ శంకర్‌ను ఇండియాకు తీసుకుని వచ్చేశారు. అనంతరం ఇక్కడ కూడా కొద్దిరోజుల పాటు– చిన్నారికి చికిత్స చేయించారు. ఇప్పుడు మార్క్ శంకర్ పూర్తిగా కోలుకున్నారు. ఈ ఘటన తర్వాత కుమారుడు మార్క్ శంకర్‌ను ఇండియాలోనే చదవించాలని పవన్ నిర్ణయించినట్లు– సమాచారం. అందులో భాగంగానే పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో మార్క్‌ను చేర్పించేందుకే అడ్మిషన్ కోసం పవన్ అక్కడకు వెళ్లినట్లు తెలుస్తోంది.

# సీటు విరిగి ఎగిరిపడడంతో బతికిపోయా

క్యాంప్‌బెల్ విల్సన్ కూడా ప్రమాదం జరిగిన ప్రాంతానికి వెళ్లి ఘటన జరిగిన తీరును పరిశీలించారు. ఆసుపత్రిలో క్షతగాత్రులను పరామర్శించారు. బ్రిటిష్ హైకమిషన్ అధికారులు కూడా నేడు అహ్మదాబాద్‌కు చేరుకున్నారు. ప్రమాద స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. జాగిలాల సాయంతో మృతదేహాల కోసం శిథిలాల కింద గాలిస్తున్నారు. ఈ ప్రమాద సమయంలో విమానంలో మొత్తం 242 మంది ప్రయాణికులు, సిబ్బంది ఉన్నారు. వీరిలో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒకే ఒక్క ప్రయాణికుడు మృత్యుంజయుడిగా బయటపడ్డారు. గుజరాత్ మాజీ సీఎం, భాజపా నేత విజయ్ రూపాణీ కూడా ఈ ప్రమాదంలో మృతి చెందారు. ఇక, ఈ విమానం బీజే వైద్య కళాశాల మెడికోల వసతి గృహ సముదాయంపై కూలిన సంగతి తెలిసిందే. దీంతో అందులోని 24 మంది మృత్యువాత పడ్డారు. విమానంలో 169 మంది భారత పౌరులు కాగా.. 53 మంది బ్రిటన్‌వాసులు, ఇతర విదేశీయులు ఉన్నారు.

**ప్రాణాలతో బయపడి ..**

అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం యావద్దేశాన్ని విషాదంలో ముంచెత్తింది. టేకాఫ్ అయిన కొద్ది నిమిషాలపై ఏఐ–171 విమానం కుప్పకూలడం తో 241 మంది ప్రాణాలు కోల్పోయారు. జరిగిందేమిటో తెలుసుకునే లోపు అందరి ప్రాణాలు అనంత వాయువుల్లో కలిసిపోయాయి. అయితే ఒక్కరు మాత్రం ఈ ప్రమాదం నుంచి ప్రాణాలతో బయపడి మృత్యుంజయుడుగా నిలిచారు. ఆ భయానక అనుభవాన్ని మీడియాతో పంచుకున్నారు. విమానం కూలిపోయిన భయానక క్షణాలను తలుచుకుని భారత సంతతికి చెందిన 40 ఏళ్ల బ్రిటిష్ పౌరుడు రమేష్ విశ్వాస్ కుమార్ రమేష్ చిగురుటాకులా వణికిపోయారు. ప్రస్తుతం ఆసుపత్రులో ఆయన చికిత్స పొందుతున్నారు. అకస్మాత్తుగా భవంతిలోకి విమానం దూసుకుపోయి పేలిపోయిందని, సెకండ్లలోనే అంతా జరిగిపోయిందని తెలిపారు. తన సీటు సమీపంలో భారీ డ్యామేజ్ జరిగిందని అన్నారు. సీటు ఊడిపోవడం తో పక్కకు పడడంతో తాను బతికానని అన్నారు. అనూహ్య రీతిలో ప్రాణాలతో బయటపడ్డారు విశ్వాస్ కుమార్ రమేశ్. ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన.. ప్రమాద క్షణాలను గుర్తుచేసుకున్నారు. విమానం కూలగానే తాను కూర్చున్న సీటు– ఊడి పడిందని, అందువల్లే తాను బతికిబయటపడ్డానన్నారు. నేను విమానం నుంచి దూకలేదు. టేకాఫ్ అయిన కాసేపటికే విమానం ముక్కలైంది. నా సీటు విరిగిపోవడం తో దూరంగా ఎగిరిపడ్డా. అందుకే విమానంలో చెలరేగిన మంటలు నాకు అంటుకోలేదని విశ్వాస్ కుమార్ చికిత్స సమయంలో వైద్యులకు తెలిపారు. ఈ ప్రమాదంలో ఆయన శరీరంపై పలుచోట్ల గాయాలు అయ్యాయి. వాటినుంచి కోలుకుంటున్న ఆయన తాజాగా మీడియాతో మాట్లాడారు. అంతా నా కళ్ల ముందే జరిగింది. ఎలా బతికానో నాకే అర్థం కాలేదు. విమానం కింద పడగానే నేను కూడా చనిపోయానని అనుకున్నా. కళ్లు తెరిచి చూసేసరికి హాస్టల్ భవనం శిథిలాల్లో ఉన్నా. శిథిలాల నుంచి మెల్లగా నడుచుకుంటూ వెళ్లా. మంటల ధాటికి నా ఎడమ చేయికి గాయమైంది' అని విశ్వాస్ తెలిపారు. అహ్మదాబాద్ సివిల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఈ ప్రయాణికుడిని శుక్రవారం ప్రధాని మోదీ పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

విశ్వాస్‌కు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. బ్రిటన్‌లో నివాసముంటున్న విశ్వాస్‌కుమార్.. గుజరాత్‌లోని తన కుటుంబానికి కలిసేందుకు వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రమాదం జరిగిన ఎయిరిండియా విమానంలోని 11–ఏ సీటులో విశ్వాస్ కుమార్ కూర్చున్నారు. ప్రమాదం అనంతరం రక్తపుమరకలతో నడుచుకుంటూ వచ్చి ఆయన అంబులెన్సు ఎక్కారు. ఆ దృశ్యాలు వైరల్‌గా మారాయి.గురువారం జరిగిన ఈ ప్రమాదంలో విమానంలోని 241 మంది ప్రాణాలు కోల్పోగా..

విశ్వాస్ ఒక్కడే మృత్యుంజయుడిగా బయటపడ్డారు. ఈ ప్రమాదం వల్ల బీజే వైద్య కళాశాల వసతిగృహంలో మరో 24 మంది మృతి చెందారు.

# కొమ్మినేనికి సుప్రీంలో ఊరట
### బెయిల్ మంజూరు చేసిన ధర్మాసనం
### మరోమారు ఇలాంటి చర్చలు చేయరాదని హెచ్చరిక

న్యూఢిల్లీ, (నినాదం): అమరావతి మహిళలపై అసభ్యకర వ్యాఖ్యలు చేసిన కేసులో సాక్షి యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీం కోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రిమాండ్‌లో ఉన్న ఆయన బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. కింది కోర్టులో బెయిల్ కోసం కొమ్మినేని దరఖాస్తు చేసుకున్నారు. అయితే అక్కడ ఆయన బెయిల్ పిటీషన్ పెండింగ్‌లో ఉండగానే సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ జరిపిన జస్టిస్ పీకే మిశ్రా ధర్మాసనం బెయిల్ మంజూరు చేస్తూ.. వెంటనే విడుదల చేయాలని ఆదేశాలిచ్చింది. అయితే మరోసారి అమరావతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయవద్దని కొమ్మినేనికి సుప్రీం ధర్మాసనం సూచించింది. భవిష్యత్తులో మరింత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. కింది కోర్టు విధించిన షరతులకు లోబడే బెయిల్ మంజూరీ చేస్తున్నామని పేర్కొంది. విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు ట్రయల్ కోర్టు ఇస్తుందని న్యాయమూర్తి ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్ ధర్మాసనం స్పష్టం చేసింది. కొమ్మినేని నిర్వహించిన లైవ్ డిబేట్‌లో అమరావతి దేవతల రాజధాని కాదు... వేశ్యల రాజధాని అని కృష్ణంరాజు అనుచిత వ్యాఖ్యలు చేశారు. కొమ్మినేని ఆయనను వారించకుండా చర్చను కొనసాగించారు. దీనిపై రాజధాని ప్రాంతం సహా రాష్ట్రవ్యాప్తంగా ఆగ్రహావేశాలు పెల్లుబుకాయి. మహిళలు, ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున నిరసనలు తెలియజేస్తున్నా.. ఆ ఇద్దరు గానీ, సాక్షి యాజమాన్యం గానీ కనీసం క్షమాపణలు చెప్పలేదు. ఈ క్రమంలో రాజధాని ప్రాంత దళిత జేఏసీ నాయకురాలు కంభంపాటి శిరీష తుళ్లూరు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేయగా.. కృష్ణంరాజు, కొమ్మినేని, సాక్షి యాజమాన్యంపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీతోపాటు– పలు నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. సోమవారం ఉదయం తుళ్లూరు పోలీసులు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని జర్నలిస్టుల కాలనీకి వెళ్లి కొమ్మినేని నివాసంలో ఆయనను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం ఉదయం మంగళగిరి కోర్టులో కొమ్మినేని హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించింది. ఈ కేసులో మరో జర్నలిస్ట్ కృష్ణంరాజుకు కూడా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

# ఇజ్రాయెల్ భీకర దాడుల్లో ఆరుగురు న్యూక్లియర్ సైంటిస్టులు మృతి

జెరూసలెం: పశ్చిమాసియా మరోసారి రగులుతోంది. ఇరాన్ రాజధాని టెహాన్‌పై ఇజ్రాయెల్ భీకరంగా విరుచుపడింది. ఇరాన్ న్యూక్లియర్, మిలటరీ స్థావరాలపై శుక్రవారం జరిపిన దాడుల్లో ఆ దేశానికి చెందిన ఆరుగురు ప్రముఖ అణ్వస్త్ర శాస్త్రజ్ఞులు మరణించగా.. పలువురు మిలటరీ సీనియర్ నేతలు గాయపడ్డారు. 'రైజింగ్ లయన్' పేరుతో ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడి ఇటీవల కాలంలో ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రామ్‌పై జరిగిన అతిపెద్ద దాడిగా గుర్తించారు.

**బహుళ లక్ష్యాలపై..**

ఇరాన్ బలగాలు, మిలటరీ నాయకత్వాన్ని లక్ష్యంగా చేసుకుని ఇజ్రాయెల్ వరుస దాడులు జరిపింది. టెహ్రాన్‌లోని నాటాన్స్



యురేనియం ఎన్‌రిచ్‌మెంట్ కేంద్రంతోపాటు పలు మిలటరీ స్థావరాలపై ఈ దాడులు జరిగాయి. ఈ దాడులను ఇజ్రాయెల్ ప్రభుత్వం సమర్థించుకుంది. ఇరాన్ అణ్వాస్త్రాలను సేకరించకుండా నిరోధించేందుకే ముందస్తు చర్యగా ఈ ఆపరేషన్ నిర్వహించినట్టు ఇజ్రాయెల్ ప్రకటించింది.

**దాడుల్లో మరణించిన శాస్త్రవేత్తలు వీరే**

ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో మరణించిన ఇరాన్ న్యూక్లియర్ సైంటిస్టుల్లో ఫోరోదూన్ అబ్బాసీ.. ఇరాన్ ఆటమిక్ ఎనర్జీ ఆర్గనేజేష్ మాజీ అధిపతిగా ఉన్నారు. అలాగే పార్లమెంటు సభ్యుడు కూడా. మహమ్మద్ మెహదీ టెహ్రాంచి అనే సైంటిస్ట్ సైద్ధాంతిక భౌతక శాస్త్రవేత్త. షహీద్ బెహెస్టీ యూనివర్సిటీ కులపతిగా పనిచేశారు. అబ్దుల్ హమీద్ జోల్ఫఘరి అనే శాస్త్రవేత్త న్యూక్లియర్ సైంటిస్ట్‌గా ఉన్నారు. సయ్యా సైయద్ ఫఖీ న్యూక్లియర్ శాస్త్రవేత్తగా పనిచేస్తున్నారు. మరో న్యూక్లియర్ శాస్త్రవేత్త మత్లాబీ జడే. వీరంతా ఇరాన్ న్యూక్లియర్ ప్రోగ్రాం, బాలిస్టిక్ మిసైల్ కార్యకలాపాల్లో ప్రమేయం ఉన్నట్టుగా యూఎన్ భద్రతా మండలి తీర్మాన జాబితాలో ఉంది

# అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలి
### వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్

హైదరాబాద్, (నినాదం): తెలంగాణలో జర్నలిస్టుల అక్రిడేషన్ల విధివిధానాలను వెంటనే ప్రకటించి, అర్హులైన వారందరికీ వీలైనంత త్వరగా కార్డులు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ డిమాండ్ చేశారు. అక్రిడేషన్ పాలసీని సరళీకృతం చేయాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఏడాది నుంచి ఈ అంశాన్ని తేల్చకపోవడం సమంజసం కాదన్నారు. తెలంగాణ పర్యటనలో భాగంగా శుక్రవారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు– చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పటిష్ఠమైన ఇన్సూరెన్స్, ఆసుపత్రులలో ఉచిత చికిత్స, ఆరోగ్య కార్డులు తదితర అంశాలతో పాటు– తెలంగాణ పాత్రికేయుల సమస్యలపై ముఖ్యమంత్రిని కలిసి త్వరలో వినతిపత్రం ఇవ్వనున్నట్లు– సంజయ్ పేర్కొన్నారు. రైళ్లు, విమానాల టికెట్లలో జర్నలిస్టులకు రాయితీ ఇవ్వాలని, టోల్ ఛార్జీలను పూర్తిగా రద్దు చేయాలని తాము పోరాడుతున్నట్లు తెలిపారు. సెప్టెంబరులో ఢిల్లీలో భారీ ర్యాలీ నిర్వహించి, ఈ అంశాలను ప్రధాని నరేంద్ర మోదీకి విన్నవిస్తామని చెప్పారు. జర్నలిజం ప్రింట్ మీడియా నుంచి మొదలై వివిధ రూపాలకు విస్తరించినందున పాత చట్టాలను సవరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ ప్రక్రియలో పాత్రికేయులకూ భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఎమ్మెల్యేలు, మంత్రులు, గెజిటెడ్ అధికారులకు కల్పించే సౌకర్యాలను జర్నలిస్టులకు వర్తింపజేయాలన్నారు. ప్రస్తుతం దేశంలోని 16 రాష్ట్రాల్లో తమ పాత్రికేయుల సంక్షేమం కోసం కృషి చేస్తున్నామని, దేశంలోని అన్ని రాష్ట్రాల్లో తమ సభ్యులు ఉన్నారని సంజయ్ ఉపాధ్యాయ తెలిపారు.

# తప్పులు కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే యత్నం

అమరావతి, (నినాదం): దొంగ పట్టాలు సృష్టించి అమాయక పేద ప్రజలకు పంచి పెట్టి మోసం చేశారని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఆనాడు తహసీల్దార్ కార్యాలయంలో అర్ధరాత్రి పూట దొంగ పట్టాలు తయారు చేయడాన్ని తాము రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని అన్నారు. స్ట్రీట్ ఫీల్డ్ పేరుతో పట్టాలు ఇచ్చి పేదలను మోసం చేశారని మండిపడ్డారు. నాడు పేర్ని నాని ఇచ్చిన దొంగ పట్టాలపై విచారణ జరుగుతుంటే గజ గజ వణికిపోతున్నాడని సెటైర్లు గుప్పించారు. తండ్రీ కొడుకులు ఇద్దరూ పారిపోయి హైకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ పిటీషన్లు వేశారని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. ఎన్నికల కోడ్ వచ్చే వరకు తహసీల్దార్‌గా సునీల్ ఉన్నారని చెబుతున్నావ్.. ఎక్కడ ఉన్నారో చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. కోడ్ వచ్చిన సమయంలో సునీల్ అనపర్తిలో ఉన్నారని గుర్తుచేశారు. పేర్ని నానికి ఆయన భార్య మీద అంత ప్రేమ ఉంటే పేదల బియ్యం బొక్కేవారా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పేర్ని నాని గోడౌన్ నుంచి కాకినాడ పోర్టుకు వెళ్లిన ప్రతి లారీ సీసీ ఫుటేజ్ టోల్ గేట్ల దగ్గర సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయని తెలిపారు. న్యాయాధికారి ఆదేశాలతోనే పేర్ని నాని భార్యను విచారించారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

ప్రెస్‌మీట్‌లు పెట్టి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్న పేర్ని నానిని చూసి రాష్ట్ర ప్రజలంతా ఒక బఫూన్‌లా చూస్తున్నారు. నీలాంటి వాళ్లు రాజకీయాల్లో అనర్హులు.. నీపై అనర్హత వేటు– వేయాలి. గతంలో 6400 టిడ్కో ఇళ్లు కడితే పేదలు ఇవ్వడానికి మీకెందుకు మనసు రాలేదు.. ఇళ్ల స్థలాల పేరుతో భూములు కొని కమీషన్లకు పాల్పడ్డాడు. గ్రామాల్లో స్మశానాలను సైతం కాజేశారు. మెడికల్ కాలేజ్ భూముల కొనుగోళ్లలో అవినీతి జరిగిందని కాగ్ మొట్టికాయలు వేయడం నిజం కాదా..? గిలకలదిండిలో సీఆర్జెడ్ భూములిస్తే పట్టాలు రావని ఆ నాడు మేము పోరాడం. కలెక్టర్‌ని నకిలీ పట్టాల విషయంలో కోర్టు మెట్లు– ఎక్కే పరిస్థితి తీసుకొచ్చావ్.. ఆ నాడు నేను పోరాట ఫలితంగానే నువ్వు అక్కడి పేదలకు భూములు కొని ఇచ్చారు.. ఆ భూముల కొనుగోళ్లలోనూ కమిషన్లు కొట్టు–కున్నారు. బందరుకోటలో గతంలో నువ్వు ఇచ్చిన దేవనబోయిన రాము భూములకు ఇప్పటికీ పట్టాలు రాని పరిస్థితి.. బందరు పోర్టును నేనే కట్టా.. నేనే కట్టా అంటు–న్నావ్..నాడు మేం చేసిన ఉద్యమ ఫలితమే బందర్ పోర్టు. 2006లో బందర్ పోర్టును రాజశేఖరరెడ్డి గోగులేరుకు తరలిస్తే నాకు అభ్యంతరం లేదని సంతకం పెట్టిన వ్యక్తివి నువ్వు.. ఆ తర్వాత మేం చేసిన ప్రజా ఉద్యమానికి దిగి వచ్చి మా అమ్మ మీద ఒట్టు–.. పెదపట్నంలోనే పోర్టు అన్న వ్యక్తివి కూడా నువ్వే.. 2014 ఎన్నికల్లో పోర్టు పనులు ప్రారంభించకపోతే కోనేరుసెంటర్‌లో మోకాళ్లపై నిలబడి ముక్కును నేలకు రాసి రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న వ్యక్తి నువ్వు కాదా' అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నల వర్షం కురిపించారు. గత టీడీపీ ప్రభుత్వం 2014లో వచ్చిన తర్వాత ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ పర్చేజింగ్, భూసేకరణ పాలసీల కింద భూములు సేకరించాం. భూముల సేకరణలో అనేక ఇబ్బందులు పెట్టావ్. రెండుసార్లు జగన్‌ని తీసుకొచ్చి భూములు ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేశావ్.. వీటన్నింటినీ అధిగమించి గత టీ–డీపీ ప్రభుత్వంలో పోర్టు పనులు ప్రారంభిస్తే 2019లో అధికారంలోకి వచ్చిన మీరు ఆ పనులు ఆపివేశారు. గతంలో బాలశౌరి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి కొంత నిధులు తెస్తే ఎన్నికల ముందు పోర్టు పనులు ప్రారంభించారు. నేడు ఆ పనులను 67శాతం మేం పూర్తి చేశాం. 2026 జూన్ తర్వాత పోర్టును ఆపరేషన్‌లోకి తీసుకువస్తాం. ప్రభుత్వ అధికారులను, ఉద్యోగులను బెదిరించాలని చూస్తే సహించేది లేదు. అధికారులపై అభియోగాలు మోపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. మసులా బీచ్ ఫెస్టివల్ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు.. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు బీచ్ ఫెస్టివల్ నిర్వహించాం. మచిలీపట్నం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం' అని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

## మానసిక ఆరోగ్యానికి
# వన్ స్టాప్ వన్ సొల్యూషన్
### అమృత సంకల్ప్ క్లినిక్ ప్రారంభించిన కెటిఆర్



హైదరాబాద్, (నినాదం): మానసిక ఆరోగ్యానికి వన్ స్టాప్ వన్ సొల్యూషన్ సరైన మార్గమని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ మాదాపూర్‌లో అమృత సంకల్ప్ పేరుతో ఏర్పాటు చేసిన క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. మానసిక అనారోగ్యాన్ని కేవలం అనారోగ్య సమస్యగా మాత్రమే కాదని, వెల్‌నెస్ లెన్స్ ద్వారా కూడా చూడాలని అన్నారు. ఈ మార్పునకు నాయకత్వం వహించడానికి డాక్టర్ సురేంద్ర ముందుకు రావడం ప్రశంస నీయమని కొనియాడారు. దీర్ఘకాలిక భావోద్వేగ స్థితిస్థాపకతను పెంపొందించడంతో పాటు– మానసిక అనారోగ్యానికి చికిత్స చేసే క్లినిక్ సమగ్ర విధానాన్ని ఆయన ప్రశంసించారు. మీ క్లినిక్ పిల్లలు, పెద్దలు, వృద్ధులకు క్రమబద్ధమైన సంరక్షణను అందిస్తుందని పేర్కొన్నారు. దీంతో ఒత్తిడి, ఆందోళన, నిరాశ, సంబంధ సమస్యలు, ఓసీడీ, వ్యసనంతో పాటు– మరింత తీవ్రమైన పరిస్థితులతో సహా విస్తృతశ్రేణి సమస్యలను పరిష్కరిస్తుందని అన్నారు. మానసిక ఆరోగ్యం శారీరక ఆరోగ్యంతో పాటు– ముఖ్యమైనదని కేటీ–ఆర్ అన్నారు. ప్రస్తుతం ఉన్న జీవనశైలి వల్ల శారీరక ఆరోగ్యంతో పాటు– మానసిక ఆరోగ్యం కూడా అత్యంత ముఖ్యమైనదిగా ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడుతోంది. కేవలం శారీరక బాధలు మాత్రమే కాకుండా, మానసిక రుగ్మతలు, సమస్యల విషయంలో కూడా ప్రజలు అవసరమైన వైద్యుల సహాయాన్ని పొందాల్సిన అవసరం ఉంది. ఇలాంటి సందర్భంలో ఈ రోజు ప్రారంభించిన ఈ తరహా సౌకర్యాలు అందరికీ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అనేక మానసిక సమస్యలను తల్లిదండ్రులకు, స్నేహితులకు చెప్పుకునే పరిస్థితి లేకపోవడం వల్ల... మానసిక నిపుణులు, మానసిక వైద్యుల సహకారంతో స్వాంతన పొందే అవకాశం కలుగుతుంది. మానసిక సమస్యలకు చికిత్స తీసుకోవడం అనేది అవమానకరం కాదనే విషయాన్ని సమాజం అర్థం చేసుకోవాలి. దీనిపై ఉన్న నెగటివ్ అభిప్రాయం మారాల్సిన అవసరం ఉంది.' అని కేటీఆర్ అన్నారు. మానసిక సమస్యల కారణంగా చాలామంది ఆత్మహత్య లాంటి తీవ్రమైన నిర్ణయాలు తీసుకుంటున్నారని.. ప్రాణం కోల్పోవడం కంటే మానసిక చికిత్స తీసుకోవడం ఎంతో సులభమనీ విషయం ప్రతి ఒక్కరూ గ్రహించాలని సూచించారు. అమృత సంకల్ప్ మానసిక శ్రేయస్సుకు ప్రాధాన్యత ఇవ్వడం, సమాజానికి తిరిగి ఇవ్వడం నా మార్గం అని డాక్టర్ సురేంద్ర అన్నారు. అమృత సంకల్ప్ అనేది కేవలం ఒక క్లినిక్ మాత్రమే కాదని, మానసిక ఆరోగ్యాన్ని ఎలా అర్థం చేసుకోవాలి, ఎలా పరిష్కరించాలి అనే దానిని పునర్నిర్మించడానికి ఇది ఒక ఉద్యమం అని తెలియజేశారు.

## నన్ను వేధించాలని చూస్తున్నారు..
### నఖిలీ పట్టాల కేసుపై పేర్నినాని

కడప, (నినాదం): తనను అరెస్ట్ చేయించడమే మంత్రి కొల్లు రవీంద్ర లక్ష్యం అని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. మోకా భాస్కర రావు మర్డర్ కేసులో కొల్లు రవీంద్ర అరెస్ట్ కావడంతో తనపై కక్ష కట్టారని విమర్శించారు. నకిలీ పట్టాల కేసులో తనను అరెస్ట్చేయాలని చూస్తున్నారని చెప్పారు. ఎన్నికల ముందే తాను నఖిల పట్టాలు పంచుతున్నానని ప్రచారం చేశారని మరి అప్పుడే ఎందుకు అరెస్ట్ చేయించలేదని అన్నారు. ప్రతి పట్టా తన చేతుల మీదుగానే పంచిపెట్టానని చెప్పారు. తనతో ఎమ్మెల్యే కూడా ఉన్నారని తెలిపారు. పోలీస్ గ్రౌండ్ లో కూడా లబ్దిదారులకు పట్టాలు పంచిపెట్టానని తెలిపారు. రాని వాళ్లకు పట్టాలను తమ ఇంటికే పంపించామని తెలిపారు. ఇది 2021 ఏప్రిల్ లో జరిగిందని అన్నారు. సీఎం జగన్ పంచిన పట్టాలకు 10 సంవత్సరాలు నిండిన తరవాత సొంత ఆస్తి అవుతుందని చెప్పారన్నారు. ఎన్నికల సమయంలో అధికారులు రిజిస్ట్రేషన్ చేశారని దానితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఒకవేళ ఈ కేసులో అరెస్ట్ చేసినా కోర్టులు ఉన్నాయని కచ్చితంగా న్యాయపోరాటం చేస్తామని పేర్నినాని చెప్పారు. ఏడాది కాలంగా తనను వేధించడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు.

## కొమ్మినేని అరెస్ట్ పై సుప్రీం తీర్పు'..
### మాజీ మంత్రి రోజా సంచలన ట్వీట్

అమరావతి, (నినాదం): ఏపీలో రాజధాని అమరావతి మహిళలపై చేసిన అసభ్య వ్యాఖ్యలపై జర్నలిస్ట్ కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు ఇటీవల అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీనియర్ జర్నలిస్టు కొమ్మినేనికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. రాజధాని మహిళలపై అసభ్యకర వ్యాఖ్యల కేసులో ఆయనకు జస్టిస్ పీకే విశ్రా ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. ఆయనను వెంటనే విడుదల చేయాలని శుక్రవారం సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అక్రమమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందని ఆమె అన్నారు. ఈక్రమంలో కొమ్మినేని శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని మాజీ మంత్రి రోజా పేర్కొన్నారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తీర్పు పై రోజా హర్షం వ్యక్తం చేశారు. "ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో కొమ్మినేనికి ఎటువంటి సంబంధం లేదని కూడా న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. వాక్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం రక్షణపై ఇది గట్టి సందేశం. సాక్షి టీవీ పై విష ప్రచారం చేసిన పచ్చ మీడియాకు చెంపదెబ్బ వంటిది. రెడ్ బుక్ రాజకీయాలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. నిజాయితీపరులైన జర్నలిస్టులకు ఇది వజ్రాయుధం లాంటి తీర్పు" అని మాజీ మంత్రి రోజా ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

## 'సుప్రీం ఆదేశాలు వారికి చెంపపెట్టు'..

అమరావతి, (నినాదం): సుప్రీంకోర్టు ఆదేశాలు సీఎం చంద్రబాబుకు పెద్ద చెంపపెట్టు అంటూ మాజీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు గట్టిగా బుద్ధి చెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం. అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి సీఎం చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు.అబద్ధాలు, మోసాలతో కూడిన పాలన నుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారని వైఎస్ జగన్ ఆరోపించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారని, ఆస్తులను ధ్వంసం చేశారని ఆయన మండిపడ్డారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు.సీఎం చంద్రబాబు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైసీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా నిన్న మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధి కోసం ఈ కుట్ర పన్నారని అర్థం అవుతుందని వైఎస్ జగన్ అన్నారు. విశ్లేషకుడు వ్యాఖ్యలతో యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేనికి ఏం సంబంధం అంటూ? ఇవాళ(శుక్రవారం) సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ సీఎం చంద్రబాబు కుట్రను ఎండగట్టింది అంటూ మాజీ సీఎం జగన్ ట్విట్టర్ వేదికగా వ్యాఖ్యానించారు.

## చీరాల 'సిల్క్ చీర'కు జాతీయస్థాయి గుర్తింపు



బాపట్ల: చీరాల సిల్క్ చీరకు అరుదైన అవార్డుతో పాటు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. 'ఒకే జిల్లా – ఒక ఉత్పత్తి' ఓడీపీ–2024 కింద చీరాల కుప్పడం చీరలు ఎంపికయ్యాయి. ఈ అవార్డును బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి ఈనెల 18న ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో అందుకోనున్నారు. జనవరి నెలలో బాపట్ల విచ్చేసిన కేంద్ర బృందం సభ్యులు.. చీరాల ప్రాంతంలో మాత్రమే మగ్గాలపై నేతనేసే కుప్పడం చీరలను పరిశీలించారు. అవార్డుకు కుప్పడం చీరలు ఎంపికైనట్టు అధికారికంగా జిల్లా కలెక్టర్‌కు శుక్రవారం సమాచారం అందింది. కుప్పడం చీరకు అవార్డు రావడంతో జిల్లాలో చేనేతలకు మంచి గుర్తింపు వచ్చిందని కలెక్టర్ వెంకట మురళి తెలిపారు.

**IN THE COURT OF THE HON'BLE VIII ADDL JUNIOR CIVIL JUDGE; CITY CIVIL COURTS; HYDERABAD DISTRICT AT: HYDERABAD**

O.S. No. 2043 OF 2025

**BETWEEN:**

1. Smt. Ismath Begum, W/o. Late Syed Qadeer, aged about 46 years, Occ: Housewife,
2.Syed Nizamuddin, S/o. Late Syed Qadeer,aged about 15 years, Occ: Student,
3. Syed Mohammed, S/o. Late Syed Qadeer,aged about 8 years, Occ: Student, (Petitioner Nos. 2 and 3 are minors represented by their mother, Petitioner No. 1, as natural guardian), All residing at H. No. 18-13-7/A/42/B, Indira Nagar, Chandrayangutta, Hasha mabad, Bandlaguda, Hyd, Telangana.

**...Plaintiffs**

**AND**

1. All Concerned
2. State of Telangana, Rep. by The Tahsildar, Bandlaguda Mandal, Hyderabad District, Telangana State.

**...Defendants**

Notice to All concerned:
It is to bring to the notice of general public that above named Plaintiffs being the legal heirs of Late Late Syed Qadeer instituted the above suit To declare their status as legal heirs of Late Syed Qadeer, anyone having any objections what-so-ever may raise the objection before the in the court of the Hon'ble VIII Addl Addl Junior Civil Judge, Hyderabad District, City Civil Courts at: Hyderabad on 19-06-2025 At. 10;30 am either in person or through Advocate, failing which the matter will be decided as per law.

**(BY ORDER OF THE COURT)**
PONNAM RAVINDAR
ADVOCATE
H.No. 11-14-505/23,
SIRI NAGAR,
Lb nagar, Hyderabad- 6
Mobile: 9866267880.

**IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, R. R. DISTRICT, AT: HAYATH NAGAR**

O.S. No. 369 OF 2025

**Between:**
Vanam Shobha Rani

**...Plaintiff**

**AND**
Thasildhar, Abdullapurmet Mandal and another **...Defendants**

To,
ALL CONCERNED
It is hereby take notice that the plaintiff herein have filed the above suit in the above mentioned court for declaration of legal heirs and successors of deceased Thati Venkata Ramaiah was died on 26-01-2007. The said matter is posted to 16-06-2025 for appearance of any objectionable persons. There fore it hereby informed that if anybody having interest or claim on the legal heirs of said deceased person may appear in the above-mentioned court by 10:30 A.M., either in person or through an advocate on the above-mentioned date. If you failed to appear before the court, the Hon'ble Court would be decided the matter in your absence.

**SCHEDULE OF PROPERTY**

All that piece and parcel land bearing plot no.633, admeasuring 200 Sq. yards or 167.2 Sq.Mtrs in Sy.No. 240 to 243, situated at Kanakadurga Nagar, situated at Pedda Amberpet Village, Abdullapurmet Mandal (ertswhile Hayathnagar Mandal) Ranga Reddy District and bounded follows.

NORTH :: Plot no.634
SOUTH :: Plot no. 632
EAST :: Plot no.648,
WEST :: 30 wide Road.

**(BY ORDER OF THE COURT)**
T. EESHWAR GOUD
GANDI BHARGAVI
ADVOCATES
Office at Plot no.278,
Shanthinagar
Hayathangar,
Ranga Reddy District
Cell : 8297197166

## ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసి
# అధిక లాభాలు పొందాలి
### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి జూన్ 13(నినాదం న్యూస్):** ఆధునిక పద్ధతిలో వ్యవసాయం చేసి మంచి లాభాలు సంపాదించేందుకు ఎప్పుడూ పండించే సాధారణ పంటలు కాకుండా, ఉద్యాన, వాణిజ్య పంటలను సాగు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా, తిప్పర్తి మండలం, అంతాయ గూడెం లో రైతు కమలాకర్ రెడ్డి సాగు చేస్తున్న "అంజీర"తోటను పరిశీలించారు. అంజీర ఎన్ని ఎకరాలలో సాగు చేస్తున్నారని? పండిన పంటను ఎక్కడ అమ్ముతున్నారని? మార్కెట్ ఉందా? నీటి సౌకర్యం ఉందా?ఫామ్ పాండు ఏమైనా నిర్మించుకున్నారా ?బ్రాండింగ్, మార్కెటింగ్ ,తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. తొమ్మిది ఎకరాలలో అంజీర సాగు చేశామని, ప్రస్తుతం ఇది మొదటి పంట అని, 15 నెలలు అవుతున్నదని, ఈ జనవరి నుండి దిగుబడి మొదలయిందని, ఒక ఎకరాకు రెండు లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టడం జరిగిందని, డ్రిప్ పద్ధతిలో నీళ్లు అందిస్తున్నా మని, ప్రస్తుతం ఎకరాకు నాలుగు టన్నుల దిగుబడి వస్తున్నదని, సరాసరి ఎకరాకు లక్ష ఇరవై వేల రూపాయల లాభం వస్తున్నదని ,స్థానిక మార్కెట్ తోపాటు, చెన్నై, బెంగళూరు వంటి పట్టణాలకు పంపిస్తున్నామని, గతంలో వాటర్ మిలన్, బొప్పాయి, వంకాయ వంటి పంటలు పండిం చడం జరిగిందని, ఇప్పుడు వాటికి బదులుగా అంజీర తోటను పెంచుతున్నట్లు తెలిపారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంజీర కు బ్రాండింగ్ చేసేందుకు గల అవకాశాలను పరిశీలించాలని,అలాగే మార్కెటింగ్‌లో సహాయం చేసే అంశం, స్థానిక స్వయం సహాయక మహి ళా సంఘాల సహకారంతో వీలైతే ఒక రైతు ఉత్పత్తి కేంద్రాన్ని స్థాపించి దాని ద్వారా మార్కె టింగ్‌కు చర్యలు తీసుకోవాలని ,ప్యాకింగ్ హౌస్‌కు ఆర్థిక సహాయం అందించే విషయం పరిశీలించాలని ఉద్యాన శాఖ అధికారి అనంతరెడ్డిని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ రైతు కమ లాకర్ రెడ్డి సుగుణమ్మ దంపతులను శాలు వాతో సన్మానించారు. వారు పండిస్తున్న అంజీర తోట బాగుందని, వీరిని చూసి ఇతర రైతులు కూడా ముందుకు రావాలని ఉద్యాన శాఖ ద్వా రా డ్రిప్, మొక్కలకు సబ్సిడీపై ఆర్థిక సహాయం అందించేందుకు అవకాశాలు ఉన్నాయని ,వీటిని రైతులు సద్వినియోగం చేసుకొనిఉద్యాన, వాణి జ్య పంటల వైపు దృష్టి సారించాలని ,వీటి ద్వారా ఎక్కువ ఆదాయం పొందవచ్చునని తెలి పారు. జిల్లా ఉద్యానశాఖ అధికారి అనంత రెడ్డి, తహసిల్దార్ పరశు రాం, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు.

# మహిళ సంక్షేమమే ధ్యేయం

- 6 యేండ్ల లోపు వారిని అంగన్వాడీల్లో చేర్పించాలి
- మహిళలందరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జూన్ 13(నినాదం న్యూస్):**
మహిళల సంక్షేమమే శుక్రవారం సభ ప్రధాన ధ్యేయమని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. కరీంనగర్ లోని దుర్గమ్మగడ్డ అంగన్వాడీ కేంద్రంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, అంగన్వాడి కేంద్రాలలో చదువుతోపాటు ఆరోగ్యం పై శ్రద్ధ వహిస్తారని అన్నారు. నూతన సిలబస్ తో, ప్రత్యేక శిక్షణ పొందిన టీచర్లతో అంగన్వాడీల్లో బోధిస్తున్నామని అన్నారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువుతో ఆరోగ్యంగా ఉండేలా అంగన్వాడీల్లో శ్రద్ధ తీసుకుంటారని తెలిపారు. 3 నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరిని అంగన్వాడీలకు పంపించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ప్రత్యేక క్యాంపుల్లో ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా మహిళలకు 50 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని తెలిపారు. మహిళలందరూ ఈ పరీక్షలు చేయించుకుని, ఇక్కడ అందించే ఉచిత మందులు తీసుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు కూడా ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా మందులు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ పరీక్ష ద్వారా ప్రమాదకరమైన వ్యాధులను ముందుగా గుర్తించి నివారించవచ్చని తెలిపారు. అంగన్వాడి కేంద్రం పరిధిలోని గర్భిణీలు, బాలింతలు, పిల్లల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలు ప్రతి నెలా నమో దు చేసి శుక్రవారం సభలో ప్రజలకు వినిపిస్తున్నామని అన్నారు. తద్వారా వారి ఆరోగ్య స్థితిగతులను వివరిస్తున్నామని తెలిపారు. ప్రసవాల కోసం ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాలని, అనవసరంగా డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. తాను ప్రభుత్వ ఆసుపత్రిలోనే జన్మించానని తెలిపారు. శుక్రవారం సభలో అవగాహన ద్వారా జిల్లాలోని మహిళల్లో రక్తహీనతను నివారించగలుగుతున్నామని వెల్లడించారు. అనంతరం దుర్గమ్మ గడ్డ అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు కోడిగుడ్డు బిర్యానీతో మధ్యాహ్నం భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, సిడిపిఓ సబిత, వైద్యాధికారులు సనా, సూపర్వైజర్ రేణుక, ఆర్పీలు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

**Canara Bank**
A Government of India Undertaking
సిండికేట్ Syndicate

**అస్సెట్ రికవరీ మేనేజ్‌మెంట్ బ్రాంచ్**
(గ్రౌండ్ ఫ్లోర్, సర్కిల్ ఆఫీస్ బిల్డింగ్, ఎంసిహెచ్ నెం. 10-3-163 & 10-3-163/ఎ, ప్లాట్ నెం. 85, సర్వే నెం. 625, రైల్ నిలయం ప్రక్కన, సికింద్రాబాద్-500026.
ఫోన్ నెం. 040-27725260, 27725259, ఇ-మెయిల్: cb2752@canarabank.com

## అమ్మకపు ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) మరియు 9(1) నిబంధనలతో చదవబడు విధంగా స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలము అమ్మకపు ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా దిగువ తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టగా వాటిని కెనరా బ్యాంక్, ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ యొక్క అధీకృత అధికారి భౌతికంగా స్వాధీనము చేసుకొని, రుణగ్రహీతల నుండి కెనరా బ్యాంక్, ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్‌బకాయి ఉన్న మొత్తం + తదుపరి వడ్డీతో వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను ఎక్కడ ఎలా వుందో ఏది ఎలా వుందో, ఏదైతే ఎలా వుందో అది అలానే ప్రాతిపదికన తేది: 30.06.2025న అమ్మబడును.

**వేలం తేది & సమయం : 30.06.2025న ఉ॥ 11.30గం॥ల నుండి మ॥ 12.30గం॥ల వరకు**
(అమ్మకం ముగిసేంత వరకు ప్రతిసారి 10 ని॥ల వ్యవధి గల అపరిమిత పొడిగింపుతో)
**బయానా డిపాజిట్‌కు ఆఖరు తేది : 27.06.2025న సా॥ 5.00గం॥లకు లేదా ఆలోగా**

క్ర.సం. 1: రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు మరియు చిరునామా: మెస్సర్స్ మురుగన్ హాస్పిటల్స్ (రుణగ్రహీత), నమోదిత చిరునామా: ఇం.నెం. 3-13/2, ప్లాట్ నెం.6, మల్లికార్జున నగర్, పీర్జాదిగూడ, ఉప్పల్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా మరియు తెలంగాణ రాష్ట్రం-500039, మెస్సర్స్ మురుగన్ హాస్పిటల్స్ (రుణగ్రహీత), ప్రస్తుత యూనిట్ చిరునామా: 6-3-540/9, 6-3-540/9ఎ, 6-3-540/10, 6-3-540/2, 540/3, 540/4, 540/8/1, 540/6, 540/5, 540/8, 540/7, పంజాగుట్ట, సోమాజిగూడ, హైదరాబాద్-500082, **శ్రీ ఆలూరి బాలచందర్ (హామీదారు)**, ఇ.నెం. ప్లాట్ నెం.101, గాయత్రీ నగర్, బోడుప్పల్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ- 500092, **శ్రీమతి పొట్లబత్తిని తులసి (హామీదారు) భర్త పొట్లబత్తిని పురుషోత్తం**, ఇం.నెం. 2-108/8/17, బిఎల్ నగర్, వీధి నెం. 4, బోడుప్పల్, కె.వి.రంగారెడ్డి, తెలంగాణ- 500092, **శ్రీమతి గుడుగుంట్ల అరుణ (హామీదారు) భర్త గుడుగుంట్ల శ్రీనివాస్**, ఇం.నెం. 12-10-63-64/1, సీతాఫల్‌మండి, ఆర్య సమాజ్ లైన్ ఎదురుగా, పిసోలకర్ కాంపౌండ్, విటిసి సికింద్రాబాద్, హైదరాబాద్, తెలంగాణ- 500061, **శ్రీ పొట్లబత్తిని బాలరత్నం (హామీదారు) తండ్రి పొట్లబత్తిని** రఘుపతి, ఇం.నెం. 3-19, చౌటుప్పల్ మండలం, కొయ్యలగూడెం, నల్గొండ, తెలంగాణ- 508252.
మొత్తం ఒప్పంద బకాయిలు: తేది: 13.06.2025 నాటికి రూ. 12,69,43,642.47 (రూపాయలు పన్నెండు కోట్ల అరవై తొమ్మిది లక్షల నలభై మూడు వేల ఆరు వందల నలభై రెండు మరియు పైసలు నలభై ఏడు మాత్రమే) + 14.06.2025 నుండి వర్తింపుతో లెక్కించని వడ్డీ మరియు పూర్తిగా వసూలయ్యే తేది వరకు బ్యాంక్ చార్జీలు, వ్యయాలు మొదలైనవి. (అమ్మకం తేది: 13.06.2025 ప్రకారం)
స్థిరాస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ:

లాట్ నెం.1. నమోదిత ఇఎంటి/ఎంఓడిటిడితో భూమి మరియు భవనము: **శ్రీమతి గుడుగుంట్ల అరుణ భర్త గుడుగుంట్ల శ్రీనివాస్ పేరున ఉంది** తెలంగాణ, సికింద్రాబాద్ మున్సిపల్ సర్కిల్ నెం.29, సీతాఫల్‌మండి రైల్వే స్టేషన్‌కు సమీపాన, సీతాఫల్‌మండి, సర్వే నెం.7 (పాత నెం.194/పి), 97 చ.గ.ల విస్తీర్ణము గల ప్లాట్ నెం.1లోని ఇంటి నెం. 12-10-63 & 12-10-64/1 గల నివాస యావదాస్తి. (బ్యాంక్‌చే లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకోబడినది) **సరిహద్దులు:** ఉత్తరం: 6'-0" వెడల్పు లేన్, దక్షిణం: ప్లాట్ నెం.4, తూర్పు: 15'-0" వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నెం. 2.
**రిజర్వు ధర: రూ. 48,43,000/- బయానా: రూ. 4,84,300/-, బిడ్డు గుణకాలు: రూ. 1,00,000/-**

లాట్ నెం.2. నమోదిత ఇఎంటి/ఎంఓడిటిడితో భూమి మరియు భవనము: **శ్రీ ఆలూరి బాలచందర్ తండ్రి ఎ కృష్ణ పేరున ఉంది** తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, ఘన్‌పూర్ (గ్రామ పంచాయతీ, ఘన్‌పూర్ (గ్రామం, సర్వే నెం. 1106(పి) గల ఆవరణములోని 44.90 చ.గ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో ఎమరాల్డ్ హైట్స్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లోని బ్లాక్-ఎ, మొదటి అంతస్తు, నెం. 106 గల నివాస ఫ్లాట్ యావదాస్తి. (బ్యాంక్ వద్ద ఆస్తి భౌతికముగా స్వాధీనం చేసుకోబడినది) **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: కారిడార్, పడమర: ఖాళీ ప్రదేశం. **భవనము సరిహద్దులు:** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు & బ్లాక్ బి, పడమర: రోడ్డు.
**రిజర్వు ధర: రూ. 42,26,000/- బయానా: రూ. 4,22,600/-, బిడ్డు గుణకాలు: రూ. 1,00,000/-**

క్ర.సం. 2: రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు మరియు చిరునామా: **మెస్సర్స్ ఆర్వీ పాలిటెక్, షెడ్ నెం 8ఎ రోడ్ నెం 13, ఐడిఎ మల్లాపూర్ మేడ్చల్, హైదరాబాద్ తెలంగాణ పిన్ 500076, శ్రీ శనిగరపు రాజేందర్**, ఇ.నెం. **2-71 మల్లికార్జున్ నగర్ పీర్జాదిగూడ, బోడుప్పల్ ఆర్ఆర్ జిల్లా, తెలంగాణ 500092.** శ్రీ వంగ వేణుగోపాల్, ఇ.నెం. **6-99/7** కెనరా నగర్, డివిఆర్ గ్రామర్ స్కూల్ దగ్గర పీర్జాదిగూడ **బోడుప్పల్ రంగారెడ్డి జిల్లా, హౌదరాబాద్, తెలంగాణ 500039. శ్రీమతి సి.ఎ సువర్ణ కుమారి తండ్రి సిపి. అచ్యుత రావు,** ఇ.నెం. **2-71 మల్లికార్జున్ నగర్ పీర్జాదిగూడ, బోడుప్పల్ ఆర్ఆర్ జిల్లా, హైదరాబాద్, తెలంగాణ 500092. శ్రీ విపుల్ పటేల్, ఇ.నెం. 18-115/ఎ చైతన్యపురి కాలనీ. కమలానగర్ సరూర్‌నగర్, కెవి రంగారెడ్డి హైదరాబాద్, తెలంగాణ -500060.**
మొత్తం ఒప్పంద బకాయిలు: తేది (12.06.2025 నాటికి): 12.06.2025 నాటికి 1,58,17,260.60/- (రూపాయలు ఒక కోటి యాభై ఎనిమిది లక్షల పదిహేడు వేల రెండు వందల అరవై మరియు పైసలు అరవై మాత్రమే) + 13.06.2025 నుండి వర్తింపుతో లెక్కించని వడ్డీ మరియు పూర్తిగా వసూలయ్యే తేది వరకు బ్యాంక్ చార్జీలు, వ్యయాలు మొదలైనవి. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తాలు తగు విధంగా లెక్కలోకి తీసుకొనబడినవి. (అమ్మకం తేది: 15.05.2025 ప్రకారం)
స్థిరాస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ:

సికింద్రాబాద్, ఖర్కానా దగ్గర, అస్‌బెస్టాస్ స్టాఫ్ కాలనీ దగ్గర, జనక్‌పురి కాలనీ వద్ద గల సర్వే నెం. 159లో ప్లాట్ నెం. 33పై నిర్మించబడి 373 చ.గ.లలలో 41 చ.గ.ల భూమి అవిభాజ్యవాటాతో పాటు 100 చ.అ.ల కార్ పార్కింగ్ ఏరియా మరియు 1535 చ.అ.ల బిల్టప్ ఏరియాతో (కామన్ ఏరియాతో కలిపి) డి.నెం. 3-02-103, పి33-ఎఫ్‌జి గల హరిదీప్ పిస్టీన్ అపార్ట్‌మెంట్స్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లో గల నివాస ఫ్లాట్ నెం. జి 1. భూమి సరిహద్దులు: ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు దక్షిణం: పొరుగు వారి ప్లాట్,, తూర్పు: రోడ్డు, 40' వెడల్పు రోడ్డు, పడమర: ప్లాట్ నం.లు 20 & 21 భాగములు. ఫ్లాట్ సరిహద్దులు : ఉత్తరం: 25' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగు వారి గృహము, తూర్పు: 40' వెడల్పు రోడ్డు, పడమర: పొరుగు వారి గృహము. **Cersai Id:200054557576**
**రిజర్వు ధర: రూ. 1,65,87,000/- బయానా: రూ. 16,58,700/-, బిడ్డు గుణకాలు: రూ. 1,00,000/-**

క్ర.సం. 3: రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు మరియు చిరునామా: **మెస్సర్స్ శివ గంగ వాటర్ ప్లాంట్**, సర్వే నెం.502/ఎ, గోషాల దగ్గర, భగత్ నగర్, తొర్రూరు గ్రామం & మండలం, మహబూబాబాద్ జిల్లా-506324. **ప్రొప్రైటర్ శ్రీమతి బదావత్ సరోజా భర్త కిషన్ నాయక్**, ఇం.నెం.12, ధన్ సింగ్ తాండా, రామన్న గూడెం, నర్సింహులుపేట, ముంగిమడుగు 506324. **హామీదారు 1: శ్రీ భూక్యా శంకర్, తండ్రి భూక్యా బాలు**, సి 19, సి 21, బొడక తాండా, రామన్న గూడెం గ్రామం, నర్సింహులుపేట మండలం, తెలంగాణ-506324.
మొత్తం ఒప్పంద బకాయిలు: తేది: (12.06.2025 నాటికి): రూ. 1,32,29,355.19/- + 13.06.2025 నుండి వర్తింపుతో లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తాలు తగువిధంగా లెక్కలోని తీసుకొనబడినవి (అమ్మకం తేది: 12.06.2025 ప్రకారం)
స్థిరాస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ:

మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ గ్రామం & మండలం, గోషాల, శరణ్ స్కూల్ దగ్గర, సర్వే నెం.502/ఎ లో 427 చ.గ.ల విస్తీర్ణంలో జి+1 అంతస్తులో వాటర్ ప్లాంట్ బిల్డింగ్ యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** తాత్కాలిక షెడ్లతో పాటు ఓపెన్ ప్లాట్స్ మరియు ఇతరములు, **దక్షిణం:** ప్రతిపాదిత 11' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్రతిపాదిత 18' వెడల్పు రోడ్డు, **పడమర:** ప్రతిపాదిత 14' వెడల్పు రోడ్డు.
**రిజర్వు ధర: రూ. 82,80,000/- బయానా: రూ. 8,28,000/-, బిడ్డు గుణకాలు: రూ. 1,00,000/-**

క్ర.సం. 4: రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు మరియు చిరునామా: **1. మెస్సర్స్ సునీత టెక్నాలజీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్**, ఫ్లాట్ నెం.102, 1వ అంతస్తు, కెఎన్ఆర్ అపార్ట్‌మెంట్స్, స్నేహ నగర్ కాలనీ, ఇం.నెం. 1-4-55/102, ప్లాట్ నెం.4, సర్వే నెం.19 & 20 (భాగము), స్ట్రీట్ నెం.8, హబ్సిగూడ, హైదరాబాద్- 500007. **3) శ్రీమతి ఉజ్గారే సునీత భర్త ఉజ్గారే చంద్రకాంత్**, ఫ్లాట్ నెం.102, కెఎన్ఆర్ అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం.8, హబ్సిగూడ, హైదరాబాద్- 500007. **2) శ్రీ ఉజ్గారే చంద్రకాంత్**, ఫ్లాట్ నెం.102, కెఎన్ఆర్ అపార్ట్‌మెంట్స్, స్ట్రీట్ నెం.8, హబ్సిగూడ, హైదరాబాద్- 500007.
మొత్తం ఒప్పంద బకాయిలు: రూ. 79,04,097.15/- (రూపాయలు డెబ్బై తొమ్మిది లక్షల నాలుగు వేల తొంభై ఏడు మరియు పైసలు పదిహేను మాత్రమే) + వర్తింపుతో వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు. (అమ్మకం తేది: 12.06.2025 ప్రకారం)
స్థిరాస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ:

యు.చంద్రకాంత్ పేరున కలిగియుండి తెలంగాణ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా (గతంలో రంగారెడ్డి జిల్లా) ఉప్పల్ మండలం మరియు మున్సిపాలిటీ హబ్సిగూడ గ్రామం, స్నేహ నగర్ కాలనీలో గల సర్వే నెం.లు 19 & 20 (భాగం)లలో ప్లాట్ నెం.4పై నిర్మించిన 480 చ.గ.లు లేదా 397 చ.మీ.ల మొత్తం భూమి విస్తీర్ణంలో 34.00 చ.గ.లు లేదా 28.42 చ.మీ.ల విస్తీర్ణం భూమి అవిభాజ్య వాటాతో కలిపి 1200 చ.అ.లు (కామన్ ఏరియాలతో కలిపి) ప్లింత్ ఏరియా కలిగి మున్సిపల్ నెం.1-4-55/102 లో **"కె.ఎన్.ఆర్ అపార్ట్‌మెంట్స్"** యొక్క మొదటి అంతస్తులో నివాస ఫ్లాట్ నెం.102 యావత్తు. మొత్తం ఆస్తి 480 చ.గ.లు. **భూమి కోసం సరిహద్దులు: ఉత్తరం:** ఇం.నెం.4-43/3, పి.నెం.1 & రోడ్డు, **దక్షిణం:** పొరుగువారి భూమి, **తూర్పు:** టార్సన్ ప్రొడక్ట్స్, **పడమర:** ప్లాట్ నెం.5.
**ఫ్లాట్ కోసం సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఫ్లాట్ నెం.101, **తూర్పు:** ఫ్లాట్ నెం.103, లిఫ్ట్ & కారిడార్, **పడమర:** ఖాళీ ప్రదేశం.
**రిజర్వు ధర: రూ. 56,60,000/- బయానా: రూ. 5,60,000/-, బిడ్డు గుణకాలు: రూ. 1,00,000/-**

క్ర.సం. 5: రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు మరియు చిరునామా: **మెస్సర్స్ క్రీమ్ కార్ప్స్ సర్వీసెస్**, ఫ్లాట్ నెం.486, బాచుపల్లి, తెలంగాణ-500081. **శ్రీమతి శ్రీదేవి శ్రీరాములు**, విల్లా నెం. 35, అపర్ణ ఆర్కిడ్స్, కానామెట్, నోవాటెల్ హోటల్ గేట్ దగ్గర, హైటెక్స్, మాధాపూర్, శేరిలింగంపల్లి, హైదరాబాద్-500081. **శ్రీ తోట కరణ్ కుమార్,** ఫ్లాట్ నెం. 102, మమత ఎన్‌క్లేవ్, ఓల్డ్ వెంకోజీపాలెం, ఎల్లమ్మ బండ నగర్, హెచ్‌బి కాలనీ, ఎంవివి బిల్డర్స్ ప్రక్కన, విశాఖపట్నం, ఆంధ్ర ప్రదేశ్-530002.
మొత్తం ఒప్పంద బకాయిలు: రూ. 8,29,33,924.53/- (రూపాయలు ఎనిమిది కోట్ల ఇరవై తొమ్మిది లక్షల ముప్పై మూడు వేల తొమ్మిది వందల ఇరవై నాలుగు మరియు పైసలు యాభై మూడు మాత్రమే) + వర్తింపుతో వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు.
(అమ్మకం తేది: 12.06.2025 ప్రకారం)
స్థిరాస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ:

తెలంగాణ, రంగారెడ్డి జిల్లా, యాచారం మండలం, కొత్తపల్లి గ్రామం వద్ద సర్వే నెం. 257/ఎ, 256/ఏయిలో ఎ.3-14 గుం.ల విస్తీర్ణం గల భూమి యావదాస్తి **శ్రీమతి శ్రీరాముల శ్రీదేవి** పేరున కలిగియుండి MODTD రూపంలో న్యాయబద్ధ తనఖా. **సరిహద్దులు: ఉత్తరం:** కె. ముత్యం రెడ్డికి చెందిన వ్యవసాయ భూమి, **దక్షిణం:** జగన్ మోహన్‌రావుకు చెందిన వ్యవసాయ భూమి, **తూర్పు:** యం. నరసింహకు చెందిన వ్యవసాయ భూమి,, **పడమర:** కె. శ్రీదేవికి చెందిన వ్యవసాయ భూమి. ఆస్తి **శ్రీమతి శ్రీరాముల శ్రీదేవి** పేరున కలిగివున్నది.
**రిజర్వు ధర: రూ. 95,25,000/- బయానా: రూ. 9,52,500/-, బిడ్డు గుణకాలు: రూ. 1,00,000/-**

క్ర.సం. 6: రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు మరియు చిరునామా: **మెస్సర్స్ వాగ్దేవి ఎడ్యుకేషనల్ సొసైటీ**, ఇ.నెం. 5 11 486/1 రోడ్ నెం 3 శ్రీ నగర్ కాలనీ హన్మకొండ, తెలంగాణ -506001. **శ్రీ మామిడాల ఆనందం తండ్రి రాజవీరు**, ఇ.నెం. 16-4-73, గోదావరిఖని, రామగుండం, కరీంనగర్ తెలంగాణ-505208. **శ్రీ గోపు అమరేందర్ రెడ్డి తండ్రి జి శివ రెడ్డి** ఇ.నెం. 5 11 486 1 శ్రీనగర్ కాలనీ స్ట్రీట్ 3 నయీమ్‌నగర్, వరంగల్, తెలంగాణ-506001, **శ్రీ వి.రాజి రెడ్డి**, చిన్నపాపయ్య పల్లి హుజూరాబాద్, కరీంనగర్, తెలంగాణ-505101. **శ్రీ వైద్యుల వైద్యుల సురేందర్ రెడ్డి తండ్రి వి. రాజి రెడ్డి**, ఇ.నెం. 5 11 486 1 శ్రీనగర్ కాలనీ రోడ్ నయీమ్‌నగర్, హన్మకొండ, తెలంగాణ-506001, **శ్రీమతి గోపు శోభ భర్త డి. లింగయ్య**, ఇ.నెం. 5 11 486/1 శ్రీనగర్ కాలనీ నయీమ్‌నగర్, హన్మకొండ, తెలంగాణ-506001, **శ్రీమతి వైద్యుల సరస్వతి** ఇ.నెం. 5 11 486 1 శ్రీనగర్ కాలనీ నయీమ్‌నగర్, హన్మకొండ, తెలంగాణ-506001, **శ్రీ దాసరి తిరుమల్ రెడ్డి తండ్రి డి. లింగారెడ్డి**, ఇ.నెం. 1-95, చింతపల్లి శంకరపట్నం, మొలంగూర్ కరీంనగర్, తెలంగాణ-505470.
మొత్తం ఒప్పంద బకాయిలు: తేది: (12.06.2025 నాటికి): రూ. 1,92,69,041.04/- + 12.06.2025 నుండి వర్తింపుతో లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తాలు తగువిధంగా లెక్కలోని తీసుకొనబడినవి
(అమ్మకం తేది: 12.06.2025 ప్రకారం)
స్థిరాస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ:

సేల్ డీడ్ ప్రకారం శ్రీ జి అమరేందర్ రెడ్డి & వి. సురేందర్ రెడ్డి పేరు ఉండి హన్మకొండ రెవెన్యూ గ్రామం మరియు మండలం వరంగల్ అర్బన్ జిల్లా, లెక్చరర్స్ అసోసియేషన్ కాలనీలో ఉన్న 1411.66 చదరపు గజాల లేదా 1180.00 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ల ఓపెన్ ప్లాట్, సర్వే నం. 766 విభజన సర్వే నెం. 766/2తో కూడిన ఆస్తి భాగం మరియు పార్సిల్ యావత్తు. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ సిహెచ్. మధుకర్ రెడ్డి మరియు ఇతరులు (గతంలో దేవరకొండ యుగేందర్ యొక్క సర్వే నం. 766/2 (పార్ట్-బి)లో భూమి), దక్షిణం: ప్లాట్ సిహెచ్. మధుకర్ రెడ్డి మరియు ఇతరులు (గతంలో బత్తుల రాజేందర్‌కు అమ్మిన అమ్మకందారు భూమి), తూర్పు: 20-0" వెడల్పు రోడ్డు, పడమర: దేవరకొండ ప్రభాకర్ యొక్క సర్వే నం. 766/2 (పార్ట్-సి)లో భూమి.
**రిజర్వు ధర: రూ. 1,94,98,150/- బయానా: రూ. 19,49,815/-, బిడ్డు గుణకాలు: రూ. 1,00,000/-**

క్ర.సం. 7: రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు మరియు చిరునామా: **శ్రీ చిలుక రాకేష్ తండ్రి రాములు చిలుక**, ఇం.నెం. 4-48, ప్లాట్ నెం.4, పెంబర్తి గ్రామం, హసన్‌పర్తి-506371 (రుణగ్రహీత) **2. శ్రీ దూదే కుమారస్వామి తండ్రి రాజలింగం**, ఇం.నెం. 1-55, చెర్లపల్లి, పరకాల, వరంగల్ 506391 (హామీదారు).
మొత్తం ఒప్పంద బకాయిలు: తేది: (12.06.2025 నాటికి): రూ. 36,06,886.07/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల ఆరు వేల ఎనిమిది వందల ఎనభై ఆరు మరియు పైసలు ఏడు మాత్రమే) + వర్తింపుతో లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు. డిమాండ్ నోటీసు జారీచేసిన తరువాత చెల్లించిన మొత్తాలు తగువిధంగా లెక్కలోని తీసుకొనబడినవి (అమ్మకం తేది: 12.06.2025 ప్రకారం)
స్థిరాస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ:

వరంగల్ అర్బన్ జిల్లా, హసన్‌పర్తి మండలం, పెంబర్తి గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 350/బి/2/2 & 350/బి/ఎ/2లోని ప్లాట్ నెం.4లో 241.11 చ.గ.ల విస్తీర్ణము గల నెం.4-48 గల ఇల్లు కలిగిన ఆస్తి యావత్తు. **సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నెం.3, **పడమర:** ప్లాట్ నెం.5, **ఉత్తరం:** 30'-00" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఎ. శ్రీనివాస్ యొక్క భూమి.
**రిజర్వు ధర: రూ. 33,29,280/- బయానా: రూ. 3,32,928/-, బిడ్డు గుణకాలు: రూ. 50,000/-**

క్ర.సం. 8: రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు మరియు చిరునామా: **శ్రీమతి లలిత ఉపాధ్యాయ్ భర్త జితేందర్ లాల్ ఉపాధ్యాయ్**, ఇం.నెం. 4-5-200/1/ఎ, లాలా టెంపుల్, పాన్ బజార్, సికింద్రాబాద్- 500003 **(రుణగ్రహీత), 2. కునాల్ దోలకియ తండ్రి అతుల్ దోలకియ,** ఫ్లాట్ నం. 301, సునైన టవర్స్, బాపూజీ నగర్, బోయిన్‌పల్లి, హైదరాబాద్-500011 (హామీదారు).
మొత్తం బకాయిలు: తేది: 12.06.2025 నాటికి రూ. 34,90,911/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల తొంభై వేల తొమ్మిది వందల పదకొండు మాత్రమే) + 12.06.2025 నుండి వర్తింపుతో లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు. (అమ్మకం తేది: 12.06.2025 ప్రకారం)
స్థిరాస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ:

ఆంధ్రప్రదేశ్, గుంటూరు జిల్లా, గుంటూరు సిటీ వద్ద ఉన్న బ్రాడీపేట్ 2/12 లైన్, బ్లాక్ నెం.7, పాత వార్డు నెం.2, డోర్ నెం.5-21-68/ఎ&బితో ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.22453, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం. 8561/ఎ, టిఎస్ నెం. 453 గల 802.3 చ.గ.లు లేదా 670.79 చ.మీ.ల మొత్తం విస్తీర్ణము గల భూమిలో నిర్మించబడిన స్థలం యొక్క అవిభాజ్య మరియు నిర్దిష్టపరచిన వాటాలో 30 చ.గ.లు, 25.08 చ.మీ.లలో 1030 చ.అ.ల ప్లింత్ ఏరియాలో గిరిధర్ హోమ్స్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఫ్లాట్ నెం. 2 కలిగిన స్థిర నివాస భవనం యావత్తు. **ఫ్లాట్ సరిహద్దులు:** ఉత్తరం: డి. వాసు దేవ రత్నం యొక్క ఆస్తి (64.03 అడుగులు), దక్షిణం: అపార్ట్‌మెంట్ ప్రహరిగోడ (90.00 అడుగులు), తూర్పు: కె. కృష్ణవేణి యొక్క ఆస్తి (122.00 అడుగులు), పడమర: బ్రాడీపేట్ 12వ క్రాస్ రోడ్డు (50.00 అడుగులు). **ఫ్లాట్ యొక్క సరిహద్దులు:** తూర్పు: ఖాళీ ప్రదేశం, దక్షిణం: ఖాళీ ప్రదేశం, పడమర: ఖాళీ ప్రదేశం, ఉత్తరం: కారిడార్.
**రిజర్వు ధర: రూ. 29,27,700/- బయానా: రూ. 2,92,770/-, బిడ్డు గుణకాలు: రూ. 1,00,000/-**

క్ర.సం. 9: రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు మరియు చిరునామా: **రుణగ్రహీత: శ్రీమతి ఓనమాల మహేశ్వరి**, ఇ.నెం.ఎ-267 హెచ్‌సిఎల్ టౌన్‌షిప్ మల్లాపూర్ సికింద్రాబాద్-500062. **హామీదారులు: 1. శ్రీమతి వాల్మీకి భారతి**, ఇ.నెం 8-178/4 ఉదయ్ నగర్ బంజారా హిల్స్ హైదరాబాద్-600034 **2. శ్రీమతి వేముల సువర్ణ భర్త వి. ఆనంద్ కుమార్** ఇ.నం: 3-7-65/21 జనప్రియ కాలనీ దగ్గర, మన్సూరాబాద్, ఎల్‌బి నగర్, హైదరాబాద్-500060.
మొత్తం ఒప్పంద బకాయిలు: తేది: (12.06.2025 నాటికి): రూ. 95,53,740.72/- (రూపాయలు తొంభై ఐదు లక్షల యాభై మూడు వేల ఏడు వందల నలభై మరియు పైసలు డెబ్బై రెండు మాత్రమే) (12.06.2025 నాటికి ఒప్పంద బకాయిలు) మరియు బ్యాంక్ చార్జీలు.
(అమ్మకం తేది: 12.06.2025 ప్రకారం)
స్థిరాస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ:

రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, తుర్కయంజాల్ గ్రామంలోని కమ్మగూడ వద్ద ఉన్న సర్వే నెం. 243లో 210 చదరపు గజాలు లేదా 175.58 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నెం. 3 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెం. 4, **దక్షిణం:** ప్లాట్ నెం. 1 & 2, **తూర్పు:** ప్లాట్ నెం. 11 & 12, **పడమర:** 40 అడుగుల వెడల్పు రోడు.
**రిజర్వు ధర: రూ. 1,09,23,000/- బయానా: రూ. 10,92,300/-, బిడ్డు గుణకాలు: రూ. 1,00,000/-**

క్ర.సం. 10: రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు మరియు చిరునామా: **మెస్సర్స్ సాకేత ప్యాకేజింగ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్**, డి.నెం. 8 3 191/48/68/301, సౌభాగ్య రెసిడెన్సీ, వెంగళ్‌రావు నగర్, హైదరాబాద్-500038. **శ్రీ గుడపాటి నారాయణ రావు**, ఎఫ్.నెం. 301, పద్మజ మ్యాన్షన్ 2 శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500073. **శ్రీమతి గుడపాటి లక్ష్మీ శారద**, ఎఫ్.నెం. 301, పద్మజ మ్యాన్షన్ 2 శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500073.
మొత్తం బకాయిలు: రూ. 3,90,49,250.72/- (రూపాయలు మూడు కోట్ల తొంభై లక్షల నలభై తొమ్మిది వేల రెండు వందల యాభై మరియు పైసలు డెబ్బై రెండు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ మరియు చార్జీలు.
స్థిరాస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ:

లాట్ నెం. 1: శ్రీమతి జి. లక్ష్మీ శారద పేరున కలిగియుండి, తెలంగాణ, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, బాచుపల్లి మండలం, నిజాంపేట్ గ్రామం వద్ద సర్వే నెం. 284 భాగములో 605 చ.గ.ల విస్తీర్ణము గల ఓపెన్ ల్యాండ్ భూమి యావదాస్తి యొక్క డాక్యుమెంట్ తనఖాపెట్టుట ద్వారా బ్యాంక్‌కు న్యాయబద్ధ తనఖా. సరిహద్దులు: డీడ్ ప్రకారం ఓపెన్ ల్యాండ్ సరిహద్దులు: ఉత్తరం: బి. ఉమ భూమి, దక్షిణం: యజమానుల భూమి, తూర్పు: ఎం.కె.ఎల్. ప్రసాద్‌కు చెందిన వ్యవసాయ భూమి, పడమర: ఎ. సుధ మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి.
**రిజర్వు ధర: రూ. 3,54,20,000/- బయానా: రూ. 35,42,000/-, బిడ్డు గుణకాలు: రూ. 1,00,000/-**

క్ర.సం. 11: రుణగ్రహీత(లు)/హామీదారు(లు)ల పేరు మరియు చిరునామా: **రుణగ్రహీతలు: శ్రీమతి గీత వి నాయర్ భర్త కెపి నాయర్ డైరెక్టర్**
**మెస్సర్స్ జీటెక్ ఎక్విప్‌మెంట్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్, నమోదిత చిరునామా:** ప్లాట్ నెం. 200/12, ఫేజ్-2, ఐడిఎ, చర్లపల్లి రోడ్, హైదరాబాద్ - 500051, తెలంగాణ రాష్ట్రం. **శ్రీ కె పి వి నాయర్ తండ్రి లేట్ విపి నాయర్ డైరెక్టర్. మెస్సర్స్ జీటెక్ ఎక్విప్‌మెంట్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్, నమోదిత చిరునామా:** ప్లాట్ నెం. 200/12, ఫేజ్-2, ఐడిఎ, చర్లపల్లి రోడ్, హైదరాబాద్ - 500051, తెలంగాణ రాష్ట్రం.
**హామీదారులు / తనఖాదారులు : శ్రీమతి గీత వి నాయర్ భర్త కె పి నాయర్,** నివాసం : 5-9-53/25, రాధ రీగల్ రోస్, రామకృష్ణ టాలెంట్ హై స్కూల్ దగ్గర, యాప్రాల్, మల్కాజిగిరి, జవహర్ నగర్, జెజె నగర్ కాలనీ, కెవి రంగారెడ్డి, తెలంగాణ రాష్ట్రం - 500087. **శ్రీ కె పి వి నాయర్ తండ్రి లేట్ విపి నాయర్,** ఫ్లాట్ నెం. 402, 4వ అంతస్తు, పటేల్ గ్రీన్ ఫ్రంట్, డి బ్లాక్, యాప్రాల్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం - 500087. **శ్రీ పరమేశ్వరన్ పిళ్ళై తండ్రి కేశవ పిళ్ళై**, జయన్ భవన్, వెన్‌మనీ పిఓ, చెంగన్నూర్, వెన్‌మనీ, అలప్పుజా, కేరళ, పిన్ : 689509. **శ్రీమతి పి సరసమ్మ భర్త శ్రీ పరమేశ్వరన్ పిళ్ళై**, జయన్ భవన్, వెన్‌మనీ పిఓ, చెంగన్నూర్, వెన్‌మనీ, అలప్పుజా, కేరళ, పిన్ : 689509.
మొత్తం ఒప్పంద బకాయిలు: తేది: 12.06.2025 నాటికి రూ. 1,64,75,274/- (రూపాయలు ఒక కోటి అరవై నాలుగు లక్షల డెబ్బై ఐదు వేల రెండు వందల డెబ్బై నాలుగు మాత్రమే) ప్లస్ 13.06.2025 నుండి వర్తింపుతో లెక్కించని వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలు, వ్యయాలు మొదలైనవి. (అమ్మకం తేది: 12.06.2025 ప్రకారం)
స్థిరాస్తుల వివరాలు మరియు పూర్తి వివరణ

**లాట్ 1 :** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, సుభాన్‌పూర్ గ్రామం, గంగోత్రి ఎమ్రాల్డ్ హైట్స్ వద్ద గల సర్వే నెం. 185/పి, 189, 191, 196 లో ప్లాట్ నెం. 175/బి కలిగి ఉండి, 225 చ.గ.ల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్ యొక్క ఇఎంటి **ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఎమ్రాల్డ్ యొక్క ప్లాట్ నెం. 176, తూర్పు: ప్లాట్ నెం. 175/ఎ, పడమర: 40' వెడల్పు రోడ్డు.
**రిజర్వు ధర: రూ. 22,28,000/- బయానా: రూ. 2,22,800/-, బిడ్డు గుణకాలు: రూ. 25,000/-**

**లాట్ 2 :** రంగారెడ్డి జిల్లా, మహేశ్వరం మండలం, సుభాన్‌పూర్ గ్రామం, గంగోత్రి ఎమ్రాల్డ్ హైట్స్ వద్ద గల సర్వే నెం. 185/పి, 189, 191, 196 లో ప్లాట్ నెం. 175/ఎ కలిగి ఉండి, 226 చ.గ.ల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్ యొక్క ఇఎంటి **ఆస్తి సరిహద్దులు:** ఉత్తరం: 40' వెడల్పు రోడ్డు, దక్షిణం: ఎమ్రాల్డ్ యొక్క ప్లాట్ నెం. 177, తూర్పు: ప్లాట్ నెం. 174, పడమర: ప్లాట్ నెం. 175/బి.
**రిజర్వు ధర: రూ. 22,37,000/- బయానా: రూ. 2,23,700/-, బిడ్డు గుణకాలు: రూ. 25,000/-**

**లాట్ 3 :** శ్రీ కె.పి.వి. నాయర్ మరియు శ్రీమతి గీతా వి నాయర్, సేల్ డీడ్ నెం. 618/2007 కు చెంది ఉండి, కేరళ రాష్ట్రం, అలప్పుజా జిల్లా, చెంగన్నూర్ తాలూకా, వెన్‌మనీ గ్రామంలోని బ్లాక్ నెం. 15లో సర్వే నెం. 203/2-3, 203/2-4 & 203/2-25 (పాత సర్వే నెం. 273) లో 7.96 (04.85,00.89,02.22) ఎకరాలు లేదా 944.15 చ.గ.ల విస్తీర్ణం గల భూమితో నివాస గృహము మరియు షాపుయొక్క ఇఎంటి **సరిహద్దులు టైటిల్ డీడ్ ప్రకారం :** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: వ్యవసాయ భూమి, తూర్పు: కల్లుంపురత్తు తెక్కెత్తిల్ యొక్క ఆస్తి, పడమర: నీటి కాలువ మరియు దారి. స్థలం/ మూల్యాంకనం ప్రకారం : ఉత్తరం : రోడ్డు, దక్షిణం : తోడు, తూర్పు : నిలం, పడమర : తోడు & నిలం.
**రిజర్వు ధర: రూ. 92,20,000/- బయానా: రూ. 9,22,000/-, బిడ్డు గుణకాలు: రూ. 50,000/-**

**లాట్ 4 :** శ్రీమతి గీతా వి నాయర్, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 408/2010 కి చెంది ఉండి, కేరళ రాష్ట్రం, అలప్పుజా జిల్లా, చెంగన్నూర్ తాలూకా, వెన్‌మనీ గ్రామంలోని బ్లాక్ నెం. 15లో సర్వే నెం. 203/12-1 (పాత సర్వే నెం. 273/2/2)లో 4.46 ఎకరాలు లేదా 529. చ.గ.ల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్ యొక్క ఇఎంటి **సరిహద్దులు టైటిల్ డీడ్ ప్రకారం :** ఉత్తరం: పూవక్కట్టిల్ కు చెందిన ఆస్తి, దక్షిణం: అరుక్కుఴీత్తిల్ మెలెత్తిల్‌కు చెందిన ఆస్తి, తూర్పు: దారి మరియు కుంజుకుంజుకు చెందిన ఆస్తి, పడమర: తైవిలైయిల్ మరియు షాజహాన్ కు చెందిన ఆస్తి. స్థలం/ మూల్యాంకనం ప్రకారం : ఉత్తరం : ఉదయత్తిల్ & నీలిక్కల్ పెడ్డిట్టిత్తల్ యొక్క ఆస్తి, దక్షిణం : రాజు ఆస్తి, తూర్పు : వెలంతర ఆస్తి, పడమర : రోడ్డు.
**రిజర్వు ధర: రూ. 17,70,000/- బయానా: రూ. 1,77,000/-, బిడ్డు గుణకాలు: రూ. 25,000/-**

**లాట్ 5 :** శ్రీమతి గీతా వి నాయర్, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 941/2010 కి చెంది ఉండి, కేరళ రాష్ట్రం, అలప్పుజా జిల్లా, చెంగన్నూర్ తాలూకా, వెన్‌మని గ్రామంలోని బ్లాక్ నెం. 14లో సర్వే నెం. 70/8 (పాత సర్వే నెం. 282/16ఎ, 282/16బి)లో 16.39 ఎకరాలు లేదా 1944 చ.గ.ల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్ యొక్క ఇఎంటి **సరిహద్దులు టైటిల్ డీడ్ ప్రకారం :** ఉత్తరం: చక్కలెతు యొక్క ఆస్తి, దక్షిణం: నీడుంతరయిల్ ఆస్తి & మోటరబుల్ దారి, తూర్పు: దారి, వెలంతరియల్ యొక్క ఆస్తి, పడమర: నీల్లిక్కల్ పడిట్టత్తిల్ ఆస్తి. స్థలం ప్రకారం : ఉత్తరం : నీల్లిక్కల్ పడిట్టత్తిల్ ఆస్తి, దక్షిణం : చిట్టకట్టు ఆస్తి & మోటారబుల్ దారి, తూర్పు : వెలంతర యొక్క ఆస్తి, పడమర : చిట్టకట్టు యొక్క ఆస్తి.
**రిజర్వు ధర: రూ. 35,40,000/- బయానా: రూ. 3,54,000/-, బిడ్డు గుణకాలు: రూ. 25,000/-**

**లాట్ 6 :** శ్రీమతి గీతా వి నాయర్, సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 2335/2011 కి చెంది ఉండి, కేరళ రాష్ట్రం, అలప్పుజా జిల్లా, చెంగన్నూర్ తాలూకా, వెన్‌మనీ గ్రామంలోని బ్లాక్ నెం. 15లో సర్వే నెం. 141/2-1 (పాత సర్వే నెం. 151/1)లో 22.74 ఎకరాలు లేదా 2697.25 చ.గ.ల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్ యొక్క ఇఎంటి **సరిహద్దులు టైటిల్ డీడ్ ప్రకారం :** ఉత్తరం: పూవక్కట్టిల్ లాలు వర్గీస్‌చే అమ్మబడిన భూమి, దక్షిణం: అరుక్కుఴీయల్ మెలెత్తిల్ యొక్క ఆస్తి, తూర్పు: దారి & కుంజ్‌కుంజ్‌కు చెందిన ఆస్తి, పడమర: తైవిలయల్ మరియు షాజహాన్‌కు చెందిన ఆస్తి. స్థలం ప్రకారం : ఉత్తరం : పూవక్కట్టిల్ ఆస్తి, దక్షిణం : అరుక్కుఴీయల్ మెలెత్తిల్ ఆస్తి, తూర్పు : రోడ్డు మరియు కుంజ్‌కుంజ్‌కు చెందిన ఆస్తి, పడమర : తైవిలయల్‌కు చెందిన ఆస్తి.
**రిజర్వు ధర: రూ. 18,00,000/- బయానా: రూ. 1,80,000/-, బిడ్డు గుణకాలు: రూ. 25,000/-**

**లాట్ 7 :** కేరళ రాష్ట్రం, అలప్పుజా జిల్లా, చెంగన్నూర్ తాలూకా, వెన్‌మనీ గ్రామంలోని సర్వే నెం. 151/4 & 151/24 (పాత సర్వే నెం. 151/1ఎ)లో 5.25 ఎకరాల విస్తీర్ణం గల భూమి మరియు కేరళ అలప్పుజా జిల్లా, చెంగన్నూర్ తాలూకా వెన్‌మనీ గ్రామంలోని సర్వే నెం.లు 151/4 (పాత సర్వే నెం. 152/1ఎ)లో 24.80 ఎ. విస్తీర్ణము గల భూమి మరియు సర్వే నెం. 151/7, 151/23 (పాత సర్వే నెం. 151/4 & 152/1ఎ)లో 17.60 ఎకరాలు (08.60, 9.00) విస్తీర్ణం గల భూమి యొక్క ఇఎంటి మొత్తం భూమి విస్తీర్ణం 47.65 ఎకరాలు సదరు ఆస్తి సేల్ డీడ్ నెం. 3235/1965 ప్రకారం శ్రీమతి సారసమ్మకు మరియు సేల్ డీడ్ నెం. 816/1988, 751/1978 ప్రకారం శ్రీ పరమేశ్వరన్ పిళ్ళైకు చెంది యున్నది. **సరిహద్దులు టైటిల్ డీడ్ ప్రకారం :** ఉత్తరం: రోడ్డు, దక్షిణం: పరమేశ్వరన్ పిళ్ళైకి చెందిన ఆస్తి, తూర్పు: సురేంద్రన్ యొక్క ఆస్తి, పడమర: పరక్కట్టుమోలాయీ జోస్ యొక్క ఆస్తి. స్థలం ప్రకారం : ఉత్తరం : రోడ్డు, దక్షిణం : పరమేశ్వరన్ పిళ్ళై యొక్క ఆస్తి, తూర్పు : సురేంద్రన్ ఆస్తి, పడమర : పరక్కట్టు ఆస్తి.
**రిజర్వు ధర: రూ. 1,21,00,000/- బయానా: రూ. 12,10,000/-, బిడ్డు గుణకాలు: రూ. 1,00,000/-**

* బ్యాంక్‌కు తెలిసినంతవరకు తాకట్టు రుణభారములు లేవు. సదరు ఆస్తి బ్యాంక్ యొక్క లాంఛనప్రాయ స్వాధీనతలో ఉంది.
అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వారి వెబ్‌సైట్ (**www.canarabank.com**) లో ఏర్పాటు చేసిన **"ఇ-వేలం"** లింక్‌ను రెఫర్ చేయగలరు లేదా **బ్రాంచ్ హెడ్ ఏఆర్ఎం బ్రాంచ్ కెనరా బ్యాంక్** వారిని ఏదైనా పని దినమున కార్యాలయ పనివేళలలో సంప్రదించవచ్చును. మరియు ఇ-మెయిల్: **cb2752@canarabank.com**

**ఇతర నియమ నిబంధనలు:** ఎ) సదరు వేలం/ బిడ్డింగ్ "ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్" ద్వారా వెబ్‌సైట్: https://ebkray.in/. ద్వారా నిర్వహించబడును. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకపు ప్రొసీడింగ్స్‌లో భాగముగా వెబ్‌సైట్‌లోని వివరణాత్మక నిబంధనలు చదువుకోవలసిందిగా కోరడమైనది. బి) సదరు ఆస్తిని అధీకృత అధికారి ముందస్తు అనుమతితో తేది: 27.06.2025న ఉ॥ 11.00గం॥ల నుండి సా॥ 4.00గం॥ల మధ్య తనిఖీ చేసుకోవచ్చును. సి) రిజర్వు ధర కంటే ఎక్కువ ధరకు ఆస్తి విక్రయించబడును మరియు పాల్గొనే బిడ్డర్లు వేలము ప్రక్రియ సమయమున వారి ఆఫర్‌ను తదుపరిగా పెంచవచ్చును. డి) రిజర్వు ధరలో 10% బయానా మొత్తాన్ని కెనరా బ్యాంక్ ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్ పేరున డిమాండ్ డ్రాఫ్ట్ రూపంలో డిపాజిట్ చేయవలెను లేదా కెనరా బ్యాంక్ ఏఆర్ఎం బ్రాంచ్, హైదరాబాద్, ఖాతా నెం. 209272434 యొక్క ఖాతాకు RTGS/NEFT ద్వారా అందులో (చెల్లింపు విధానాన్ని ఇంటర్‌నెట్ బ్యాంక్ ట్రాన్స్‌ఫర్‌గా ఎంపిక చేసుకోవలెను) కెనరా బ్యాంక్ ఐఎఫ్ఎసి కోడ్ **CNRB0002752** కు 27.06.2025న సా॥ 5.00గం॥లకు డిపాజిట్ చేయవలెను. ఇ) అమ్మకం ప్రొసీడింగ్స్‌లో రూ. 50.00 లక్షలు (రూపాయలు యాభై లక్షలు మాత్రమే) మరియు అంతకు మించినచో విజేత బిడ్డరు అమ్మకం ప్రొసీడింగ్స్‌లో 1% టిడిఎస్ రేటుగా తగ్గించబడును మరియు టిడిఎస్ సర్టిఫికెట్ యొక్క ఒరిజినల్ రశీదు బ్యాంకుకు దాఖలు చేయవలెను.

వేలం విధానం: ఆన్‌లైన్ ఎలక్ట్రానిక్ బిడ్డింగ్
వేలం సర్వీస్ ప్రొవైడర్ వివరాలు: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ లిమిటెడ్ (**ebkray**) వెబ్‌సైట్: **https://ebkray.in** సంప్రదించు నెం. +91 7016716557, మొబైల్: 9510974587

ప్రత్యేక సూచన/హెచ్చరిక: బిడ్డర్లు వారి సొంత శ్రేయస్సు దృష్ట్యా ఆఖరి నిమిషములు/సెకండ్లలో బిడ్డింగ్ నివారించవలెను. అటువంటి సందర్భములలో బిడ్డరు పాత్రపైన లేదా విక్రయదారు పాత్రపైన ఏవేని పొరపాట్లు/వైఫల్యముల కొరకు (ఇంటర్‌నెట్ వైఫల్యత, విద్యుత్ అంతరాయములు వగైరా) కొరకు కెనరా బ్యాంక్ కాని లేదా సర్వీసు ప్రొవైడర్ కాని ఎటువంటి బాధ్యత వహించదు. అటువంటి అత్యవసర పరిస్థితి నివారించుటకు వీలుగా బ్యాక్‌అప్, విద్యుత్ సరఫరా మరియు అవసరమైన అన్ని ఏర్పాట్లు వంటి అవసరమైన సదుపాయములు/ప్రత్యామ్నాయములు చేసుకొనవలసిందని మరియు తద్వారా సదరు విపత్కరపరిస్థితిని దాటుటకు వీలుగా మరియు వేలము నందు వారు విజయవంతముగా పాల్గొనుటకు వీలుగా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకొనవలసిందిగా బిడ్డర్లను కోరడమైనది.

ప్రదేశము: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# మితిమీరిన ట్రంపరితనం !

సంపాదకీయం

ట్రంప్ కాలుమోపి అప్పుడే ఆరునెలలు కావస్తోంది. ఈ ఆరు నెల్లలో అమెరికా పతననానికి పునాదులు వేశాడనే చెప్పాలి. అమెరికా ఫస్ట్ అన్న నినాదంతో చేస్తున్న చేష్టలు వెగటు పుట్టిస్తున్నాయి. ఎంతగా అంటే అమెరికన్‌లే ట్రంప్‌ను ఏకి పడేస్తున్నారు. అధ్యక్షుడి చర్యలను ఈసడించుకుంటున్నారు. చివరకు వీధుల్లోకి వచ్చి ఆందోళనలు చేస్తున్నారు. ఇలా లాస్‌ఎంజిల్స్‌లో ఆందోళనలు పరాకాష్టకు చేరిన నిరసనలుగా చూడాలి. వారిపై మిలిటరీని ప్రయోగించడం, విదేశీ హస్తం ఉందని చెప్పడం, ట్రంప్ చేతగాని పాలనకు నిదర్శనంగా చూడాలి. అమెరికాలో ఎప్పటినుంచో వలసవ చ్చి అకడే కూలీనాలీ చేసుకుంటున్న వారిపై దాష్టీకం ప్రదర్శించడం ట్రంప్‌కే చెల్లింది. నిజానికి వారు లేకుంటే అమెరికా ఆర్థిక వ్యవస్థ కుప్పకూలుతుంది. ఇతర దేశాల ప్రజలు చెమటోడ్చి అమెరికా ఆర్థికవ్యవస్థను నిలబెడుతున్నారు. ఇది ట్రంప్ గమనించక పోవడం దౌర్భాగ్యం. ట్రంప్ 'ప్రాజెక్టు 2025' పేరుతో అమలు చేస్తున్న ప్రజావ్యతిరేక విధానాల్లో భాగంగా అధికారంలోకి రాగానే అనేక అంశాల్లో వేలు పెడుతూ పోతున్నాడు. తనకు తోచిన నిర్ణయాన్ని ప్రకటి స్తున్నాడు. ఇతర దేశస్తలను పురుగుల్లాగా చూస్తున్నాడు.. అక్రమంగా వలస వచ్చిన వారిని స్వదేశాలకు పంపాలి. లేకపోతే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని ఇచ్చిన ఆదేశాలతో లాస్ ఏంజల్స్ నగరం ఇప్పుడు ఆందోళనలతో అట్టుడుకుతోంది. కొద్ది రోజులుగా అక్రమ వలసదారుల పేరుతో కొంత మందిని అరెస్టు చేసి జైల్లో పెట్టటంతో వారంతా వీధుల్లోకి వస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు ట్రంప్ సర్కార్ మిలిటరీని దింపింది. వలసదారులు శత్రు దేశాల మాదిరి లాస్ ఏంజల్స్‌ను ఆక్రమించుకున్నట్లుగా చిత్రించి నగరాన్ని విముక్తి చేయాలని ట్రంప్ ఆదేశించడం అవివేక చర్య తప్ప మరోటి కాదు. ఆ రాష్ట్ర గవర్నరే దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాడు.. అక్రమ వలసదారులుగా చెబుతున్నవారు అమెరికాలో కోట్లాది మంది ఉన్నారు. అక్కడ తలెత్తిన ఆర్థిక, ఉపాధి సమస్యలను పరిష్కరించటంలో విఫలమైన పాలకులు వలస వచ్చిన వారే అన్నింటి కీ కారణమంటూ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారు. కాకపోతే ఈ విషయంలో ట్రంప్ ముందున్నాడు. అక్రమ వలసదారులను ఏరివేసే పేరుతో ఇమ్మిగ్రేషన్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది నగరమంతటా వందలాది మందిని అరెస్టు చేయటాన్ని జనం నిరసిస్తున్నారు. వీధుల్లోకి వచ్చి ఆందోళనలకు దిగారు. తమ అధికారాన్ని అతిక్రమించి మిలిటరీని దింపటాన్ని కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ న్యూసమ్ కోర్టులో సవాలు చేశాడు. వెనక్కు తగ్గేది లేదని ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ మరింతగా రెచ్చగొడుతూ ప్రకటించాడు. విదేశీ వ్యతిరేకత, ఉన్మాదాలను రెచ్చగొడుతున్నారు. కేవలం నిరసన ప్రదర్శనలు జరిగిన వెంటనే ట్రంప్ తీసుకున్న ఈ అసాధారణ చర్య ఏ పరిణామాలకు దారితీస్తుందో చూడాల్సి ఉంది.ట్రంప్ తీరుతో ప్రస్తుతం లాస్ ఏంజల్స్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది. అణచివేత ఏ రూపం తీసుకుంటుందో, దానికి ప్రతిఘటనలో ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది.

నిజానికి చౌకగా పని చేయించుకొని లాభాలు పొందేందుకు అమెరికా వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, వ్యవసాయ క్షేత్రాల వారు వలసలను ప్రోత్సహించారు. చట్టబద్ధం గా వచ్చిన వారితో పాటు అక్రమంగా వచ్చిన వారిని చూసీచూడనట్లు అధికార యంత్రాంగం వ్యవహరిం చింది. అయితే వీరంతా చెమటోడ్చడం వల్లనే అక్కడి ప్రగతిరథచక్రాలు కదులుతున్నాయి. ఆర్థిక వ్యవస్థలో వారి పాత్ర తక్కువేమీ కాదు. వ్యవసాయం, సేవారంగం, నిర్మాణ రంగాలలో వారు కీలక పాత్ర పోషిస్తు న్నారు. ఇలాంటి వారివల్ల లాభాలు పొందుతున్న వారు మాత్రంకిమ్మనడం లేదు. వీరు వెళ్లిపోతే ఆయా పనులు చేసేందుకు అమెరికాలో ఒక్కరంటే ఒక్కరుకూడా మిగలరు. కరోనా తరువాత ఆర్థిక వ్యవస్థ పెరుగుదలకు, ద్రవ్యోల్బణం తగ్గటానికి వలస కార్మికులు తోడ్పడ్డారని డాలస్ ఫెడరల్ రిజర్వుబ్యాంకు అధ్యయనం తెలిపింది. అమెరికాలో పుట్టి పెరిగిన వారు ఉద్యోగ విరమణ చేయటం, జననాల రేటు తగ్గిన కారణంగా 2019-21 మధ్య 20 లక్షల మంది కార్మికులు తగ్గినట్లు, రానున్న పది సంవత్సరాలలో వలస కార్మికులు లేకపోతే వివిధ రంగాలలో ముఖ్యంగా వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణలో ఈ పరిణామం తీవ్ర ప్రభావం చూపుతుందని హెచ్చరికలు వెలువడ్డాయి. రానున్న సంవత్సరాల్లో వంట, ఇంటి పనివారు, డ్రైవర్లు, ఆరోగ్య, వ్యక్తిగత సంరక్షణ వంటి పనులు చేసేందుకు డిమాండ్ పెరగనుందని చెబుతున్నారు.వలస వచ్చిన వారి కారణంగానే స్థానికులకు అందాల్సిన సౌకర్యాలకు కోత పడుతున్నదని కొందరు సర్వేలు, బడ్జెట్ల పేరుతో రెచ్చగొట్టేందుకు పూనుకున్నారు. వలస వచ్చిన వారి గృహ వసతి కోసం న్యూయార్క్ వంటి నగరాల్లో బడ్జెట్ కేటాయింపులు చేస్తూ ఇతరులకు కోత పెడుతున్నారని చిత్రిస్తున్నారు. నిజానికి పైన చెప్పుకున్నట్లుగా వలస వచ్చిన వారి నుంచి వచ్చే రాబడితో పోల్చుకున్నపుడు ఇవి పెద్ద మొత్తాలేమీ కాదు. వారు పని చేస్తున్న పరిశ్రమలు, వాణిజ్య, వ్యవసాయ రంగాల నుంచి వారి సంక్షేమానికి ప్రభుత్వం పన్నులు మరొక రూపంలో అదనంగా నిధులు సేకరించటాన్ని ఎవరూ తప్పుపట్టరు. కానీ వారికి నానాటికీ మరిన్ని రాయితీలు ఇస్తున్నారు తప్ప అదనపు రాబడికి పూనుకోవటం లేదు. తక్కువ వేతనాలకు పని చేసే నైపుణ్యం అంతగా అవసరం లేని కార్మికులు ఇప్పుడు అమెరికాకు అవసరమని తెలిసినప్పటికీ ట్రంప్ వారి మీద దాడి ప్రారంభించాడు. లా÷-ఏంజిల్స్ భగ్గుమనడానికి కారణం కూడా ఇదే. ఎప్పుడో ఏళ్ల క్రితం వచ్చి అమెరికానే తమదేశంగా స్థిరపడిపోయిన వారిపై దాడి చేయడం దారుణం కాక మరోటి కాదు. వారు లేకుంటే ఏ పనీ నడవదని ట్రంప్‌కు కూడా తెలుసు. అయితే మూర్ఖుల నిర్ణయాలకు ప్రజలు బలి కావాల్సి ఉంటుంద్న నిజానన్ని ట్రంప్ రుజువు చేస్తున్నారు.

# మరో ప్రాణానికి అమృతధార... రక్తదానం

**జూన్ 14 - ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం.**

రక్తదానం చేయడం పోయే ప్రాణానికి ఊపిరిని అందించడమే, ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి రక్తాన్ని అందించి ప్రాణాన్ని నిలపడమే రక్తదానం గొప్పతనం. ప్రతి ఏటా జూన్ 14న ప్రపంచ రక్త దాన దినోత్సవం నిర్వహిస్తారు. రక్త దానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేస్తూ, రక్తదాతలను స్ఫూర్తిగా తీసుకుకోవడమే ఈరోజు ప్రత్యేకత. కొందరు రక్తదానం చేయడం వల్ల తమకు ఎన్నో ఆరోగ్య సమస్యలు వస్తాయని అనుకుంటారు, కానీ రక్తదానం చేయడం వల్ల ఎదుటివారి ప్రాణాన్నిరక్షించడమే కాకుండా, తమకు సొంతంగా అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందుతారు. రక్తదానం చేయడం వల్ల రక్తంలో ఉన్న అదనపు ఇనుము స్థాయిలను తగ్గించుకోవచ్చు. రక్తంలో ఐరన్ శాతం పెరిగితే హిమోక్రోమాటోసిస్ వంటి సమస్యలు రాకుండా నివారించడమే కాకుండా గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వంటివి ప్రమాదాలనుంచి రక్షణ పొందవచ్చు. రక్తదానం చేయడం వల్ల రక్తపోటు కూడా అదుపులో ఉంటుంది. రక్తదానం చేయడానికి ముందే ఆ వ్యక్తి రక్తం ఇవ్వడానికి అర్హుడో, కాదో నిర్ణయిస్తారు. రక్తహీనత, అంటువ్యాధులు వంటివి ఉంటే వారి రక్తాన్ని తీసుకోరు. ఇలాంటి వ్యాధులతో బాధపడేవాళ్లు రక్తదానం ఇవ్వోదు, రక్తదానం ప్రాముఖ్యతను గుర్తించిన ప్రపంచ ఆరోగ్య సంస్థ, రెడ్ క్రాస్ సొసైటీ, ఇంటర్నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ బ్లడ్ డోనర్




ఆర్గనైజేషన్ వంటి సంస్థలు కలిసి 2004లో తొలిసారి ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని ప్రారంభించారు. . రక్తమార్పిడికి పరిశోధనలు చేసి విజయం సాధించి మానవాళి అవసరాలకు అనుగుణంగా రక్తాన్ని మార్చుకోవచ్చు అని చాటి చెప్పిన రక్తనిధి పితామహుడు, మార్గదర్శకుడు చార్లెస్ ఆర్. డ్రూ కథ. చార్లెస్ ఆర్. డ్రూ, ఇతను ఆఫ్రికన్ అమెరికన్ సర్జన్ మరియు పరిశోధకుడు.రక్తదానం చేయడంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ఈ రోజు అనేక కార్యక్రమాలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. ప్రతి వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చు. రక్తదానం అనేది ఒక వ్యక్తి చేసే అత్యంత నిస్వార్థమైన బాధ్యత ఎదుట వారి ప్రాణాలను కాపాడుతుంది. రక్త దానం చేయడం వల్ల పాత రక్తం బయటకు పోయి, కొత్త రక్త కణాల ఉత్పత్తిని ప్రేరేపిస్తుంది. ఆరోగ్యం పెంపొందే అవకాశం ఉంటుంది. ఇది మానసిక ఆరోగ్యంపై సానుకూల ప్రభావాలను చూపిస్తుంది. రక్తదానం చేస్తే శరీరం బలహీనపడుతుందని చాలా మంది అనుకుంటారు. అది కేవలం ఒక అపోహ. రక్తదానం చేయడం ఎలాంటి బలహీనత రాదు. రక్తదానం చేశాక ఎప్పటిలాగే తమ పనులు తాము చేసుకోవచ్చు. రక్తదానం చేసేటప్పుడు నొప్పి రావడం, ఇబ్బందులు కలగవు. కేవలం సూది గుచ్చినప్పుడు మాత్రమే కాస్త నొప్పిగా అనిపిస్తుంది, రక్తదానం చేయాలనుకునే వ్యక్తికి 18 ఏళ్ల నుంచి 55 ఏళ్లలోపు వయసు ఉండాలి. అలాగే యాభై కిలోల బరువు ఉండాలి. జీవిత కాలంలో ఎన్నిసార్లయినా రక్తదానం చేయవచ్చు. పురుషులు ప్రతి మూడు నెలలకోసారి, మహిళలు అయితే ఆరు నెలలకోసారి రక్తదానం చేయాలి. హిమోగ్లోబిన్ 12.5 గ్రాములు ఉన్న వారు మాత్రమే రక్తాన్ని దానం చేసే అర్హత పొందుతారు. రక్తదానం మరో ప్రాణానికి అమృతధారగా మారడమే కాదు, తమ ఆరోగ్యాన్ని కూడా సురక్షితం చేసుకుంటారు. ఆల్కహాలును ఎక్కువ మొత్తంలో సేవించేవారు రక్తదానం చేయకపోవడమే ఉత్తమమము, ఆల్కహాలు రక్తంలో కలిసిపోతుంది , ఎదుటివారికి ఆ రక్తం ఎక్కించడం వలన వారికి మరే ఇతర అనారోగ్య సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంటుంది. ఆరోగ్యంగా ఉన్నప్పుడే రక్తదానం చేయండి, యువతలో రక్తదానం పట్ల పూర్తి అవగాహనా వస్తే దురవ్యసనాలకు దూరంగా ఉంటారు, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ, ఇతరుల ఆరోగ్యాన్ని కాపాడినవాళ్లు అవుతారు, ఆరోగ్యంగా ఉన్నప్రతిఒక్కరూ మానవతా దృక్పధంతో స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి క్రమం తప్పకుండా రక్తదానం చేయడం కనీస బాధ్యతగా అలవర్చుకోవాలి. రక్తదాత సుఖీభవ.




-వై. సంజీవ కుమార్,
ఫౌండర్, ప్రెసిడెంట్,
స్కై ఫౌండేషన్ 9393613555

# అక్షర యానంలో ఒక ఉద్యమ ప్రతీక... నాగభైరవ కోటేశ్వరరావు

**జూన్ 14...నాగభైరవ కోటేశ్వరరావు వర్ధంతి**

తెలుగు సాహిత్యంలో సామాజిక స్పృహకు, ప్రజల ఆశయాలకు ప్రతినిధిగా నిలిచిన రచయితలలో నాగభైరవ కోటేశ్వరరావు (ఆగష్టు 15, 1931 - జూన్ 14, 2008) ఒక ముఖ్యమైన స్థానం ఆక్రమించారు. కవిగా, నాటక కారుడిగా, విమర్శకుడిగా, పరిశోధకునిగా, అనువాదకునిగా, సంపాదకుడిగా ఆయన చేసిన విస్తృతమైన కృషి తెలుగు సాహిత్యాన్ని మానవీయత, విమర్శనాత్మకత, చైతన్యంతో నింపి ఉంచింది. రెండు తరాల రచయితలకు ఆయన మార్గదర్శిగా నిలిచారు. 1931 ఆగస్టు 15న ప్రకాశం జిల్లా, రావినూతల గ్రామంలో ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నాగభైరవ, చిన్ననాటి నుంచే సాహిత్య పఠనంపై మక్కువతో పెరిగారు. ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో, అనంతరం ఆంధ్రా విశ్వవిద్యాలయంలో విద్యార్హతలు పొందారు. ఆచార్య గంటి జోగి సోమయాజి, ఖండవల్లి లక్ష్మీరంజనం వంటి మహోన్నతుల వద్ద విద్యనభ్యసించి, భిన్న సాహిత్య భావాల మధ్య బలమైన స్థితిగతిని ఏర్పరచు కున్నారు. 1953లో తెలుగు అధ్యాపకునిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి, విద్యార్థుల్లో పరిశీలనా శక్తిని, విమర్శాత్మక దృష్టిని పెంపొందించారు.ఁమారు నాలుగు దశాబ్దాల పాటు ఆయన సాగించిన సాహిత్య సేవ విస్తృతమైనది. కవిత్వం ద్వారా



వ్యక్తిగత భావాలకంటే సమాజం పట్ల బాధ్యతను, చుట్టుపక్కల జరుగుతున్న అన్యాయాల పట్ల స్పందనను ప్రతిబింబించారు. “నాగభైరవ ఖండికలు”, “నాగభైరవ గేయాలు” వంటి కవితా సంపుటులు ఆయన లోతైన భావనా వైశాల్యానికి నిదర్శనం. కవిత్వంలో మానవీయత, చారిత్రక అవగాహన, సామాజిక ప్రశ్నలు ఆయనకు కేంద్ర బిందువులు.విమర్శకుడిగా నాగభైరవ కోటేశ్వరరావు, సాహిత్యాన్ని సామాజిక నిర్మాణ ప్రక్రియగా చూశారు. ఆయన విమర్శ రచనలు భావనా లోతుతో పాటు శాస్త్రీయ నిర్మాణాన్ని కలిగి ఉంటాయి. “విమర్శలో నాగభైరవ”, “విమర్శ వ్యాసాలు” వంటి గ్రంథాలలో ఆయన శైలీ, దృష్టికోణాలు ప్రతిఫలిస్తాయి. కేవలం సాహిత్య నిర్వచనం కాకుండా, సమకాలీన సమస్యలతో రచనల అనుబంధాన్ని విశ్లేషించడం ఆయన ప్రత్యేకత.అంతేకాకుండా, తెలుగు సాహిత్య పరిశోధనలో కూడా ఆయన చేసిన కృషి ఎంతో విలువైనది. ప్రాచీన సాహిత్యపు మూలాలను వెలికితీసి, ఆధునిక కవుల రచనల ఆధారిత విశ్లేషణలు చేసి, పాఠకులకు చరిత్ర, ప్రక్రియల మధ్య సంబంధాన్ని వివరించారు. “తెలుగు సాహిత్య వికాసం”, “ప్రాచీన తెలుగు సాహిత్యం - ఒక పరిశీలన” వంటి గ్రంథాలు పరిశోధనా శాస్త్రంలో ఆయన స్థాయిని వెల్లడిస్తాయి.అనువాదం అనే క్షేత్రంలో కూడా నాగభైరవ విశేష కృషి చేశారు. ముఖ్యంగా ఆంగ్ల సాహిత్యంలోని విలువైన రచనలను తెలుగులోకి తీసుకువచ్చారు. ఆయన అనువాదాలు అచ్చమైన తెలుగులో, మూల భావనలతో సింధించబడి ఉంటాయి.నాటక రచయితగా ఆయన ‘గొడుగు’, ‘నిశ్శబ్ద ఉద్యమం’ వంటి నాటకాలు వ్రాశారు. ఇవి వ్యవస్థాపిత వ్యవసాయ విధానాలపై విమర్శను, దళితుల స్థితిగతులను సామర్థ్యంగా ప్రతినిధీకరించాయి. అలాగే, కథా రచయితగా ‘మూసిన కళ్ల వెలుగు’ వంటి రచనల ద్వారా పేదల జీవితాల్లోని కఠినతలు, శ్రమజీవుల ఆవేదనల్ని అక్షరాల రూపంలో ఆవిష్కరించారు.నాగభైరవ రచనా శైలిలో స్పష్టత, సామాజిక బాధ్యత, ఉద్యమ ధ్వని మిళితమై ఉంటాయి. ఆయన భాష ప్రజల భాష. పదబలంతో కాక, భావబలంతో ఆకట్టుకునే శైలి. ఆయన రచనల్లో శోభనా ప్రకృతి వర్ణనలు కాక, శ్రమజీవుల చెమట వాసన ఉంటుంది. జీవితాన్ని మానవత్వపు గళంగా చూడాలన్న తపన ఆయన ప్రతి వాక్యంలో ప్రతిబింబిస్తుంది.అందుకే ఆయనను కేవలం సాహితీవేత్తగా కాక, ఉద్యమకారుడిగా గుర్తించాలి. దళిత హక్కుల ఉద్యమం, విద్యార్థి ఉద్యమాలు, వామపక్ష భావజాలం %-% ఇవన్నీ ఆయన సాహిత్యాన్ని ప్రభావితం చేశాయి. రచనను మార్పు సాధనంగా వినియోగించిన కవి, పరిశోధకుడు, విమర్శకుడు ఆయన.ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ ప్రత్యేక సత్కారం, అభ్యుదయ రచయితల సంఘం ప్రజాసాహిత్య పురస్కారం వంటి గౌరవాలు ఆయనకు లభించాయి. అయితే నిజమైన గుర్తింపు, పాఠకుల అభిమానం, ఉద్యమ వేదికల గౌరవం ఆయనకు లభించిన గొప్ప పురస్కారాలు.1988లో నాగభైరవ కోటేశ్వరరావు అకాలంగా మృతిచెందారు. కానీ ఆయన రచనలు నేటికీ అందరి గుండెల్లో మారు మ్రోగుతున్నాయి. యువతలో సామాజిక స్పృహను రేకెత్తించేందుకు ఆయన సాహిత్యం మార్గదర్శకంగా నిలుస్తోంది. నాగభైరవ కోటేశ్వరరావు సాహిత్య వారసత్వం ఒక ఉద్యమ శిలా, ప్రజావాణి, అక్షర సత్యం.ఇందువల్లనే ఆయన్ని “ఉద్యమ ధర్మానికి అక్షర రూపం ఇచ్చిన రచయిత”గా అభివర్ణించవచ్చు.

-రామ కిష్టయ్య సంగన భట్ల జర్నలిస్ట్
కాలమిస్ట్ 9440595494

## తాత్వికత, మానవతా భావనల

# సమ్మేళనాలు బుచ్చిబాబు రచనలు

**జూన్ 14...బుచ్చిబాబు జయంతి**

తెలుగు సాహిత్యంలో ‘బుచ్చిబాబు’ అనే పేరు వినగానే, మనిషి అంతరంగాన్ని, మానసిక సంఘర్షణలను సూక్ష్మంగా విచిత్రంగా ఆవిష్కరించే రచయితగా ఒక ప్రత్యేక గుర్తింపు వెంటనే ఉట్టిపడుతుంది. బాహ్య ప్రపంచపు చిత్రణ కన్నా వ్యక్తి అంతర్మనస్సు, బాధలు, ఆత్మవేదన, ఆలోచనల ప్రవాహాన్ని తన రచనల్లో ఆవిష్కరించిన బుచ్చిబాబు, కాలానుగుణంగా మార్పులకు లోను కాని సాహిత్య సంపదను తెలుగు భాషకు అందించారు. ఆయన రచనలు తాత్వికతతో పాటు మానవతా భావనల సమ్మేళనంగా నిలుస్తాయి.బుచ్చిబాబు అసలు పేరు శివరాజు వెంకట సుబ్బారావు. ఆయన 1916 జూన్ 14న ఏలూరులో జన్మించారు. విద్యాభ్యాసం గుంటూరు, మద్రాస్, నాగపూర్‌లో సాగి, ఎం.ఏ. పూర్తి చేసి ఆంగ్లంలో పదునైన పరిజ్ఞానాన్ని పొందారు. కొంతకాలం ఉపాధ్యాయుడిగా పనిచేసిన ఆయన 1945 నుండి మరణించే వరకు ఆలిండియా రేడియోలో విధులు నిర్వహించారు. ఆంగ్లంలో ‘సంతోష్ కుమార్’ అనే కలం పేరు తోనూ, తెలుగులో ‘బుచ్చిబాబు’గా రచనలు చేశారు.బుచ్చిబాబు రచనా ప్రస్థానం విద్యార్థి దశలోనే మొదలైంది. ఆంగ్లంలో ‘జువెనిలియా’, ‘బ్రోకెన్ వయోలిన్’ వంటి కవితలతో పాటు, తెలుగులో ‘పశ్చాత్తాపం’ కథతో ప్రారంభమైన ఆయన సాహిత్య యాత్ర అనేక రూపాల్లో వికసించింది. ఆయన రచనలపై సోమర్‌సెట్ మామ్, ఓ.హెన్రీ ప్రభావం స్పష్టంగా కనిపించినా, తనదైన శైలితో, స్వయంగా అభివృద్ధి చెందిన రచయితగా గుర్తింపు పొందారు.బుచ్చిబాబు సుమారు 82 కథలు, 40 పైగా వ్యాసాలు, నాటికలు, నాటకాలు, ఒకే ఒక నవల, వచన కావ్యం, సాహిత్య పరామర్శ గ్రంథం, స్వీయ చరిత్ర మొదటి భాగం, పీఠికలు, పరిచయాలతో తన రచనా సామర్థ్యాన్ని విస్తరించారు.బుచ్చిబాబు రచనలలో మైలురాయి అయిన రచన “చివరకు మిగిలేది” అనే నవల. ఇందులోని దయానిధి అనే పాత్ర మానవ సంబంధాల్లోని సంక్లిష్టతలను, మానసిక వ్యధలను ప్రతిబింబిస్తుంది. తల్లి పాత్రపై వచ్చిన



నిందలు, కుటుంబ అనుబంధాల తూటాలు, వ్యక్తిత్వ విపరిణామం వంటి అంశాలను తాత్వికం గాను, భావోద్వేగపూరితం గానూ విశ్లేషించారు. ఈ నవల, వ్యక్తి అంతరంగ యాత్రగా సాగిపోతూ, మానసిక పరిశీలనకు ప్రతినిధిగా నిలుస్తుంది.‘అజ్ఞానం’ వచన కావ్యంగా వెలువడిన బుచ్చిబాబు తాత్విక రచన. ఇందులో జ్ఞానం, అజ్ఞానం మధ్య పరస్పర సంబంధాన్ని ప్రశ్నిస్తూ, మానవ లోపాలను, ఆశయాలను రచయిత బహిర్గతం చేస్తాడు.బుచ్చిబాబు కథల సంపుటాలు ‘మేడమెట్లు’, ‘బుచ్చిబాబు కథలు’ మొదటి, రెండవ భాగాలు రూపంలో ప్రచురించ బడ్డాయి. ‘నన్ను గురించి కథ వ్రాయవూ?’, ‘అరకులోయలో కూలిన శిఖరం’, ‘ముగింపు మీకు తెలుసు’ వంటి కథల్లో ఆయన లోతైన మానవ అర్థవంతతను, మానసిక సంఘర్షణలను ఆకళింపు చేస్తారు. సాధారణ సంఘటనలనే అసాధారణమైన మనోభావాల చిత్రణగా మలచడంలో ఆయన నైపుణ్యం చూపారు.నాటక రచన లోనూ బుచ్చిబాబు ప్రత్యేక స్థానం సంపాదించారు. ‘ఆద్యంతాలు మధ్య రాధ’, ‘ఉత్తమ ఇల్లాలు’, ‘ఒకే నిద్ర %-% ఎన్ని కలలు’ వంటి నాటకాలు సామాజిక సంబంధాల్లోని సున్నితత్వాన్ని, భావోద్వేగాల సంఘర్షణను ప్రతిబింబించాయి. నాటికల రూపంలో వచ్చిన ‘శిష్యరక్షిత’, ‘ఒమర్ ఖయ్యాం’ వంటి రచనలు వచన ప్రాముఖ్యతను సూచిస్తాయి.‘షేక్స్పియర్ సాహిత్య పరామర్శ’ వంటి గ్రంథం ద్వారా బుచ్చిబాబు సాహిత్య విమర్శకుడి గానూ గొప్ప చైతన్యాన్ని ప్రదర్శించారు. ఆయన ఆత్మ కథాత్మక రచన ‘నా అంతరంగ కథనం’లో తన బాల్యానుభవాలను పంచుకోగా, ‘నన్ను మార్చిన పుస్తకం’ వంటి వ్యాసంలో వ్యక్తిత్వాన్ని ప్రభావితం చేసిన రచనల్ని గుర్తుచేశారు.బుచ్చిబాబు రచనా శైలి విశిష్టమైనది. పదజాలంలో ఆర్భాటం లేకుండా, అంతర్ముఖత కలిగిన భాషను ఉపయోగించడంతో పాటు, పాత్రల మానసిక స్థితిగతుల్ని ఆవిష్కరించడంలో అసాధారణ ప్రతిభ కనబరిచారు. బాహ్య సంఘటనలను కథాంశంగా తీసుకొని, వాటి వెనుక దాగి ఉన్న మానవ భావజాలాన్ని ఆయన వెలికి తీశారు. తాత్వికత, మానవ సంబంధాల విశ్లేషణ, వ్యక్తి మనోభావాల సూక్ష్మ చిత్రణలో ఆయన రచనలు అగ్రగామిగా నిలుస్తాయి.బుచ్చిబాబు రచనలు వ్యక్తిగత అనుభవాలనే గాక, సమాజాన్ని దాని ప్రక్కనుండి గమనించి ప్రతిబింబించే ప్రయత్నంగా కూడా నిలుస్తాయి. మానసిక సంఘర్షణకు మౌలిక గమనాన్ని ఇవ్వడం ద్వారా, ఆయన రచనలు ఆత్మన్వేషణకు మార్గదర్శిగా మారాయి.1967 సెప్టెంబరు 20న బుచ్చిబాబు హృద్రోగంతో మరణించారు. కానీ ఆయన రచనలు, ఆలోచనలు, తాత్విక విశ్లేషణలు సమకాలీనతను అధిగమించి, శాశ్వత రూపంలో నిలిచి పోయాయి. ఒకే నవలతో తెలుగు నవలా సాహిత్యంలో అపూర్వ స్థానం పొందిన బుచ్చిబాబు, తక్కువ రచనలు చేసినా, నాణ్యతతో ఆ స్థాయిని చాటుకున్నారు.తెలుగు సాహిత్యంలో బుచ్చిబాబు ఒక మనో విశ్లేషకుడిగా, జీవితాన్ని లోతుగా పరికించే తాత్వికుడిగా, మానవతా భావనలకు ప్రతినిధిగా నిలిచారు. ఆయన రచనలు కాలానుగుణ మార్పులపై ప్రభావం చూపగలిగిన అర్థవంతమైన సాహిత్యంగా పాఠక హృదయాల్లో చిరస్థాయిగా నిలుస్తున్నాయి.

-రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494

# ప్రతి కదలికకు కీళ్లే కీలకం

మన ప్రతి కదలికకూ కీలే.. కీలకం! జాయింట్లు మృదువుగా, సజావుగా, సున్నితంగా కదులు తుంటేనే... మన జీవితం హాయిగా, సుఖంగా సాగుతుంటుంది. అది వేళ్ల, మణికట్టు, భుజం, చివరికి పాదాల, వేళ్ల ఏ జాయింట్లు అయినా కావచ్చు.. మోకాలి కీళ్లు కావచ్చు. ఏ కదలికకైనా ఈ కీళ్లే కీలకం. మరి మన శరీరంలో ఈ కీళ్లు ఉగ్రరూపం దాలిస్తే కాలు, చేయి మెదపాలంటే కష్టం. మారు తున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు అనేక రకాల అనారోగ్య సమస్యలకు దారి తీస్తుంటాయి. అందులో ఆర్థరైటిస్ కూడా ఒకటి. ఇది గ్రీకు పదాలైన “ఆర్థో” నుండి ఉద్భవించింది, అంటే“ఉమ్మడి”, మరియు “ఐటిస్”, అంటే “మంట”. మానవ ఆర్థరైటిస్ యొక్క మొట్ట మొదటి జాడలు క్రీ.పూ 4500 నాటివి. ప్రారంభ నివేది కలలో, ఆర్థరైటిస్‌ను చరిత్ర పూర్వ ప్రజల అత్యంత సాధారణ వ్యాధిగా సూచిస్తారు. కీళ్ల అరుగుదలనే ఆర్థరైటిస్ అంటాం. కీళ్ల నొప్పులు అధికంగా తుంటి, మోకాలులో వస్తుంటాయి. చేతి, మోచేతిలోనూ కీళ్ల నొప్పులు రావచ్చు. శరీరంలో మోకాలే పెద్ద కీలు. శరీర బరువును సగానికిపైగా మోకాలే మోస్తుంటుంది. వయసు పెరుగుతున్న కొద్దీ కీళ్లలో ఉండే కీలకమైన మృదులాస్థి అనే పదార్థం కరిగిపోతుంది. అది నిరంతరం కరుగుతూ మళ్లీ ఏర్పడు తుండటం దాని ప్రత్యేకత. అయితే 40%-%45 ఏళ్ల మధ్య మృదులాస్థి పున రుత్పత్తి తగ్గడం మొదల వుతుంది. దీంతో కీళ్లవాపు, నొప్పి, నడవలేక పోవడం వంటివి వస్తాయి. ఈ విధంగా జరగడాన్నే కీళ్ల నొప్పి లేదా ఆర్థరైటిస్ అంటారు. కీళ్లనొప్పికి జన్యు పరమైన కారణాలూ ఉంటాయి. ప్రధానంగా వయసు, జన్యు పరమైన కారణాలతోనే ఆర్థరైటిస్ వస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్, ఎంకైలోడింగ్ ఆర్థరైటిస్ అనే 2 రకాలున్నాయి. సాధారణ ఆర్థరైటిస్‌కు ఈ రెండూ భిన్నం. ఈ రెండింటిలో ఉపశాఖలుగా మరో 15 ఆర్థరైటిస్‌లు ఉన్నాయి. ఒకసారి తగులుకుంటే వదిలి పెట్టవు. పూర్తిగా నిర్మూలించలేం. స్టెరాయిడ్స్ తదితర మందులు వాడటం వల్ల వీటిని నియంత్రించ వచ్చు. ఇక సోరియాసిస్ కూడా ఆర్థరైటిస్‌కు దారితీస్తుంది. రీటస్ డిసీజ్ అంటే కంటి చూపు మంద గించడం ద్వారా కీళ్ల నొప్పులు వచ్చే అవకాశ ముంది. ఇలాంటి జబ్బులు వస్తే 20%-%30 ఏళ్లకే ఆపరేషన్లు చేయాల్సి ఉంటుంది. గతంలో 50%-%60 ఏళ్లలో కనిపించే ఆర్థరైటిస్‌ను ఇప్పుడు 35%-%40 ఏళ్లలోనే చూస్తున్నాం. దీన్ని ముందుగా గుర్తించి నియంత్రణ చర్యలు తీసుకోక పోతే మున్ముందు నడవలేని, కదల్లేని పరిస్థితులు రావొచ్చని వైద్యులు హెచ్చరి స్తున్నారు.



కింద కూర్చోవడం వల్ల, సాధారణ మరుగుదొడ్లు వాడినా మోకాలి నొప్పులు వస్తాయి. ఈ కీళ్లకు వచ్చే అతి పెద్ద సమస్య ఆర్థ్రైటిస్! అంటే కీలు లోపలంతా వాచి పోయి కదపాలంటేనే తీవ్రమైన నొప్పి, బాధతో జాయింటులో అరిగి పోవడం వల్ల రావచ్చు. దాన్ని “ఆస్టియో ఆర్థ్రైటిస్” అంటారు. ఇప్పుడు ఎక్కువ మంది అనుభవిస్తున్న మోకాళ్ల నొప్పుల బాధ ఇదే. ఇక ఒంట్లో ఏద్కెనా ఇన్ఫెక్షన్ తలెత్తి అది కీలుకు చేరటం వల్ల కీళ్లనొప్పి రావచ్చు. దీన్ని “ఇన్ఫెక్టివ్ ఆర్థ్రైటిస్’ అంటారు. సొరియాసిస్ వంటి చర్మ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపు, నొప్పి పలకరించవచ్చు. దాన్ని “సొరియాటిక్ ఆర్థ్రైటిస్” అంటారు. అలాగే మూత్రనాళ ఇన్ఫెక్షన్లు, నీళ్ల విరేచనాల వంటి ఇన్ఫెక్షన్ల తర్వాత కూడా కీళ్ల వాపు రావచ్చు. దాన్ని “రియాక్టివ్ ఆర్థ్రైటిస్” అంటారు. చికున్‌గన్యా వంటి వైరల్ వ్యాధుల్లో కూడా కీళ్ల వాపులు రావచ్చు, వీటిని “వైరల్ రియాక్టివ్ ఆర్థ్రైటిస్” అంటారు. ఇలా కీళ్ల వాపుల్లో ఎన్నో రకాలు న్నాయి. అయితే ఇవన్నీ కూడా ఏదో ఒక ప్రత్యేకమైన, స్పష్టమైన కారణంతో వచ్చే కీళ్ల నొప్పులు! వీటికి భిన్నంగా... స్పష్టమైన కారణమేదీ తెలియ కుండానే ఆరంభమయ్యే అతి పెద్ద సమస్య... రుమటాయిడ్ ఆర్థ్రైటిస్! కీళ్లవాతం!! వేళ్లు, మణికట్టు వంటి చిన్న జాయింట్లను ఎక్కువగా పట్టి పీడించే ఈ కీళ్లవాతం.. దీర్ఘకాలం ఉండిపోయే సమస్య! దీన్ని నిర్లక్ష్యం చేస్తే శరీరంలో గుండె, ఊపిరితిత్తులు, కళ్ల వంటి ఇతరత్రా అవయవాలూ ప్రభావితమై పరిస్థితి మరింత విషమిస్తుంది. అదృష్టవశాత్తూ- దీన్ని పూర్తి నియంత్రణలోకి తీసుకు వచ్చే విధానాలు అందుబాటులో ఉన్నాయి. మన శరీరంలో ఒక అద్భుతమైన రక్షణ వ్యవస్థ ఉంది. అదే ‘రోగ నిరోధక వ్యవస్థ’. రేయిం బవళ్లు ఈ బాధ్యతలను ఇది అద్భుతంగా నిర్వర్తిస్తుంటుంది. కానీ.. ఒక్కోసారి ఇది ఏకంగా మన శరీర భాగాల మీదే దాడి చేసేస్తుంది. ఫలితమే రకరకాల ‘ఆటో ఇమ్యూన్’ సమస్యలు. కీళ్లవాతం.. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ కూడా ఇలా తలెత్తే సమస్యే! ఇది మన కీళ్లలో ఎముకల మధ్య ఉండే మృదువైన ‘సైనోవియం’ పొరను చూసి, దానిపై దాడి చేసి దెబ్బతీయటం ఆరంభిస్తుంది. దీంతో కీళ్లు ఎర్రగా వాచిపోవటం, నొప్పుల వంటి బాధలన్నీ ఆరంభ మవుతాయి. సాధారణంగా ఇతరత్రా కీళ్ల నొప్పులెక్కైతే శరీరంలోని ఏదో ఒకవైపు కీలుకు మాత్రమే వస్తాయి. కానీ రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌లో- ఒకేసారి రెండు వైపులా వాపు కనిపిస్తుంది. అంటే ఉదాహరణకు కుడి చేతి వేలి కీళ్లు వాస్తే, ఎడమ చేతి వేలి కీళ్లు కూడా వాస్తుంటాయి. కుడి మణికట్టు కీలు వాస్తే, ఎడమ మణికట్టు కీలూ వాస్తుంది. అలాగే ఈ వాపు ఏకకాలంలో శరీరంలోని చాలా కీళ్లకూ రావచ్చు. కీళ్లవాతం ఏ వయసు వారికైనా రావచ్చుగానీ సాధారణంగా పెద్దవారి లోనే.. అదీ 30-60 ఏళ్ల మధ్య వయసు వారిలో ఎక్కువగా కనిపిస్తుంటుంది. ముఖ్యంగా- ఇది మహిళల్లో ఎక్కువ. కీళ్లవాతం సాధారణంగా శరీరంలోని చిన్న కీళ్లతో మొదలవు తుంది. అంటే చేతివేళ్లు, మణికట్టు, కాలివేళ్ల వంటి వాటితో ఆరంభమై క్రమేపీ మోకాలు, తుంటి వంటి పెద్ద జాయింట్లకూ రావచ్చు. వాపు, నొప్పి వంటివన్నీ చిన్న జాయింట్లతో ఆరంభం కావటం దీని ప్రత్యేక లక్షణం. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్ బాధితుల్లో చాలా కొద్దిమందికి మాత్రమే కీళ్ల మార్పిడి అవసరం అవుతుంది. కీళ్లవాతం కొంతకాలం పెరుగుతూ తగ్గుతూ ఉండటం దీని మరో ప్రత్యేకత. కీళ్లవాతం వచ్చిన తొలిదశలో కీళ్ల మీది పైపొర మాత్రమే దెబ్బతింటుంది. వ్యాధి ముదురుతున్న కొద్దీ క్రమేపీ అది కీళ్లను, లోపలి ఎముకలను కొరికేస్తుంది. ఇంకా తీవ్రమైతే కీళ్ల మధ్య ఖాళీ తగ్గిపోతుంది. దీంతో ఎముకల రాపిడి కారణంగా నొప్పి వస్తుంది. కొన్నాళ్లకు కీళ్లు మొత్తం దెబ్బతింటాయి. రుమటాయిడ్ ఆర్థ్రైటిస్‌ను నియంత్రించు కోకపోతే - గుండె జబ్బులు, పక్షవాతం వంటివి పదేళ్ల ముందుగానే వచ్చే ప్రమాదం ఉంది. కళ్లు పొడిబారటం, లాలాజలం తగ్గిపోవటంతో పాటు గుండె చుట్టూ, వూపిరితిత్తుల చుట్టూ నీరు చేరటం వంటి ఇబ్బందులూ ఎదురవ్వచ్చు.

- రామ కిష్టయ్య సంగన భట్ల
9440595494

# యోగ సాధనతో శారీరకంగా మరింత శక్తివంతం

- పరిశ్రమల్లో "వర్క్ బిఫోర్ యోగ" అమలు చేయండి
- యోగ సాధన ప్రయోజనాలను అందరికీ తెలియజేద్దాం
- మహిళా పారిశ్రామికవేత్తల యోగ సాధన అభినందనీయం
- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ





**విజయవాడ, జూన్13(నినాదం న్యూస్):** పరిశ్రమలలో పనిచేస్తున్న కార్మికులకు యోగ సాధన ద్వారా శారీరకంగా మరింత శక్తి లభిస్తుందని పరిశ్రమలలో పనికి ముందు కొంత సమయం యోగాసనాలకు కేటాయించేలా పారిశ్రామికవేత్తలు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ అన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా శుక్రవారం బీఆర్‌టీఎస్ యోగా స్ట్రీట్‌లో మహిళా పరిశ్రమికవేత్తలతో కలిసి జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ యోగాసనాలలో పాల్గొన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతీయ వారసత్వ సంపద అయిన యోగాసనాల సాధనను నేడు ప్రపంచమంతా అనుసరించడం మన దేశానికి గర్వకారణమన్నారు. యోగా సాధన ద్వారా శరీరానికి మరింత శక్తి చేకూరుతుందన్నారు. యోగాంధ్ర మాసోత్సవంలో భాగంగా గత 24 రోజులుగా వివిధ వర్గాల వారిని భాగస్వాములను చేసి వారి ద్వారా ప్రజలను చైతన్యవంతులు చేసేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ మండలాలు పట్టణాలలో శిక్షకులతో యోగాసనాలను సాధన చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు.పరిశ్రమలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు ప్రతి రోజు కనీస సమయాన్ని యోగ సాధనకు కేటాయించేలా పారిశ్రామికవేత్తలు చర్యలు తీసుకుని, యోగాను ప్రోత్సహించేందుకు ముందుకు రావాలన్నారు. రుగ్మతల నుంచి రక్షణ పొందేందుకు యోగాసనాలను ఆచరించడం ఉత్తమ మార్గంగా కార్మికులు ఎంచుకోవాల్సిన అవసరముందన్నారు.మనసును లగ్నం చేసి యోగా శిక్షకుల సూచన మేరకు ఆసనాలను ఆచరించడం ద్వారా మనసును, శరీరాన్ని ఆధీనంలో ఉంచుకొని దృఢత్వం పొందేందుకు కార్మిక సోదరసోదరీమణులు కృషిచేయాలన్నారు. ప్రతిఒక్కరూ దిన చర్యలలో యోగా సాధన భాగంగా చేసుకోవాలన్నారు. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో మానసిక ఒత్తిడితో పాటు శరీరక శ్రమ ఆధికమై అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నామన్నారు. రోజువారి జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని యోగా సాధన ద్వారా అధిగమించవచ్చునని.. ఇది పరిశోధనల్లో తేలిందని యోగా సాధన శరీరానికి నూతన శక్తిని ఇస్తుందన్నారు. రుగ్మతుల నుండి రక్షణ పొంది ఆరోగ్యకరమైన జీవితాన్ని సొంతం చేసుకునేందుకు యోగాసనాల సాధనే ప్రధానమన్నారు. భారతదేశ వారసత్వ, సాంస్కృతిక సంపద అయిన యోగాను నేడు ప్రపంచంలోని అనేక దేశాలు అనుసరిస్తున్నాయన్నారు. జూన్ 21 నాటికి ఎన్‌టీఆర్ జిల్లాలో దాదాపు 10 లక్షల మందికి యోగాసనాలు నేర్పించేందుకు జిల్లా యంత్రాంగం 5 వేల మంది శిక్షకులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ప్రతి గ్రామం, మండలం, పట్టణం, నగరాల్లో వైభవంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే వేదికలు సిద్ధంచేసినట్లు వివరించారు. నిత్యం శారీరక శ్రమతో సతమతమయ్యే కార్మికులకు యోగాసనాలు దివ్య ఔషధం వంటివని, ఆసనాలను ఆచరించి నూతనోత్సాహం పొందడం ద్వారా మరింత సమర్థవంతంగా పనిచేసే అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ఆఫ్ లేడీ ఎంటర్‌ప్రన్యూర్స్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఎలిప్) కార్యదర్శి కె. కనకదుర్గా, ఫెడరేషన్ అఫ్ ఇండస్ట్రీస్ అసోసియేషన్ అధ్యక్షులు వి. మురళికృష్ణ, దళిత్ ఇడియన్ ఇండస్ట్రీస్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ జిల్లా కో–ఆర్డినేటర్ రాజామణి, జెఆర్‌డి టాటా అసోసియేషన్ ఛైర్మన్ వినోద్, ఇండస్ట్రీస్ జిఎం బి. సాంబయ్య, ఏపి ఎస్ఐసి జోనల్ మేనేజర్ బాబ్జి, డిఆర్‌డిఏ పిడి నాంచారయ్య, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాసరావు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, జిల్లా ఆయుష్ యోగాంధ్ర నోడల్ అధికారి డా. వి.రాణి, ఆయుష్ అధికారి డా. రామత్లేహి, ఎన్‌టిఆర్ వైద్య సేవా ట్రస్ట్ జిల్లా కో–ఆర్డినేటర్ డా. జె.సుమన్, డా. రత్నప్రియదర్శిని, యోగా శిక్షకులు సత్యనారాయణ ఎన్ఎస్ఎస్ కో–ఆర్డినేటర్ యుగేందర్ పాల్గొన్నారు.

## ఇక్రిశాట్ స్కూల్‌ను సందర్శించిన పవన్

- మార్క్ శంకర్ అడ్మిషన్ కోసమేనని సమాచారం



**పటాన్‌చెరు, జూన్13(నినాదం న్యూస్):** ఏపి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ హైదరాబాద్ శివారు సంగారెడ్డి జిల్లాలోని పటాన్ చెరు వెళ్లారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన ఇక్రిశాట్‌లోని ఇంటర్నేషనల్ స్కూల్ ఆఫ్ హైదరాబాద్‌ను సందర్శించారు. ఒక తండ్రిగా తన విధి నిర్వహణ కోసం డిప్యూటీ– సిఎం సెలవు తీసుకున్నారని, కుమారుని అడ్మిషన్ కోసం ఆయన అక్కడికి వెళ్లారని సమాచారం. అడ్మిషన్‌కు సంబంధించి వివరాలను సేకరించారని, పాఠశాలలో సౌకర్యాలను కూడా తనిఖీ చేసినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక వార్త వెలువడలేదు. ఇటీవల సింగపూర్‌లో మార్క్ శంకర్ చదువుతున్న పాఠశాలలో అగ్ని ప్రమాదం జరిగిన సంగతి తెలిసిందే. మార్క్ శంకర్‌ను తీసుకువచ్చేందుకు చిరంజీవి, ఆయన భార్య సురేఖలతో కలిసి డిప్యూటీ– సిఎం పవన్ కళ్యాణ్ సింగపూర్ వెళ్లారు. మార్క్ శంకర్‌ను ఇక్కడికి తీసుకుని వచ్చేందుకు నిర్ణయించి ఇక్రిశాట్ ఐఎస్‌హెచ్‌ను సందర్శించి.. అక్కడి టీచర్లతో మాట్లాడారు. కుమారుడు మార్క్ శంకర్ పవనోవిచ్‌ను ఇక్రిశాట్‌లో చేర్పించేందుకే పవన్ అక్కడకు వెళ్లినట్లు తెలుస్తోంది. సింగపూర్‌లోని స్కూల్‌లో జరిగిన ప్రమాదంలో పవన్, అన్నా లెజినోవా కుమారుడు మార్క్ శంకర్ గాయపడ్డారు. ఈ ఘటనలో మార్క్ కాళ్లు, చేతులకు గాయాలయ్యాయి. అంతేకాకుండా ఊపిరితిత్తుల్లోకి పొగ వెళ్లడంతో ఇబ్బందిపడ్డాడు. ప్రమాదం జరిగిన వెంటనే మార్క్ శంకర్‌ను ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేశారు. కుమారిడికి ప్రమాదం జరిగిన సమయంలో పవన్ కళ్యాణ్ అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు పర్యటనలో ఉన్నారు. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే డిప్యూటీ– సీఎం హుటాహుటిన సింగపూర్‌కు వెళ్లారు. అక్కడ చికిత్స తరువాత మార్క్ శంకర్‌ను ఇండియాకు తీసుకుని వచ్చేశారు. అనంతరం ఇక్కడ కూడా కొద్దిరోజుల పాటు– చిన్నారికి చికిత్స చేయించారు. ఇప్పుడు మార్క్ శంకర్ పూర్తిగా కోలుకున్నారు. ఈ ఘటన తర్వాత కుమారుడు మార్క్ శంకర్‌ను ఇండియాలోనే చదవించాలని పవన్ నిర్ణయించినట్లు సమాచారం. అందులో భాగంగానే పటాన్‌చెరులోని ఇక్రిశాట్‌లో మార్క్‌ను చేర్పించేందుకే అడ్మిషన్ కోసం పవన్ అక్కడకు వెళ్లినట్లు తెలుస్తోంది.

## తల్లికి వందనంపై దుష్ప్రచారాలు

- అసత్య ఆరోపణలపై క్షమాపణలు చెప్పాలి
- వైకాపా నేతలకు మంత్రి లోకేశ్ హెచ్చరిక



**విజయవాడ, జూన్13(నినాదం న్యూస్):** తల్లికి వందనంలో రూ. 13వేలు ఇచ్చి రూ. 2వేలు తన ఖాతాల్లో పడ్డాయన్న వైకాపా నేతల ఆరోపణలపై మంతరి లోకేశ్ ఘాటుగా స్పందించారు. వీటిపై తీవ్ర పరిణామాలు తప్పవని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. రూ. 2వేలు నా ఖాతాలో పడినట్టు రుజువు చేయాలి, లేకుంటే క్షమాపణ చెప్పి.. ప్రకటన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. అలా చేయకుంటే వారిపై చట్టప్రకారం ముందుకెళ్తానని తేల్చి చెప్పారు. అసత్య ఆరోపణలని గతంలో మాదిరి ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. నిరాధార ఆరోపణలు చేసేవారు మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.వైకాపా హయాంలో విద్యాశాఖను నాశనం చేశారు. గతంలో విద్యాశాఖ మంత్రి ఏం చేశారో మాకు తెలియదు. ప్రభుత్వ బడుల్లో ఎంతమంది చదువుతున్నారో తెలుసుకునేందుకు వందరోజులు పట్టిందని మంత్రి లోకేశ్ అన్నారు.రాష్ట్రంలోని 80శాతం మంది పాఠశాల విద్యార్థులకు కిట్‌లు అందించామని లోకేశ్ తెలిపారు. స్కూళ్లు తెరిచిన మొదటి రోజే విద్యార్థులకు అందించాం. మిగిలిన 20శాతం మందికి ఈనెల 20వ తేదీ లోపు అందిస్తాం. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తాం. కొందరి ఖాతాలు యాక్టివ్ లేక నిధులు తిరిగి వచ్చాయి. ఆయా ఖాతాలు యాక్టివ్ చేసుకోవాలని తల్లులను కోరుతున్నాం. ఖాతాలు యాక్టివ్ అయ్యాక తల్లికి వందనం నగదు వేస్తాం. మధ్యాహ్న భోజనంలో సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించాం. 9,600 పాఠశాలల్లో వన్ క్లాస్– వన్ టీచర్ మోడల్ తీసుకొచ్చాం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ అంటే ఏంటో ఏడాదిలో చూపిస్తాం. ప్రభుత్వ పాఠశాలలు అన్నింటికీ ఉచిత కరెంట్ ఇస్తున్నాం. సోమవారం నాటికి ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి చేస్తాం. మెగా డీఎస్సీ నియామక ప్రక్రియ జరుగుతోంది. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రభుత్వ బడుల్లో నాణ్యత పెంచాలనేదే మా లక్ష్యం అన్నారు. అంగన్వాడీ పిల్లలకు తల్లికి వందనం వర్తించదు.

## తప్పులు కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే యత్నం

- నకిలీ పట్టాలతో పేదలను మోసం చేసిన పేర్నినాని
- దొంగపట్టాలపై విచారణతో వణికి పోతున్నాడు
- అరెస్ట్ భయంతో పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న నాని
- మండిపడ్డ మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్టణం, జూన్13(నినాదం న్యూస్):** చేసిన తప్పులను కప్పిపుచ్చుకునేందుకు బురదజల్లే కార్యక్రమాలకు మాజీమంత్రి పేర్ని నాని పాల్పడుతున్నాడని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. ఎన్నికల్లో తన కొడుకుని గెలిపిచుకోవడం కోసం పడరానిపాట్లు పడి, చేయరాని తప్పులు చేశారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి పేర్ని నాని నకిలీ పట్టాల వ్యవహారంపై మంత్రి కొల్లు రవీంద్ర షాకింగ్ కామెంట్స్ చేశారు. పేర్ని నానికి మతిభ్రమించిందని ఆరోపించారు. అరెస్ట్ భయంతో పిచ్చి పిచ్చిగా మాట్లాడుతున్నారని విమర్శించారు. ఇలాంటి నేతలను ఎందరినో చరిత్రలో చూశామని.. అవాకులు చవాకులు పేలిన చాలమంది నేతలు కాలగర్భంలో కలిసిపోయారని ఆక్షేపించారు. దొంగ పట్టాలు సృష్టించి అమాయక పేద ప్రజలకు పంచి పెట్టి మోసం చేశారని మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు. ఆనాడు తహసీల్దార్ కార్యాలయంలో అర్ధరాత్రి పూట దొంగ పట్టాలు తయారు చేయడాన్ని తాము రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నామని అన్నారు. స్ట్రేట్ ఫీల్డ్ పేరుతో పట్టాలు ఇచ్చి పేదలను మోసం చేశారని మండిపడ్డారు. నాడు పేర్ని నాని ఇచ్చిన దొంగ పట్టాలపై విచారణ జరుగుతుంటే గజ గజ వణికిపోతున్నాడని సెటైర్లు గుప్పించారు. తండ్రీ కొడుకులు ఇద్దరూ పారిపోయి హైకోర్టుకు వెళ్లి ముందస్తు బెయిల్ పిటీషన్లు వేశారని మంత్రి కొల్లు రవీంద్ర చెప్పారు. ఎన్నికల కోడ్ వచ్చే వరకు తహసీల్దార్‌గా సునీల్ ఉన్నారని చెబుతున్నావ్.. ఎక్కడ ఉన్నారో చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర సవాల్ విసిరారు. కోడ్ వచ్చిన సమయంలో సునీల్ అనపర్తిలో ఉన్నారని గుర్తుచేశారు. పేర్ని నానికి ఆయన భార్య మీద అంత ప్రేమ ఉంటే పేదల బియ్యం బొక్కేవారా అని ప్రశ్నల వర్షం కురిపించారు. పేర్ని నాని గోడౌన్ నుంచి కాకినాడ పోర్టుకు వెళ్లిన ప్రతి లారీ సీసీ ఫుటేజ్ టోల్ గేట్ల దగ్గర సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయని తెలిపారు. న్యాయాధికారి ఆదేశాలతోనే పేర్ని నాని భార్యను విచారించారని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. ప్రెస్‌మీట్‌లు పెట్టి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్న పేర్ని నానిని చూసి రాష్ట్ర ప్రజలంతా ఒక బఫూన్‌లా చూస్తున్నారు. నీలాంటి వాళ్లు రాజకీయాల్లో అనర్హులు.. నీపై అనర్హత వేటు– వేయాలి. గతంలో 6400 టిడ్కో ఇళ్లు కడితే పేదలు ఇవ్వడానికి మీకెందుకు మనసు రాలేదు.. ఇళ్ల స్థలాల పేరుతో భూములు కొని కమిషన్లకు పాల్పడ్డాడు. గ్రామాల్లో స్మశానాలను సైతం కాజేశారు. మెడికల్ కాలేజ్ భూముల కొనుగోళ్లలో అవినీతి జరిగిందని కాగ్ మొట్టికాయలు వేయడం నిజం కాదా..? గిలకలదిండిలో సీఆర్జెడ్ భూములిస్తే పట్టాలు రావని ఆ నాడు మేము పోరాడం. కలెక్టర్‌ని నకిలీ పట్టాల విషయంలో కోర్టు మెట్లు– ఎక్కే పరిస్థితి తీసుకొచ్చావ్.. ఆ నాడు నేను పోరాట ఫలితంగానే నువ్వు అక్కడి పేదలకు భూములు కొని ఇచ్చారు.. ఆ భూముల కొనుగోళ్లలోనూ కమిషన్లు కొట్టు–కున్నారు. బందరుకోటలో గతంలో నువ్వు ఇచ్చిన దేవనబోయిన రాము భూములకు ఇప్పటికీ పట్టాలు రాని పరిస్థితి.. బందరు పోర్టును నేనే కట్టా.. నేనే కట్టా అంటున్నావ్..నాడు మేం చేసిన ఉద్యమ ఫలితమే బందర్ పోర్టు. 2006లో బందర్ పోర్టును రాజశేఖరరెడ్డి గోగులేరుకు తరలిస్తే నాకు అభ్యంతరం లేదని సంతకం పెట్టిన వ్యక్తివి నువ్వు.. ఆ తర్వాత మేం చేసిన ప్రజా ఉద్యమానికి దిగి వచ్చి మా అమ్మ మీద ఒట్టు–.. పెదపట్నంలోనే పోర్టు అన్న వ్యక్తివి కూడా నువ్వే.. 2014 ఎన్నికల్లో పోర్టు పనులు ప్రారంభించకపోతే కోనేరుసెంటర్‌లో మోకాళ్లపై నిలబడి ముక్కును నేలకు రాసి రాజకీయ సన్యాసం తీసుకుంటానన్న వ్యక్తి నువ్వు కాదా' అని మంత్రి కొల్లు రవీంద్ర ప్రశ్నల వర్షం కురిపించారు. గత టీడీపీ ప్రభుత్వం 2014లో వచ్చిన తర్వాత ల్యాండ్ పూలింగ్, ల్యాండ్ పర్చేజింగ్, భూసేకరణ పాలసీల కింద భూములు సేకరించాం. భూముల సేకరణలో అనేక ఇబ్బందులు పెట్టావ్. రెండుసార్లు జగన్‌ని తీసుకొచ్చి భూములు ఇవ్వకుండా అడ్డుకునే ప్రయత్నం చేశావ్.. వీటన్నింటినీ అధిగమించి గత టీ–డీపీ ప్రభుత్వంలో పోర్టు పనులు ప్రారంభిస్తే 2019లో అధికారంలోకి వచ్చిన మీరు ఆ పనులు ఆపివేశారు. గతంలో బాలశౌరి పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి కొంత నిధులు తెస్తే ఎన్నికల ముందు పోర్టు పనులు ప్రారంభించారు. నేడు ఆ పనులను 67శాతం మేం పూర్తి చేశాం. 2026 జూన్ తర్వాత పోర్టును ఆపరేషన్‌లోకి తీసుకువస్తాం.

ప్రభుత్వ అధికారులను, ఉద్యోగులను బెదిరించాలని చూస్తే సహించేది లేదు. అధికారులపై అభియోగాలు మోపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. మసులా బీచ్ ఫెస్టివల్ గురించి మాట్లాడే అర్హత నీకు లేదు.. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు బీచ్ ఫెస్టివల్ నిర్వహించాం. మచిలీపట్నం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నాం' అని మంత్రి కొల్లు రవీంద్ర వెల్లడించారు.

## కూటమి సర్కార్‌కు చెంపపెట్టు: భూమన



**తిరుపతి, జూన్13(నినాదం న్యూస్):** కూటమి ప్రభుత్వం ప్లాన్ ప్రకారం సాక్షి మీడియాపై దాడులు చేయించారని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు కూటమి ప్రభుత్వానికి చెంపపెట్టు అని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పు.. ప్రజాస్వామ్య పునాదులను నిలబెట్టిందని పేర్కొన్నారు. సాక్షి ఆఫీసులపై దాడి చేసిన గూండాలను అరెస్ట్ చేయాలని భూమన కరణాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## సుప్రీం ఆదేశాలు వారికి చెంపపెట్టు

- మాజీ సీఎం సంచలన వ్యాఖ్యలు



**అమరావతి, జూన్13(నినాదం న్యూస్):** ఏపీ సీఎం చంద్రబాబు పై మాజీ సీఎం వైఎస్ జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. రాజధాని మహిళలపై అసభ్య వ్యాఖ్యలు కేసులో కొమ్మినేనికి జస్టిస్ పీకే విశ్రా ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. ఆయనను వెంటనే విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ విషయం పై ఏపీ వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ స్పందించారు. సుప్రీంకోర్టు ఆదేశాలు సీఎం చంద్రబాబుకు పెద్ద చెంపపెట్టు అంటూ మాజీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు గట్టిగా బుద్ధి చెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం. అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి సీఎం చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలన నుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేనికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారని వైఎస్ జగన్ ఆరోపించారు. వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారని, ఆస్తులను ధ్వంసం చేశారని ఆయన మండిపడ్డారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. సీఎం చంద్రబాబు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైసీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా నిన్న మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధి కోసం ఈ కుట్ర పన్నారని అర్థం అవుతుందని వైఎస్ జగన్ అన్నారు. విశ్లేషకుడు వ్యాఖ్యలతో యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేనికి ఏం సంబంధం అంటూ? ఇవాళ(శుక్రవారం) సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ సీఎం చంద్రబాబు కుట్రను ఎండగట్టింది అంటూ మాజీ సీఎం జగన్ ట్విట్టర్ వేదికగా వ్యాఖ్యానించారు.


## కొమ్మినేని కేసులో ప్రభుత్వానికి ఎదురుదెబ్బ

- బురద రాజకీయాలు చేసిన కూటమి పార్టీలు
- వైకాపా మహిళా విభాగం అధ్యక్షురాలు కళ్యాణి

**అమరావతి, జూన్13(నినాదం న్యూస్):** సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అక్రమ అరెస్ట్‌పై సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి అన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ మహిళలను కించపరిచారంటూ లేని దానిని ఆపాదిస్తూ కూటమి పార్టీల నేతలు తాము చేసిన బురద రాజకీయంకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంతో అరాచకం సృష్టించాలనుకుంటే కుదరదనే విధంగా సుప్రీంకోర్ట్ తీర్పు ప్రజాస్వామిక స్ఫూర్తిని నిలబెట్టిందని అన్నారు. ఈ దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడుతూ, పత్రికాస్వేచ్ఛను పరిరక్షిస్తూ సుప్రీంకోర్ట్ కొమ్మినేని అరెస్ట్‌పై ఇచ్చిన ఉత్తర్వులను ప్రజలు స్వాగతిస్తున్నారు. రాష్ట్రంలో చంద్రబాబు నిరంకుశంగా, అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు. వారి సొంత రెడ్‌బుక్ రాజ్యాంగాలు చెల్లవు, భారత రాజ్యాంగం ప్రకారమే ఎవరైనా పాలన చేయాలని మరోసారి సుప్రీంకోర్ట్ తన తాజా ఉత్తర్వులతో చెప్పినట్లయ్యింది. ఏపీలో ఏడాది పాలనలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారు. మహిళలకు రాష్ట్రంలో రక్షణ లేదు. అమరావతి పేరుతో పెద్ద ఎత్తున దోపిడీకి తెగబడ్డారు. తన అసమర్ధ పాలన నుంచి ప్రజల దృష్టిని మళ్ళించేందుకు సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్, సాక్షి మీడియా కార్యాలయాలపై దాడులతో ఒక అరాచకాన్ని సృష్టించారు. అటు–వంటి భయానక పరిస్థితుల్లో ప్రజాస్వామిక స్ఫూర్తిని పరిరక్షిస్తూ సుప్రీంకోర్ట్ ఈ రోజు వెలువరించిన తీర్పు చంద్రబాబు అరాచకాలకు గొడ్డలిపెట్టు. గడిచిన మూడు రోజులుగా మహిళలను అవమానించారనే వక్రీకరణలను ఆపాదిస్తూ వైఎస్సార్‌సీపీ, వైఎస్ జగన్, ఆయన సతీమణి భారతమ్మ, సాక్షి మీడియా పైనా, సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావుపైనా చేసిన దుష్ప్రచారం, కూటమి ప్రభుత్వ కుట్రలు సుప్రీంకోర్ట్ ఉత్తర్వులతో మొత్తం దేశమంతా తెలిసింది. ఇటువంటి దుర్మార్గానికి పాల్పడిన వారంతా వైఎస్ జగన్, వైఎస్ భారతమ్మకు క్షమాపణలు చెప్పాలి. ఈ వివాదాన్ని రెచ్చగొట్టేలా చేసిన రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ ఇప్పటికె–నా సుప్రీంకోర్ట్ ఉత్తర్వులతో తన బుద్ధి మార్చుకోవాలి. బాధ్యతాయుతమైన మహిళా మంత్రులు పోలీస్ స్టేషన్‌లకు వెళ్ళి ఫిర్యాదులు ఇచ్చి, తప్పుడు కేసులు బనాయించేందుకు కుట్రపూరితంగా వ్యవహరించారు. ఇటువంటి తప్పుడు విధానాలకు పాల్పడినందుకు వారు తమ పదవులకు రాజీనామా చేయాలి' అని ఆమె డిమాండ్ చేశారు.

## కొమ్మినేని అరెస్ట్‌పై సుప్రీంతీర్పు

- మాజీ మంత్రి రోజా సంచలన ట్వీట్



**అమరావతి, జూన్13(నినాదం న్యూస్):** ఏపీలో రాజధాని అమరావతి మహిళలపై చేసిన అసభ్య వ్యాఖ్యలపై జర్నలిస్ట్ కృష్ణంరాజు, కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు ఇటీవల అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సీనియర్ జర్నలిస్టు కొమ్మినేనికి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. రాజధాని మహిళలపై అసభ్యకర వ్యాఖ్యల కేసులో ఆయనకు జస్టిస్ పీకే విశ్రా ధర్మాసనం బెయిల్ మంజూరు చేసింది. ఆయనను వెంటనే విడుదల చేయాలని ఇవాళ(శుక్రవారం) సుప్రీం కోర్టు ఆదేశాలిచ్చింది. ఈ క్రమంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పై వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా స్పందించారు. ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అక్రమమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పిందని ఆమె అన్నారు. ఈ క్రమంలో కొమ్మినేని శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని మాజీ మంత్రి రోజా పేర్కొన్నారు. ఈ క్రమంలో సుప్రీంకోర్టు తీర్పు పై రోజా హర్షం వ్యక్తం చేశారు. "ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో కొమ్మినేనికి ఎటువంటి సంబంధం లేదని కూడా న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. వాక్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం రక్షణపై ఇది గట్టి సందేశం. సాక్షి టీవీ పై విష ప్రచారం చేసిన పచ్చ మీడియాకు చెంపదెబ్బ వంటిది. రెడ్ బుక్ రాజకీయాలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. నిజాయితీపరులైన జర్నలిస్టులకు ఇది వజ్రాయుధం లాంటి తీర్పు" అని మాజీ మంత్రి రోజా ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు.

## వేటపాలెం తహసీల్దార్ విధుల నుండి తొలగింపు

**బాపట్ల, జూన్13(నినాదం న్యూస్):** అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వేటపాలెం తహసిల్దార్ పార్వతిని విధుల నుండి తొలగిస్తూ జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. వేటపాలెం మండలంలో పలు భూకబ్జాలు ఆక్రమణల విషయమై అధికార దుర్వినియోగం చేయడంతో పాటు అవినీతికి పాల్పడినట్లు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో వేటపాలెం తహసిల్దారును విధుల నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మండలంలోని చల్లారెడ్డి పాలెం పంచాయితీ పరిధిలోని వేటపాలెం స్ట్రెయిట్ కట్ కరకట్ట, దత్తక్షేత్రం కాలనీలో నివేశన స్థలాలు , రోడ్డు మార్జిన్స్, రోడ్ల ఆక్రమణలు చేసిన విషయమై పలు ఫిర్యాదులు చేసినప్పటికీ విధులు పట్ల నిర్లక్ష్యం వహించారని ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో వేటపాలెం తహసీల్దార్ తో పటు మరో ఇద్దరు వీఆర్వోలు కూడా సస్పెండ్ అయినట్లు సమాచారం. చీరాల తహసిల్దార్ గోపీకృష్ణ వేటపాలెం మండలం అదనపు బాధ్యతలు తీసుకోనున్నట్లు తెలుస్తోంది.



## 34 ఎర్రచందనం దుంగలు స్వాధీనం..

- ఐదుగురు స్మగ్లర్లు అరెస్ట్

**తిరుపతి, జూన్13(నినాదం న్యూస్):** కడప జిల్లా పాలకొండలు రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలో 34 ఎర్రచందనం దుంగలతో పాటు రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకుని, ఐదుగురు స్మగ్లర్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణలో భాగంగా ఆర్ఐ కృపానందకు చెందిన ఆర్ఎస్ఐ కె. అల్లిబాషా టీమ్ గురువారం కడప జిల్లా ఫారెస్ట్ రేంజ్ అన్నా సముద్రం ప్రాంతంలో కూంబింగ్ చేపట్టారు. శుక్రవారం ఉదయం మామిళ్లపల్లి బీట్ పరిధిలోని పాలకొండలు అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు కనిపించారు. వారిని సమీపించడంతో వారు పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని వెంబడించి ఐదుగురిని పట్టుకున్నారు. వారి నుంచి 34 ఎర్రచందనం దుంగలు, రెండు మోటారు సైకిళ్లు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిని కడప, అన్నమయ్య జిల్లా వాసులుగా గుర్తించారు. దుంగలు సహా పట్టుకున్న స్మగ్లర్లను తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసులు స్టేషన్ కు తరలించారు. పట్టుబడ్డ ఎర్రచందనం దుంగల విలువ రూ. 40 లక్షలు ఉంటుందని అంచనా వేశారు.

## నన్ను వేధించాలని చూస్తున్నారు..

- నఖిలీ పట్టాల కేసుపై పేర్నినాని

**అమరావతి, జూన్13(నినాదం న్యూస్):** తనను అరెస్ట్ చేయించడమే మంత్రి కొల్లు రవీంద్ర లక్ష్యం అని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. మోకా భాస్కర రావు మర్డర్ కేసులో కొల్లు రవీంద్ర అరెస్ట్ కావడంతో తనపై కక్ష కట్టారని విమర్శించారు. నకిలీ పట్టాల కేసులో తనను అరెస్ట్చేయాలని చూస్తున్నారని చెప్పారు. ఎన్నికల ముందే తాను నఖిల పట్టాలు పంచుతున్నానని ప్రచారం చేశారని మరి అప్పుడే ఎందుకు అరెస్ట్ చేయించలేదని అన్నారు. ప్రతి పట్టా తన చేతుల మీదుగానే పంచిపెట్టానని చెప్పారు. తనతో ఎమ్మెల్యే కూడా ఉన్నారని తెలిపారు. పోలీస్ గ్రౌండ్ లో కూడా లబ్దిదారులకు పట్టాలు పంచిపెట్టానని తెలిపారు. రాని వాళ్లకు పట్టాలను తమ ఇంటికే పంపించామని తెలిపారు. ఇది 2021 ఏప్రిల్ లో జరిగిందని అన్నారు. సీఎం జగన్ పంచిన పట్టాలకు 10 సంవత్సరాలు నిండిన తరవాత సొంత ఆస్తి అవుతుందని చెప్పారన్నారు. ఎన్నికల సమయంలో అధికారులు రిజిస్ట్రేషన్ చేశారని దానితో తనకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. ఒకవేళ ఈ కేసులో అరెస్ట్ చేసినా కోర్టులు ఉన్నాయని కచ్చితంగా న్యాయపోరాటం చేస్తామని పేర్నినాని చెప్పారు. ఏడాది కాలంగా తనను వేధించడానికి ప్రయత్నిస్తున్నారని తెలిపారు.

## సీఆర్‌డీఏ టెంటర్లకు ఆమోదం

- అధికారులతో సమీక్షలో సీఎం నిర్ణయం

**అమరావతి, జూన్13(నినాదం న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన ఉండవల్లిలోని నివాసంలో సీఆర్‌డీఏ అథారిటీ– 49వ సమావేశం జరిగింది. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ పరిధిలోని 1,450 ఎకరాల్లో మౌలిక వసతుల కల్పనకు రూ. 1,052 కోట్లతో టెండర్లు పిలవడానికి ఆమోదించింది. సీడ్ యాక్సెస్ రోడ్‌ను నేషనల్ హైవేకు కలిపేందుకు రూ.682 కోట్లతో టెండరు పిలవాలని నిర్ణయించారు. గ్రీన్ అండ్ బ్లూ సిటీ– నిర్మాణంపై నిపుణులతో మాట్లాడామని పట్టాణాభివృద్ధి శాఖమంత్రి నారాయణ తెలిపారు. ఉత్తర ప్రదేశ్ పర్యటనలో లక్నో లో రివర్ బండ్ ఎలా కట్టారు.. అక్కడ సాలిడ్ వేస్ట్ ప్లాంట్లు– ఎలా ఉన్నాయనేది అధ్యయనం చేశామన్నారు. యూపీ అధికారులు కూడా ఇక్కడకు వచ్చి సాలిడ్ వేస్ట్ ప్లాంట్లపై అధ్యయనం చేయనున్నారని వివరించారు.

## ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం

- ప్రజల కోసం చేసే సేవలు చిరస్థాయిగా మిగిలిపోతాయి
- బదిలీపై వెళ్తున్న కలెక్టర్‌ను సన్మానించిన మంత్రి తుమ్మల



**ఖమ్మం,జూన్ 13(నినాదం న్యూస్):** ప్రభుత్వ ఉద్యోగులకు ఇతర ప్రాంతాల్లో సేవ చేయుటకు బదిలీలు సహజ వరి రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా పనిచేసి బదిలీ పై వెళుతున్న ముజమ్మిల్ ఖాన్‌ను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ %శాతీఎం% మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు చేసిన ప్రదేశాల్లో ప్రజల మన్నాలు పొందాలని, వారే చిరుస్థాయిగా ప్రజల మనసుల్లో నిలిచిపోతారని అన్నారు. కలెక్టర్ ను సన్మానించిన వారిలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మిక్కిలి నేని నరేంద్ర తదితరులు ఉన్నారు.

## ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నేడు మదన్‌లాల్ సంస్మరణ సభ



**ఖమ్మం,జూన్ 13(నినాదం న్యూస్):** వైరా మాజీ ఎమ్మెల్యే బాణోత్ మదన్ లాల్ సంస్మరణ సభను జెడ్పీ కాన్ఫరెన్సలి హాల్ లో ఈ నెల 14న శనివారం ఉదయం 10.గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎల్ హెచ్ పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ భద్రు నాయక్ ఓ ప్రకటనలో తెలిపారు. విద్యావంతుడిగా.., సర్పంచ్ స్థాయి నుంచి క్రమక్రమంగా వైరా ఎమ్మెల్యే స్థాయికి ఎదిగిన మదన్ లాల్ సేవలు మరువలేనివని అన్నారు. బంజార జాతికి అందించిన సేవలు మరువలేనవని, అలాంటి నాయకులను గుర్తు చేసుకుంటూ.. సంస్మరణ సభలు నిర్వహించుకోవడం వారికి అందించే నిజమైన నివాళి అన్ని భద్రు నాయక్ పేర్కొన్నారు.ఎల్ హెచ్ పీఎస్, వీరనారీమణు ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా హాజరై నివాళులర్పించాలని పిలుపునిచ్చారు.

# అభివృద్ధి పనుల్లో ఖమ్మంను ఆదర్శంగా తీర్చిదిద్దుతా..

- నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతుభరోసా జమ
- రఘునాథపాలెం మండలంలో పర్యటన
- రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి తుమ్మల





**ఖమ్మం, జూన్13(నినాదం న్యూస్):** అభివృద్ధి పనుల్లో ఆదర్శంగా ఖమ్మంను తీర్చిదిద్దుతామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం మంత్రివర్యులు రఘునాథపాలెం మండలంలో పర్యటించి రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు రేగులచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, రేగులచలకలో 22 లక్షల 50 వేలతో నిర్మించిన అంతర్గత రోడ్లను ప్రారంభోత్సవం చేసారు.కోయచలక గ్రామం ఎస్సీ కాలనీలో 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు, కోయచలక నుండి కామాంచికల్ వరకు 2 కోట్ల 50 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన, కోయచలకలో 16 లక్షలతో నిర్మించిన అంతర్గత సీసీ రోడ్లను ప్రారంభోత్సవం చేసారు. కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సభలో లిమంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతున్నదని అన్నారు. గ్రామ అభివృద్ధి కోసం అందరూ ప్రశాంతంగా, కలిసి మెలిసి పని చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో గత పాలకులు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను కొనసాగిస్తూ అదనంగా వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజా పాలనకు ప్రకృతి కూడా సహకరిస్తుందని, సమృద్ధిగా వర్షాలు పడుతున్నాయని రైతులు నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారని, నాట్ల కంటే ముందే రైతుల బ్యాంకు ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేయడం జరుగుతుందని అన్నారు. గ్రామాలలో రోడ్లు ఇరుగ్గా ఉన్నాయని, భవిష్యత్తులో ప్రజలకు ఇబ్బందులు వస్తాయని, గ్రామస్తులు చర్చించుకుని రోడ్డు విస్తరణ పనులు చేసేందుకు సహకరించాలని, ప్రజలు ఒప్పుకుంటే డబుల్ రోడ్డు వేస్తామని అన్నారు. మన గ్రామాలను పరిశుభ్రంగా పెట్టుకుంటే రోగాలు రావని, మన డబ్బులు మన చేతిలో ఉంటాయని, పిల్లలను ఉన్నత చదువులు చదివించుకొని సుఖంగా ఉండవచ్చని అన్నారు. అపరిశుభ్రత వల్ల కుటుంబాలు నాశనం అవుతాయని అన్నారు. అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేసిన తర్వాత వాటి నిర్వహణ కూడా పకడ్బందీగా జరగాలని అన్నారు. రాష్ట్రంలో ఖమ్మం జిల్లాకు మంచి పేరు ఉందని, అభివృద్ధి పనుల కోసం ముఖ్యమంత్రిని ఒప్పించి మరో వంద కోట్లు తీసుకుని వచ్చిన వాటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తూనే అభివృద్ధి పనులను సమాంతరంగా చేపడుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు మాట్లాడుతూ గత ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు అదనంగా ఆర్టిసి బస్సుల్లో మహిళలకు ప్రయాణం, సన్న బియ్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాల అమలుతో పాటు అభివృద్ధి పనుల్లో రాష్ట్రంలోని మిగిలిన నియోజకవర్గాల కంటే మెరుగ్గా ఖమ్మంను మంత్రి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.రైతులకు మంత్రి అన్ని రకాలుగా అండగా ఉంటూ సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారని, రఘునాథపాలెం మండలంలో మంచుకొండ ఎత్తిపోతల పథకం నిర్మించి చెరువులలో నీళ్లు నింపడం జరిగిందని అన్నారు. ఖమ్మం నగరంలో వైద్య కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం మంత్రి, లబ్ధిదారులకు రేషన్ కార్డులను, కోయచలక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని, విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫాంలను అందజేశారు. చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డి.సి.సి.బి. చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వ్యవసాయ శాఖ జిల్లా అధికారి డి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారం

- అవగాహన కల్పించిన అదనపు కలెక్టర్



**ఖమ్మం, జూన్13(నినాదం న్యూస్):** ప్రభుత్వం రూపొందించిన నూతన భూ భారతి చట్టం ద్వారా ప్రజల భూ సమస్యల పరిష్కారానికి మార్గం లభిస్తుందని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం అదనపు కలెక్టర్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు తో కలిసి కలెక్టరెట్ లోని సమావేశ మందిరంలో సహకార శాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్శులకు, కో ఆపరేటివ్ అధికారులకు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూలి ధరణి స్థానంలో కొత్త భూమి హక్కుల రికార్డు భూ భారతి చట్టం తీసుకుని వచ్చారని, దీని ద్వారా భూ సమస్యలు సత్వర పరిష్కార మవుతాయనీ, భూ సమస్యలపై అధికారులు అందించిన ఆర్డర్లపై ప్రజలకు అభ్యంతరం ఉంటే అప్పీల్ చేసుకునే అవకాశం భూ భారతి చట్టం కల్పించిందని, తహసిల్దార్ నుంచి సిసిఎల్ఏ వరకు అప్పీల్ చేసుకోవచ్చని, గతంలో కేవలం సివిల్ కోర్టుల ద్వారా మాత్రమే లభించే పరిష్కారం నేడు రెవెన్యూ వ్యవస్థ దగ్గర అందుబాటులో ఉంటుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి హక్కుల రికార్డులో మ్యుటేషన్ చేస్తారని, తహసిల్దార్ నిర్ణీత వ్యవధి 30 రోజుల లోగా విచారణ జరిపి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. పెండింగ్ సాదా బైనామా సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ భూభారతి చట్టంపై ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, డిసిసిబి సీఈఓ వెంకట ఆదిత్య, వరంగల్ తెలంగాణ కో ఆపరేటివ్ యూనియన్ వైస్ ప్రిన్సిపల్ రాజయ్య, కో ఆపరేటివ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లీజు గడువు ముగిసినా భవనంలో అనుమతుల్లేకుండా అడ్మిషన్లు

- గోల్డెన్ జూబ్లీ అడ్మిషన్ల విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి
- అల్ ముర్తజా ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్టు కార్యదర్శి నాధీర్ షా రజానీ



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 13 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఖిల్లా రోడ్డులోని గోల్డెన్ జూబ్లీ ఇంటర్మీడియట్ కళాశాలకు అనుమతులు లేకుండానే యజమాన్యం అడ్మిషన్లు చేపడుతుందని అల్ ముర్తజా ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్టు కార్యదర్శి నాధీర్ షా రజానీ తెలిపారు. నిజామాబాద్ నగరంలోని గోల్డెన్ జూబ్లీ కళాశాలకు అల్ ముర్తజా ఎడ్యుకేషన్ చారిటబుల్ ట్రస్టు సంబంధించిన భవనంను కొన్ని సంవత్సరాలుగా గోల్డెన్ జూబ్లీ జూనియర్ కళాశాల నిర్వాహణకు లీజుకు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అయితే సంబంధిత లీజు గడువు ముగిసిందని, అంతేగాకుండా లీజు గడువు ముగిసినా ఎటువంటి ఒప్పంద ప్రక్రియ లేకుండానే జూనియర్ ఇంటర్మీడియట్ లో ప్రవేశాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. లీజు గడువు ముగిసిన నేపథ్యంలో భవనాన్ని ఖాళీ చేయాలని ఇది వరకే నోటీసులు ఇచ్చామని తెలిపారు. ఈ విషయంలో వివాదం చెలరేగకుండా ట్రస్టు నుంచి న్యాయస్థానాన్ని ఆశ్రయించామని తీర్పుకు తనకే అనుకూలంగా వచ్చిందని తెలిపారు. గోల్డెన్ జూబ్లీ జూనియర్ కళాశాల భవన లీజు గడువు ముగిసిన విషయంపై ఇంటర్మీడియట్ బోర్డు కమిషనర్ కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామని వారు నిజామాబాద్ డిఐఈవోకు విచారణకు ఆదేశించారని తెలిపారు. అయితే ట్రస్టు లీజు గడువును ముగిసినా ఆ విషయాన్ని దాచి అమాయకులైన విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. లీజు గడువు ముగిసిన నేపథ్యంలో గోల్డెన్ జూబ్లీకి ఇంటర్మీడియట్ బోర్డులో అనుమతి విషయం ఆన్ లైన్ లో కనిపించడం లేదన్నారు. కానీ ఇప్పటికి ఈ విషయంను గోప్యంగా ఉంచి జూనియర్ ఇంటర్ అడ్మిషన్లు కొనసాగిస్తున్నారని ఈ విషయంపై డిఐఈవోకు ఫిర్యాదు చేశామన్నారు. వారు ఇప్పటికే నోటీసులు జారీ చేశారని ట్రస్టు కార్యదర్శి నాధీర్ షా రజానీ తెలిపారు. విచారణ నివేదిక ఆధారంగా అడ్మిషన్లు తీసుకుంటున్న గోల్డెన్ జూబ్లీ కళాశాలపై చర్యలు తీసుకుంటారని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అల్ ముర్తుజా ఎడ్యుకేషన్ ట్రస్టు కోశాధికారి రజియాతో పాటు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

- ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలి
- రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి పీడీఎస్‌యు నాయకుల వినతి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 13 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని కోరుతూ పి డి ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డిని కోరారు. ఈ సందర్భంగా ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కి ఎమ్మెల్యే కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నర్సరీ నుంచి ఇంటర్ వరకు ప్రైవేట్ విద్యా సంస్థలు లక్షలాది రూపాయలు ఫీజులు పెట్టి విద్యార్థుల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నారని, బుక్స్ యూనిఫామ్, షూ, ల్యాబ్, ఈవెంట్స్, సైన్స్ ఫెయిర్ రకరకాల పేర్లతో ఫీజుల దోపిడీ చేస్తున్నారని, వీటిని నియంత్రించడానికి ఫీజుల నియంత్రణ చట్టం రాష్ట్ర ప్రభుత్వం తీసుకురావాలని, వచ్చే అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అన్నారు. ఫీజుల నియంత్రణపై అధ్యయనం చేసిన తెలంగాణ విద్యా కమిషన్ "తెలంగాణ ప్రైవేట్ అండ్ ఎయిడెడ్ స్కూలు రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్ ముసాయిదా బిల్లు 2025 " పేరిట జనవరి 24 రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని గుర్తు చేశారు. అదేవిధంగా పేద విద్యార్థులు చదువుకునే ఇంటర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఈ విద్యా సంవత్సరం నుంచి అమలు చేయాలని కోరారు. మీరిచ్చిన జెన్యూన్ డిమాండ్స్ ను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా నాయకులు మనోజ్, నగర నాయకులు సాయికిరణ్, రాజు ,చరణ్ తేజ, రెడ్డి, వంశీ,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్

- 184 గ్రాముల ఎండు గంజాయి స్వాధీనం



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 13 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ నగర శివారులోని నాగారం ప్రాంతంలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరినీ ఎక్సైజ్ అధికారులు అరెస్టు చేశారు. వారి వద్ద నుండి 184 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. నాగారం ప్రాంతంలోని జాకీర్ ఫామ్ హౌస్ లో పక్కా సమాచారం మేరకు ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ అసిస్టెంట్ కమిషనర్ సోమిరెడ్డి ఆదేశాల మేరకు ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ సీఐ స్వప్న ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం దాడులు నిర్వహించారు. ఈ దాడులలో షేక్ షకీల్, ధాతూరంలను పట్టుకున్నట్లు సిఐ స్వప్న తెలిపారు. వీరిలో షేక్ షకీల్ వద్ద 134 గ్రాముల ఎండు గంజాయి లభించగా, మధుకర్ వద్ద కొనుగోలు చేసినట్లు విచారణలో తెలపడంతో అతని ఇంటిపై దాడి చేయగా అక్కడ 50 గ్రాముల ఎండు గంజాయి దొరికినట్లు వెల్లడించారు. ప్రస్తుతం మధుకర్ పరారీలో ఉన్నాడని, అతని కొరకు గాలింపు చర్యలు చేపట్టినట్లు స్వప్న తెలిపారు. షేక్ షకీల్, ధాతూరం వద్ద లభించిన గంజాయి ని మధుకర్ వద్ద కొనుగోలు చేసినట్లు విచారణలో వెల్లడించారన్నారు. నిజామాబాద్ జిల్లాలో గంజాయ్ అమ్మకాలు, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సాధించడం జరిగిందని, సమాచారం అందితే దాడులు నిర్వహిస్తామని ఆమె తెలిపారు.

## రేవంత్ రెడ్డిని విమర్శిస్తే తరిమికొడతాం


- కాళేశ్వరం అవినీతిలో మామ అల్లుళ్లు అడ్డంగా దొరికిపోయారు
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 13 (నినాదం న్యూస్) :** రేవంత్ రెడ్డి సర్కార్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక కేటీఆర్ అవాకులు చవాకులు పేలుస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆరోపించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టులో భారీగా అవినీతి జరిగిందని దీనికి ప్రధాన సూత్రధారులు కెసిఆర్ హరీష్ రావు లేనని అయన స్పష్టం చేశారు. జ్యూడిషల్ విచారణ ఎదుర్కొంటున్న కెసిఆర్ హరీష్ రావులకు శిక్ష తప్పదని వెల్లడించారు. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా నిలుస్తుందని రేవంత్ రెడ్డికి వస్తున్న పేరుని చూసి ఓర్వలేక నోరు పారేసుకుంటున్నారని విమర్శించారు. గత పదేళ్ళ కాలంలో పాల్గొన్న అవినీతి అక్రమాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పి ఎన్నికల్లో ఒడించారని ఆయన అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి ప్రతిపక్ష హోదా నిర్వర్తించకుండా రేవంత్ రెడ్డి సర్కారుపై దుమ్మెత్తి పోయడమే పనిగా పెట్టుకున్నారని భూపతి రెడ్డి అన్నారు. మరోసారి రేవంత్ రెడ్డిని విమర్శిస్తే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోరని ఎక్కడికక్కడ నిలదీసి తరిమి తరిమి కొడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో డిపాజిట్లు దక్కనివ్వమని హెచ్చరించారు. పదేళ్ల కాలం పాటు తెలంగాణను దోచుకున్న వీరికి అధికారం కోల్పోవడంతో మానసిక ఒత్తిడికి లోనై ఇష్ట రాజ్యాంగ మాట్లాడుతున్నారని ఆరోపించారు. వీరి మానసిక స్థితి బాగాలేక కుటుంబంలో కలహాలు ఏర్పడ్డాయన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టులో దోపిడి కమిషన్ విచారణలో బయట పడుతుందని మామా అల్లుళ్లు పిచ్చి కూతలు కూస్తున్నారన్నారు. మంత్రివర్గ విస్తరణలో జిల్లాకు అన్యాయం జరిగిందని అధిష్టానికి ఈ విషయం విన్నవించామన్నారు. మంత్రివర్గంలో మరో మూడు ఖాళీలు ఉన్నాయని త్వరలో జరిగే విస్తరణలో జిల్లాకు మంత్రి పదవి ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, ఐడీసీఎంఎస్ మాజీ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, యూత్ కాంగ్రెస్ నాయకులు వేణు రాజ్, సీనియర్ నాయకులు ఆదే ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్‌నెస్ ఆసుపత్రి యజమాన్యం భారీకేడ్ల అందించడం అభినందనీయం


- ట్రాఫిక్ ఏసీపీ సయ్యద్ మస్తాన్ అలీ



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 13 (నినాదం న్యూస్) :** ట్రాఫిక్ నియంత్రణ కోసం ఖలీల్ వాడి లోని వెల్ నెస్ ఆసుపత్రి ఆధ్వర్యంలో దాదాపు 100కు పైగా భారికేడ్లను ట్రాఫిక్ పోలీసులకు ఉచితంగా అందించడం అభినందనీయమని ట్రాఫిక్ ఏసిపి సయ్యద్ మస్తాన్ అలీ అన్నారు. ఆసుపత్రి యాజమాన్యం ఎం.డి లు తాళ్ల సుమన్ గౌడ్ ,అసద్ ఖాన్ ,వివేకానంద రెడ్డి ల ఆధ్వర్యములో అందించిన భారికేడ్లను ట్రాఫిక్ ఏసిపి సయ్యద్ మస్తాన్ అలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఏసిపి మాట్లాడుతూ ట్రాఫిక్ నియంత్రణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని, ట్రాఫిక్ నియమ నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని ఆయన అన్నారు. ఇందుకోసం వెల్నెస్ ఆసుపత్రి యాజమాన్యం ఇలా ట్రాఫిక్ లను అదుపులోకి తీసుకువచ్చే విధంగా బారికేడ్లను ట్రాఫిక్ పోలీసులకు అందించడం శుభ పరిణామామని అన్నారు.ఆసుపత్రి ఆవరణలో ట్రాఫిక్ కు ఇబ్బంది కలగకుండా గ్రౌండ్ ఫ్లోర్ లో రెండు అంతస్తుల్లో సెల్లార్ పార్కింగ్ ఏర్పాటు చేయడం అభినందనీయమని ఏసీపీ అన్నారు. వెల్నెస్ ఆస్పత్రి వారు అందించిన ఈ భారీ కేడ్ల ద్వారా నగరంలోని వివిధ ప్రాంతాలతో పాటు ఖలీల్ వాడి లోని ముఖ్యమైన రద్దీ ప్రాంతాల్లో వీటిని వినియోగించుకుంటామని తెలిపారు. ఆస్పత్రి బిజినెస్ డెవలప్మెంట్ వైస్ ప్రెసిడెంట్ బోదు అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ ఆసుపత్రి త్వరలో ప్రారంభం కన్ను నేపథ్యంలో ముఖ్యంగా ట్రాఫిక్ సిబ్బందికి ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహించే ఆలోచన ఉన్నట్లు తెలిపారు. దుమ్ము, ఎండ, వర్షాకాలంలో సైతం ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ కోసం ఎనలేని కృషి చేస్తారని అందుకే వారి ఆరోగ్యం దృష్టిని ఆలోచించి ఉచితంగా హెల్త్ క్యాంప్ నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆపరేషన్స్ జిఎం హరికృష్ణ, ట్రాఫిక్ సీఐ ప్రసాద్ సిబ్బంది ఆసుపత్రి సిబ్బంది మన్నె రాజేష్ , వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతాల పునీత అంతోని పండుగ వేడుకలు

- పవిత్రతకు విధేయతలకు మారుపేరుగా గొప్ప గురువు అంతోని



**ఆళ్లపల్లి, జూన్ 13 నినాదం న్యూస్ :** మండల కేంద్రములో మర్కోడు పరిధిలో గల జిన్నెలగూడెం పునీత అంతోని వారి దేవాలయ వేడుకను కన్నుల పండుగలా నిర్వహించడం జరిగిందని స్థానిక పునీతులు పేతురు, పౌల్ దేవాలయం విచారణ తిరు హృదయ సభ గురువు రెవరెండ్ ఫాదర్ జేసు ప్రసాద్ తెలిపారు. వేడుకకు ముఖ్య అతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్విడి ప్రావిణ్షియల్ డీన్ జయంత్ ఫాదర్ హాజరయ్యారు. తొలుత పునీత అంతోనికి గౌరవప్రదమంగా పూలమాల వేసి, దీపధూప ద్రవ్యాలతో మనస్పూర్తిగా ప్రార్థన చేశారు. తదనంతరం జిన్నెలగూడెం, మర్కోడు, ఆళ్లపల్లి గ్రామాల్లోని క్రైస్తవభక్తులకు విశ్వాసులకు పునీత అంతోని వారి విశిష్టతను వివరించారు. సెంట్ అంతోని ఆఫ్ పాడువా వరాల అంతోనిగా, ప్రార్థన సహాయంతో అనేక మంది క్రైస్తవులను అద్భుతాలతో ఏసుక్రీస్తు వైపుగా మరల్చారన్నారు. అంతోని 1181లో పోర్చుగల్లో జన్మించారని, 1195లో తన 21 రోజున 15 ఏళ్ల ప్రాయంలోనూ 1212 ఏటన ఆగస్ట్ సీన్ సభలో చేరి, అనేక ఆధ్యాత్మిక సేవలను అందించారని,1220లో గురువుగా అభిషేకం పొందిన పద్దేనార్ తన పవిత్ర దైవ సేవను కొనసాగించారని,1231లో ఇటలీలోని పాడువాలో మరణించారని, తన మృతి సైతం పవిత్రుడుగా పొగుడుతూ వేదసాక్షులుగా మారిన పునీత అంతోని ఫ్యాన్సిస్కాన్ ఆర్డర్లో ఆగస్టస్ ఫ్రాన్సిస్ సభలో 05 మందితో చేరి మత బోధకుడిగా ప్రసంగీకులుగా మారిన గొప్ప మతబోధకుడిగా మారారని గుర్తు చేశారు. పునీత అంతోని అద్భుతాల గురువు తప్పిపోయిన హృదయాలను వస్తువులను, మూర?త్వంతో గర్వ హృదయంతో అజ్ఞానంతో అవిధేయతతో భయము, భక్తిలేని జీవితాలతో జీవిస్తూ తిరిగి రక్షణ మార్గంలో నడిపించే పాండిత్యం కలిగిన బోధనతో అనేకమంది ఆకర్షితులై బాప్తిసం పొందారని గుర్తు చేశారు. సువిశేష పఠనాలను ఎక్కువగా ఆధ్యాత్మికతంగా పట్టు దలతో ప్రార్థన చేస్తూ ప్రజలకు సహాయ సహకారాలు అందించి అనేక ప్రసిద్ధిగాంచిన ప్రాంతాలలో పునీత అంతోని దేవాలయాలు దర్శనమిస్తున్నాయని పేర్కొన్నారు. దేశంలోని భిన్నమతాలను సమ్మేళనం చేస్తూ, పిశాచి శక్తులను పారదోలుతూ, అనేక మందిని రక్షణ మార్గంలో నడిపిస్తూ అందరికీ ఆదర్శంగా నిలిచిన గొప్ప మత బోధకుడు పునీత అంతోని మాత్రమేనని కొనియాడారు. అనంతరం సంఘస్తుల ఆధ్వర్యంలో ఫాదర్ జయంత్ ను పూలబొకేను అందిస్తూ, పట్టుశాలువాతో సన్మానించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీకన్ బ్రదర్ వరుణ్, డిఎస్ఎస్ సుపీరియర్ ప్రశాంత, దామరిస్, ప్రిన్సిపాల్ మహిత, ఉమ్మడి ఖమ్మం దయాసిస్ జ్యోతిర్మయి యానిమేటర్ పరమ ప్రభాకర్, ఉపదేశలు (నారాయణ) అంతోని, కిరణ్, సంఘపెద్దలు నాగేశ్వరరావు, రామ్మూర్తి, రాంబాబు, నిట్ట నరసింహారావు, సోలోమాన్, మహిళలు సులోచన, సునీత, లక్ష్మి ఝాన్సీ, రమణ, కమలమ్మ, కనకలక్ష్మి, అనిత, లీలమ్మ, జయమ్మ, విజయలక్ష్మి, అన్నపూర్ణ, లలిత, సుందరమ్మ, నవీన్, జోజి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 13 (నినాదం న్యూస్) :** జిల్లా కేంద్రంలోని కోటగల్లి శంకర్ భవన్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడి బాటలో భాగంగా ఈనెల 13న శుక్రవారం నూతనంగా పాఠశాలలో నమోదైన విద్యార్థులచే సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి దేవి చిత్రపటానికి పూలమాలవేసి పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి కోటగల్లి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మల్లేశం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం తల్లిదండ్రుల సమక్షంలో పిల్లలకు కొత్త పలకల మీద అ ఆ దిద్దించారు.బడిఈడు పిల్లల్ని బడికి పంపాలని తల్లిదండ్రులను కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామచందర్ గైక్వాడ్, ఉపాధ్యాయులు సవిత, మమత, సౌందర్య, ముకుంద్, సంతోష్, నందినితో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన వినయ్ కృష్ణారెడ్డి

- స్వాగతం పలికిన అదనపు కలెక్టర్లు, అధికారులు



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 13 (నినాదం న్యూస్) :** నిజామాబాద్ జిల్లా కలెక్టర్ గా టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం వద్దకు చేరుకున్న జిల్లా పాలనాధికారికి అదనపు కలెక్టర్లు సాదరంగా స్వాగతం పలికారు. నేరుగా తన చాంబర్ కు చేరుకున్న కలెక్టర్ అధికారికంగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో తదితరులతో భేటీ అయ్యి జిల్లా స్థితిగతులు, స్థానిక పరిస్థితుల గురించి వారితో చర్చించారు. అంతకుముందు కొత్త కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా పాలనాధికారిని ఆయన ఛాంబర్ లో వివిధ శాఖల అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి పరిచయం చేసుకున్నారు. అదనపు కలెక్టర్లతో పాటు ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు కలెక్టర్ కు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు.

## ఊరు, వాడ .. ప్రభుత్వ బడిబాట ప్రచారం...



**కోదాడ( అనంతగిరి),జూన్ 13(నినాదం న్యూస్):** పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల కోదాడ ఉపాధ్యాయ బృందం ఊరు, వాడ బడిబాట ప్రచార కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. కరపత్రం, ఫ్లెక్సీ, వాయిస్ రికార్డు, ఆటోతో ఉపాధ్యాయ బృందం టూ వీలర్స్ బైకులు మీద కోదాడ పరిసర గ్రామాలు ఖానాపురం, అజ్మీర తండా, బొజ్జగూడెం తండాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులను విద్యార్థులను కలిసి గ్రామాలలో వీధుల వెంట తిరుగుతూ, తల్లిదండ్రులను కలుస్తూ పాఠశాలలో ఉన్న సౌకర్యాలు వసతులు రిజల్ట్స్ ను తెలియజేస్తూ నాణ్యమైన విద్యనందిస్తున్నాము మీ పిల్లలను మా పాఠశాలలో చేర్పించండి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయండి, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి పిల్లలను చేర్పించాలని కోరారు. తల్లిదండ్రులారా కాస్త ఆలోచించండి..పాఠశాలకు రండి, వసతులు సౌకర్యాలు రిజల్ట్లను పరిశీలించండి , నమ్మకంతో పిల్లల్ని చేర్పించండి అంటూ కరపత్రాలు వాయిస్ రికార్డుల ద్వారా బడిబాట ప్రచారం నిర్వహించారు. ఉచిత పుస్తకాలు,నోట్ బుక్స్, మధ్యాహ్న భోజనం వసతి, మెడికల్ చెకప్, చదువుతోపాటు విద్యార్థుల సంస్కారం పై దృష్టి పెడుతున్నట్లు, విద్యతో పాటు కో కరికులం కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, పోటీ పరీక్షలకు, ఎన్ ఎం ఎం మెరిట్ స్కాలర్షిప్ కు ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతుందని తెలిపారు. బడిబాట కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి. మార్కండేయ, శ్రీనివాసరెడ్డి, పాండురంగా చారి,రామకృష్ణ, వీర బ్రహ్మచారి, బ్రహ్మానందం, ఖాజా మియా, వేణు కుమార్, జానకిరామ్, చిన్నప్ప, రవి, శ్రీనివాసరావు, బడుగుల సైదులు పాఠశాలల ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# చేపల ఉత్పత్తితో ఆర్థికస్థితిని మెరుగుపర్చుకోవాలి

### • మత్స్యకారులకు తెప్పలు, వలల పంపిణీలో మంత్రి సీతక్క





**ములుగు ప్రతినిధి, (నినాదం):** జిల్లాలో చేపల ఉత్పత్తిని పెంచుతూ, మత్స్యకారుల సామాజిక ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని, రాష్ట్ర పంచాయితి రాజ్,గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో యు ఎస్ టి, నిర్మాణ్ సంస్థ ఆధ్వర్యంలో జీవంతరావుపల్లి గ్రామంలోని ముదిరాజ్ కులానికి చెందిన కుటుంబాలకు 25 తెప్పలు చేపలు పట్టే వలలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జీవంతరావుపల్లి గ్రామంలో అధికంగా ఉన్న మత్స్యకారులకు నిర్మాణ్ సంస్థ వారు తెప్పలు , వలలు అందించడం అభినందిందనీయమన్నారు. జీవంతరావుపల్లి గ్రామాన్ని ప్రభుత్వ పథకాల అమలులో పైలట్ ప్రాజెక్టు గ్రామంగా ఎంపిక చేస్తే ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరుతో పాటు గ్రామానికి డబుల్ రోడ్డు, సెంటర్ లైటింగ్ తో అభివృద్ధి జరుగుతుందని గ్రామాన్ని మోడల్ గ్రామంగా నిర్మించుకుని ఉపాధి అవకాశాలు వినియోగించుకోవాలని ఆమె అశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ్ సంస్థ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి ఇంటికి సురక్షిత నీటిని అందిస్తాం : మంత్రి సీతక్క**

ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీటిని అందించుటకు నీటి శుద్ధీకరణ యంత్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్ర పంచాయితి రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన నీటి శుద్ధీకరణ యంత్రాన్ని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలోనే మొట్టమొదటగా ఏర్పాటు చేయబడిన ఈ సాంకేతికత లక్షలాది మందిని తాగునీటి సమస్య నుండి కాపాడుతుందని, ప్రతి గ్రామంలోని ఇంటికి సూక్ష్మజీవుల కాలుష్యం లేకుండా నీరు అందుతుందని, సెన్సార్ ఫీడ్బ్యాక్ ఆధారంగా ఆటోమేటెడ్ డోసింగ్ అవుతుందని, మానవ తప్పిదాలు, నిర్వహణ ప్రయత్నాలను బాగా తగ్గిస్తుందని అన్నారు.

ఈ సాంకేతికత జల్ జీవన్ మిషన్ కోసం ఒక ముఖ్యమైన ముందడుగు అని సార్వత్రికంగా స్వచ్ఛమైన తాగునీటిని పొందాలనే జాతీయ లక్ష్యాలకు అనుగుణంగా ఉందని తెలిపారు. ఇనిషియేటివ్ ఇంజనీరింగ్ కంపెని ద్వారా అభివృద్ధి చేయబడిన ఈ వ్యవస్థ జల్ శక్తి మంత్రిత్వ శాఖ ప్రధాన శాస్త్రీయ సలహాదారు కార్యాలయం ద్వారా ఎంపానెల్ చేయబడిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యోగతో మెరుగైన సంపూర్ణ ఆరోగ్యం

### • కలెక్టర్ దివాకర టి.ఎస్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ప్రతిరోజు ఉదయం యోగాసనాలు చేయడం వల్ల మెరుగైన సంపూర్ణమైన ఆరోగ్యాన్ని పొందవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా నిర్వహిస్తున్న దశాబ్దపు ఉత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా లోని వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్, ఇతర కార్యాలయ సిబ్బందికి జిల్లా ఆయుష్ శాఖ అధ్వర్యంలో యోగ శిక్షకులచే శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అధికారులు, సిబ్బందితో కలిసి యోగ శిక్షకుల ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రజలందరూ, అధికారులందరూ పనుల్లో బిజీగా ఉన్నప్పటికీ తమ ఆరోగ్యం కోసం కూడా తప్పకుండా కొంత సమయాన్ని కేటాయించి యోగా చేస్తూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. ప్రతిరోజు యోగ చేయడం వలన బీపీ, షుగర్ వ్యాధులను అదుపులో ఉంచుకోవచ్చని అన్నారు. యోగ చేయడం వలన మానసిక ఒత్తిడి నుండి విముక్తి పొందవచ్చని తెలిపారు. అధికారులను ప్రతిరోజు యోగా చేసి పని ఒత్తిడిని తగ్గించుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈనెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవంకు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని, ఆరోగ్యానికి సంబంధించిన మెలుకువలు తెలుసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ లీ చంద్ర, డాక్టర్ సంధ్య (జిల్లా ఇన్చార్జ్) యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీ గురు శివ కృష్ణ, హరిత, మానస, లయ, ప్రియాంక, గిరివర్ధన్ పాల్గొన్నారు.

## భూ భారతితో భూ సమస్యలు పరిష్కారం

### • తహసీల్దార్ దండు శ్రీనివాస్

**మహాముత్తారం, జూన్ 13, (నినాదం న్యూస్):** భూభారతితో భూ సమస్యలు పరిష్కారమ వుతాయని మహాముత్తారం తహసిల్దార్ దండు శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంతో పాటు వజినపల్లి గ్రామాల్లో నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఆయన పాల్గొన్నారు. గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను భూభారతితో పరిష్కరించుకోవచ్చన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఆయన కోరారు. వేరువేరుగా జరిగిన ఈ సదస్సులో డిప్యూటీ తాహసిల్దార్ సందీప్, ఆర్ఐ భాస్కర్, జూనియర్ అసిస్టెంట్లు, సీనియర్ అసిస్టెంట్లు తదితరులు, పాల్గొన్నారు.



## ఇండ్ల పంపిణీపై అసత్య ఆరోపణలు తగదు



**ములుగు ప్రతినిధి, (నినాదం):** ఇందిరమ్మ ఇండ్ల పంపిణిపై అసత్య ఆరోపణలు చేస్తే తగిన బుద్ది చెప్తామని కాల్వపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు సిద్దబోయిన శ్రీనివాస్, బిసి సెల్ మండల అధ్యక్షులు ఆశడపు మల్లయ్య అన్నారు. తాడ్వాయి మండల%శీ% కాల్వపల్లిలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్టంలో రెండు సార్లు బి ఆర్ ఎం పార్టీ అధికారంలోకి వచ్చిందని తెలంగాణ రాష్ట్రంలో ఎన్ని ఇండ్లు ఇచ్చారో నిరూపణ చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్ఠాత్మకంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కావాలనే ప్రభుత్వంపై బురద జల్లడం సరైన పద్ధతి కాదన్నారు. మండలంలో అత్యంత వెనుకబడ్డ కాల్వపల్లిలో నిరుపేదలకు 49 ఇండ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం కాల్వపల్లిలో పది సంవత్సరాల కాలంలో ఒక్క ఇల్లు కూడ ఇవ్వలేదని విమర్శించారు. ములుగు నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లతో పాటుగా ఐ.టి.డి.ఏ. తరుపున 1500 ఇండ్లను మంజూరు చేపించిన ఘనత మంత్రి సీతక్కకు దక్కుతుం దన్నారు. నిరంతరం ప్రజా సేవ కోసం పరితపిస్తూ ములుగు నియోజకవర్గానికి 5000 ఇందిరమ్మ ఇండ్లను తీసుకు వచ్చిందని, మంత్రి సీతక్క కీర్తిని, పేరును చూసి ఓర్వలేని నాయకులు కుటిల రాజకీయాలు చేస్తున్నారని, ఇందిరమ్మ ఇండ్ల విషయం లో అవినీతి జరిగితే నిరూపించాలని వాస్తవాలు తెలుసు కోకుండా తప్పుడు వార్తలు ప్రచారం చేయడం సరికాదన్నారు. ప్రజాసంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వ ప్రజా పాలనను, మంత్రి సీతక్కను కావాలని విమర్శిస్తే సహించేది లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ ఉపాధ్యక్షులు దుబాసి సుధాకర్, ఎస్ టీ సెల్ నాయకులు పురుషోత్తం, నారాయణ, కుర్రి సమ్మయ్య, కొప్పుల కార్తీక్ ఆదివాసీ, పిరిల శ్రవణ్ ఆదివాసీ, కుడుముల సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త కూతుర్ల కర్ణవేదనంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే



**మహాముత్తారం, జూన్ 13, (నినాదం న్యూస్):** ప్రస్తుత కాలంలో పొలిటికల్ లీడర్లు ఎలక్షన్ టైంలోనే ఓట్ల కోసం ప్రతి ఇంటిగడప తడతారు. మీ కుటుంబానికి పెద్ద కొడుకులా ఉంటాం.. అన్ని విధాలా ఆదుకుంటామని చెబుతుంటారు. ఇక ఆ తరువాత అధికారంలోకి వచ్చినా.. రాకపోయినా.. మళ్లీ ఆ పేదింటి వైపు కానీ కార్యకర్తల ఇంటి వైపు కానీ కన్నెత్తి చూడరు. నమ్ముకున్న కార్యకర్తలైతే తమ గోడు చెప్పుకోవడం తప్ప కనీసం వారి అవసరాలు తీర్చరు. ఇది నేటి సమాజంలో జరుగుతూనే ఉంది. కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా ఓ మాజీ ఎమ్మెల్యే తన పార్టీ కార్యకర్త కూతుర్ల కర్ణవేదన కార్యక్రమంలో మేనమామ స్థానంలో కూర్చొండి వేడుకను పూర్తి చేశారు. మంథని నియోజకవర్గంలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన జర్పుల ప్రమీల- విజేందర్ దంపతుల కుమార్తెలు రాజేశ్వరీ, స్వర్ణలతల కర్ణవేదన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆ ఇద్దరు చిన్నారులకు మేనమామలా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్-శైలజ దంపతులు ముందుండి కర్ణవేదన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరిపించారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



**నర్సంపేట, జూన్ 13(నినాదం):** నర్సంపేట పట్టణానికి చెందిన 8వ వార్డు వాస్తవ్యులు, మున్నూరు కాపు సంఘం నర్సంపేట పట్టణ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేల్పుల సాంబయ్య శుక్రవారం మరణించడం జరిగింది. సాంబయ్య పార్థీహదేహం పై టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ పూలమాల వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, దూడేల సాంబయ్య, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ కార్యదర్శి నాడెం నాగేశ్వర్లు, నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షులు డిష్ బాబా, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, 8వ వార్డు అధ్యక్షులు గీరగాని రమేష్, 16వ వార్డు అధ్యక్షులు భానాల శ్రీనివాస్, 20వ వార్డు అధ్యక్షులు రామగోని శ్రీనివాస్, 23వ వార్డు అధ్యక్షులు పెద్దపెల్లి శ్రీనివాస్, బీరం భరత్ రెడ్డి, ముత్యాల వీరాస్వామి, దేశి సాయి పటేల్, గట్టు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రగతి చక్ర పురస్కారాల ప్రధానం



**చింతపల్లి, జూన్ 13 (నినాదం న్యూస్):** దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఉత్తమ సేవలను అందించిన వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు శుక్రవారం ప్రగతి చక్ర పురస్కారాలను డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు అందజేశారు. డిపోలో పనిచేస్తూ ఉత్తమ సేవలందించిన కండక్టర్ లు, డ్రైవర్, టిమ్ డ్రైవర్ లు, మెకానిక్‌లు, శ్రామికులకు ప్రగతి చక్ర అవార్డులను ప్రధానం చేశారు. అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా డిపోలో పనిచేయుచున్న ఆర్టీసీ డ్రైవర్ ఎం. శంకర్ నాయక్ కూతురు నందు, జె ఇ ఇ. మెయిన్స్ లో 1956 వ ర్యాంక్ సాధించడం, బురానుద్దీన్ కుమారుడైన మహమ్మద్ ఫర్హాన్ మండల స్థాయిలో పదవ తరగతిలో ప్రథమ స్థానం పొందడం పట్ల డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు వారిని అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎఫ్ తో పాటు సంస్థ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

### • జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్



**ములుగు ప్రతినిధి, (నినాదం):** అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేయడం జరుగుతుందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని రైతు వేదికలో బండారుపల్లి, జీవంతరావుపల్లి, ములుగులోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు జరిగితే చాలా మంది పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని తెలిపారు . గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కరికి ఇళ్లు మంజూరీ చేయలేదని, డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో మోసం చేశారన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి సీతక్క కృషితో ములుగు నియోజకవర్గానికి 3500 ఇళ్లతో పాటు అదనంగా ఇంకో 1500 ఇళ్లను మంజూరు చేపించారని ఆయన అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన ప్రతిఒక్కరు తొందరగా ఇల్లు కట్టుకోవాలని సూచించారు రాష్ట్రంలో మొదట ఇందిరమ్మ ఇళ్లు పూర్తి చేసి మంత్రి సీతక్క కు పేరు తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జనగం సంపత్ , ఎంపీడీవో రామకృష్ణ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి , కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు బోడ రఘు, ఎస్సి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓరుగంటి అనిల్ ,మైనారిటీ సెల్ నాయకులు షకీల్ , జాఫర్ ,పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బోడ సతీష్, ములుగు పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అభినయ్ చారి ,బండారుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్న ,మాజీ ఉప సర్పంచ్ దొంగరి మహేందర్ , యూత్ నాయకులు గూడెపు రాకేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ భూములను పరిశీలించిన పురావస్తు శాఖాధికారులు



### • ఆలయ పునఃనిర్మాణానికి చర్యలు
### • పురావస్తుశాఖ అధికారి ఏడీ మల్లునాయక్

**వరంగల్, జూన్ 13 (నినాదం న్యూస్) :** వరంగల్ జిల్లా ఖానాపురం మండలం ధర్మరావుపేట శివారు బాలుతండ గ్రామంలో గల త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయ భూములు ఆక్రమణకు గురయ్యాయని , ఆలయ భూములను పరిరక్షించాల్సిన ఇటివల జిల్లా అధికారులకు ఇటివల గ్రామస్థులు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈమేరకు శుక్రవారం పురావస్తుశాఖ అధికారి ఏడీ మల్లునాయక్ త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకున్నారు. ఆలయ భూములను పరిశీలించారు. సుమారు 89 ఏకరాల భూమి అక్రమణకు గురైనట్లు గ్రామస్థులు పురావస్తుశాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్ళారు. త్రికూట త్రిలింగేశ్వరస్వామి ప్రధాన ఆలయం ,కొంత దూరంలో నలు వైపుల ఉప ఆలయాలు ఉన్నాయి. ఆలయ భూమి మొత్తంలో కనీసం ప్రధాన ఆలయం ,ఉప ఆలయాలకు చుట్టూ ఉన్న భూమికి హద్దులు ఏర్పాటు చేసి ఆలయానికి అప్పగించాలని అధికారులను గ్రామస్థులు కోరారు. సుమారు1245లో కాకతీయ రాజులు నిర్మించిన శ్రీ త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయం ఒకే ఆలయం మూడుదిక్కుల మూడు శివలింగాలు కలిగి ఉండడం దేశంలోనే ప్రత్యేకత స్థానం కలిగి ఉంది. ఆలయం నలువైపుల నాలుగు శక్తి ఉప ఆలయాలు ఉన్నాయి. పురాతన ఆలయమైన త్రికూట త్రిలింగేశ్వరస్వామి ఆలయం అభివృద్ధికి పురావస్తుశాఖ దృష్టి సారించాలని గ్రామస్థులు ఈసందర్భంగా కోరారు.పురావస్తు శాఖ అధికారి ఏడి మల్లు నాయక్ మాట్లాడుతూ పురాతన ఆలయం అభివృద్ధి ,ఆలయపునఃనిర్మాణానికి ప్రభుత్వంతో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఆలయ భూములకు సంబందించి మాశాఖ పరిధిలో లేదని , ఆలయ భూమి వివరాలు రెవిన్యూ అధికారులు సర్వే జరిపి నిర్థారిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు బానోత్ బాలక్రిష్ణ , గుగులోత్ శ్రీను ,బోడ వెంకన్న ,తెజావత్ లాలు, తెజావత్ దామోదర్ , పిల్లలమర్రి ఈర్య ,భూక్యలాలు ,గుగులోత్ రమేష్ ,జి.కిషన్ ,జి.రెడ్యా ,మంగ్యా ,అలువాల కిరణ్ ,కదిరె ఏల్లగౌడ్ తదితరులు ఉన్నారు.

# క్షయ నివారణపై అవగాహన శిబిరం



**హుజూర్‌నగర్, జూన్ 13(నినాదం న్యూస్):** క్షయ వ్యాధి పట్ల ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ వి.నరేష్ అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా గరిడే పల్లి మండలం లచ్యతండా గ్రామంలో క్షయ నివారణ పై అవగాహన శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు,ఆకలి మందగించడం,బరువు తగ్గిపోవడం,రాత్రిపూట జ్వరం రావడం,దగ్గినప్పుడు రక్తం పడడం ఇటువంటి లక్షణాలు ఉన్నవారు మరియు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడేవారు. తప్పకుండా తెమడ పరీక్షలు చేయించుకోవాలి అన్నారు. ముందస్తుగా వ్యాధిని గుర్తించి ఆరు నెలల పాటు మందులు వాడితే వ్యాధి తగ్గిపోతుందని లేకపోతే ప్రాణాంతకం అవుతుందని అన్నారు. లక్షణాలు ఉన్నట్లయితే తప్పనిసరిగా పరీక్షలు చేయించుకోవాలన్నారు. వ్యాధి నిర్ధారణ జరిగినట్లయితే వీరికి ఉచితంగా ఆరు నెలల పాటు మందులు ఇచ్చి పోషకాహార కిట్టును కూడా అందజేస్తామన్నారు.సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. డెంగ్యూ,మలేరియా, చికెన్ గునియా, మెదడువాపు, ఫైలేరియా వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని దోమలు వృద్ధి చెందకుండా చూసుకోవాలన్నారు.ఫ్రైడే డ్రైడే పాటించి ఇంటి చుట్టుపక్కల మురికి నీటి ఆవాసాలు లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎన్ అంజయ్య గౌడ్,ఎంఎల్ హెచ్ పి అశోక్ ఎల్ టి ఉపేందర్,పంచాయతీ కార్యదర్శి సుధాకర్,ఏఎన్ఎం సైదమ్మ,ఆశా కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం అమ్మకాలపై.. కళ్ళు మూసుకున్నారా?

### • హద్దు మీరుతున్న మందుబాబుల వీరంగాలు
### • చోద్యం చూస్తున్న అబ్కారీ శాఖ అధికారులు
### • ఎక్సైజ్ అధికారుల తీరుపై రాచాల ఫైర్



**వనపర్తి ప్రతినిధి, జూన్ 13 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లాలో భోజనం హోటళ్లలో చట్ట విరుద్ధంగా మద్యం అమ్మకాలు జరుగుతున్న కూడా కళ్ళు మూసుకొని చోద్యం చూస్తున్నారా? అని బీసీ పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఎక్సైజ్ అధికారుల తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈమేరకు శుక్రవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్ ను కలిసి అక్రమ మద్యం అమ్మకాలపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భోజనం పేరుతో హోటళ్లు నడుపుతున్న కొందరు గుట్టు చప్పుడు కాకుండా మద్యం అమ్మకాలను అక్రమంగా నిర్వహిస్తున్నారని, కట్టడి చేసి కఠిన చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిమ్మకు నిరెత్తనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. స్వయంగా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఈ విధంగా అక్రమ మద్యం అమ్మకాలు భోజన హోటళ్లలో జరుగుతుంటే మిగతా జిల్లాల పరిస్థితి ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు. హోటళ్లలో అక్రమ మద్యం దందా కొనసాగుతుండటంతో మహిళలు, సాధారణ పౌరులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. అక్రమ మద్యం అమ్మకాల వల్ల మందుబాబులు తాగిన మైకంలో వీరంగం సృష్టించిన సంఘటనలు కూడా జిల్లాలో చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. మహిళలు భోజనం చేయడానికి హోటళ్లకు వెళ్లాలంటే జంకుతున్నారని, ఈ తతంగం జిల్లాలో కొనసాగుతున్న విషయం అధికారులకు తెలిసిన కూడా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఇప్పటికైనా రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించి నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో బీసీ పొలిటికల్ జేఏసీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పాండురంగ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు గూడుషా, వనపర్తి పట్టణ అధ్యక్షుడు దేవర శివ, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు ప్రహరీ నిర్మించండి

### • అధికారులను కోరిన మెకానిక్ శ్రీను



**వనపర్తి ప్రతినిధి, జూన్ 13 (నినాదం న్యూస్):** వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడను నిర్మించాలని 22వ వార్డు నాయకుడు మెకానిక్ శ్రీను అధికారులను కోరారు. శుక్రవారం ఆయన పాఠశాల ప్రహరీ గోడను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఇక్కడ ప్రహరీ గోడ ఏడు ఫీట్ల ఎత్తు వరకు ఉండేదని, ఆ గోడ శిథిలావస్థకు చేరడంతో అప్పటి అధికారులు కూల్చివేశారని చెప్పారు. నూతనంగా కాంపౌండ్ గోడను నిర్మిస్తామని అధికారులు హామీ ఇచ్చారని కానీ నేటి వరకు ప్రహరీ గోడ నిర్మించలేదని ఆయన అన్నారు. ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థులకు పాఠశాలలో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని చెప్పారు. పాఠశాలకు ప్రహరీ గోడ ఉంటే విద్యార్థులకు భద్రత ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ యాదవ్, శ్రీనివాసులు, గౌనికాడి యాదయ్య, వెంకటేష్, బీచ్పల్లి యాదవ్, జంగన్న తదితరులు పాల్గొన్నారు.

## బొంతు రామ్మోహన్‌కు శుభాకాంక్షలు తెలిపిన సింగిరెడ్డి వెంకట్ రెడ్డి

**నాచారం, జూన్13 (నినాదం న్యూస్) :** చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి వెంకట్ రెడ్డి టీపీసీసీ ఉపాధ్యక్షులుగా నియమితులైన బొంతు రామ్మోహన్ ని కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సుజిత్ రెడ్డి, కోశాధికారి శ్రీనివాస్ గుప్తా, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ సింగరేణి కాలరీస్ డైరెక్టర్‌గా బదిలీ

- ఘనంగా వీడ్కోలు పలికిన అధికారులు సిబ్బంది



**మేడ్చల్‌మల్కాజ్‌గిరి, జూన్13(నినాదం న్యూస్) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ పోట్రు సింగరేణి కాలరీస్ డైరెక్టరుగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లారెవెన్యూ సిబ్బంది ఆయనను ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. గౌతం పొట్రు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరుగా 2023 అక్టోబరు 13న బాధ్యతలు స్వీకరించి ఒక సంవత్సరం ఎనిమిది నెలలు విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్లు రాధికా గుప్తా, విజేయందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, కలెక్టరేట్ ఎఓ రాంమోహన్, ఆర్‌డిఓలు ఉపేందర్ రెడ్డి, శ్యామ్ ప్రకాష్, జిల్లాలోని తహశీల్లార్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు జ్ఞాపికను అందించి శాలువాలు కప్పి పూలమొక్కలు, పూలబోకేలతో ఘనంగా సత్కరించి ఘనంగా విడ్కోలు పలికారు.

## స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలి

- ఎంపీకి బీజేపీ నాయకుల వినతి పత్రం

**అల్వాల్, జూన్13(నినాదం న్యూస్) :** నేరేడ్‌మెట్ కార్పొరేటర్ మీనా ఉపేందర్ రెడ్డి విజ్ఞప్తి మెరకు, నేరేడ్‌మెట్ డివిజన్‌లోని అమ్ముగూడలో ఉన్న ప్రభుత్వ భూమిపై స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు కోసం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు వినతిపత్రం అందజేసిన బిజెపి నాయకులు మల్కాజిగిరి నియోజకవర్గంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ లేని దృష్ట్యా, అమ్ముగూడలో ఏర్పాటు చేస్తే ప్రజలకు ఎంతోమేరు జరుగుతుందని ఎంపీ ఈటెల కు కోరారు. ఎంపీ సానుకూలంగా స్పందించి , వెంటనే కలెక్టర్‌తో చర్చించి అవసరమైన చర్యలు తీసుకుంటాను. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి బీజేపీ సీనియర్



నాయకుడు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, మల్లిక, శ్యామ్, అకారం సాయి నిర్వహించారు.

## రామచంద్ర నాయక్‌కు ఘన సన్మానం




**మహేశ్వరం, జూన్ 13 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్రం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రామచంద్ర నాయక్ కు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీ మాజీ మంత్రి ధారావత్ రవీందర్ నాయక్, స్థానిక కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భారత్ గోర్ బంజారా సేవ సమితి రాష్ట్ర చైర్మన్ డాక్టర్ జగన్ నాయక్ విస్లావత్, గిరిజన శక్తి అధ్యక్షులు వెంకటేష్ చౌహాన్, స్థానిక నాయకులు రాజేష్ నాయక్, నాగేష్ నాయక్ లతో కలిసి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరిస్తూ, పుష్పగుచ్చం అందజేస్తూ ప్రత్యేక అభినందనలు తెలుపుతూ, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం అమలు చేస్తుందని అందుకే కులగణన చేసి బడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. కొత్తగా మంత్రి పదవులు చేపట్టిన వివేక్ వెంకటస్వామి, శ్రీహరి, లక్ష్మణ్ లకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కేసి వేణుగోపాల్, ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ సందర్శనం నిత్య కృత్యం కావాలి

- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ
- బాలాజీ నిర్మాణ సంస్థ వారి నూతన నిర్మాణ ప్రాజెక్ట్ బ్రోచర్ ఆవిష్కరణ

**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ఆలయాల వెనుక ఉన్న రహస్యాలు అలాగే ఆలయ సందర్శనం వెనుక ఉన్న ఆరోగ్య రహస్యాలు ఎన్నో వున్నాయని, రోజువారీ ఆలయ సందర్శనను నిత్య జీవితంలో ఒక భాగంగా చెసుకోమని భారతీయ ఆధ్యాత్మిక తత్వం చెబుతోందని అలాంటి ఆలయాల సంరక్షణ కొరకు దాతల సహకారం ఎంతో అవసరమని పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. శుక్రవారం బాలాజీ నిర్మాణ సంస్థ వారు హాఫీజ్పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీలో గల శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధి పనులకు రూ.50 పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. అనంతరం బాలాజీ నిర్మాణ సంస్థ వారి నూతన నిర్మాణ ప్రాజెక్ట్ బ్రోచర్ ను ఆరెకపూడి గాంధీ విడుదల చేసారు. తదనంతరం గాంధీ మాట్లాడుతూ బాలాజీ సంస్థ వారి నూతన నిర్మాణ ప్రాజెక్ట్ బ్రోచర్ ను విడుదల చేయడం చాలా సంతోషకరమైన విషయమని అన్నారు. అదేవిధంగా బాలాజీ సంస్థ వారు హుడా కాలనీలో గల శ్రీ ఎల్లమ్మ దేవాలయం అభివృద్ధి పనులకు 50 వేల రూపాయలను వితరణగా ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయమన్నారు. దేవాలయం అభివృద్ధికి కృషి చేయాలని, వ్యాపార రంగాలు లాభార్జనతో పాటు సమాజంకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడం పట్ల బాలాజీ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కొండ విజయ్ కుమార్, డైరెక్టర్ సంతోష్ లింగంపల్లిలను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మనోహర్ గౌడ్, రెడ్డి, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలు

- ఆలయాల అభివృద్ధికి కృషి
- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, జూన్13 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం కొంపల్లి మున్సిపాలిటీ జయభేరి పార్క్ కాలనీలోని శ్రీ సీతారామ సంజీవని అంజనేయస్వామి దేవాలయంలో శ్రీ ఆంజనేయ స్వామి వారిని ప్రతిష్టించి నేటితో మండలం (41 రోజులు) పూర్తవుతున్న సందర్భంగా నిర్వహించిన అభిషేక, హోమ కార్యక్ర మానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అంజనీపుత్ర హనుమాన్ కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవాలయాలు మానసిక ప్రశాంతతకు నిలయాలని పేర్కొన్నారు. ఆలయాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అంజనీ సుతుడు ఆంజనేయుడు లక్ష్మణుడిని కాపాడేందుకు సంజీవని తీసుకొచ్చాడని, అంతటి పరాక్రమవంతుడైన ఆంజనేయుడు తిరిగి జయభేరి నందు సంజీవని ఆంజనేయుడిగా ప్రతిష్ఠించబడ్డాడని, స్వామివారి దయతో ప్రజలంతా ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలం యాదవ్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు వాసుదేవా రెడ్డి, జీవన్ రెడ్డి, వినోద్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, నరసింహారెడ్డి, రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, బాగా రెడ్డి, మన్మోహన్ పాండే, సుభాష్, సీతారామరాజు, పివిఎస్ఎన్ రాజు, శేఖర్ రెడ్డి, గిరి, శ్రీధర్ రెడ్డి, కాలనీ వాసులు పాల్గొన్నారు.



## మెయిన్ రోడ్‌పై మురికి నీరు

- జర పట్టించుకోండి సార్



**అల్వాల్, జూన్ 13 (నినాదం న్యూస్) :** మచ్చ బోలారం డివిజన్ లోని ఎంజి నగర్ స్మశాన వాటికలో ఉన్న మ్యాన్ హోల్ నుండి డ్రైన్ నీరు పొంగిపొరలుతు కాలనీ లో కి వొస్తునాయి, పైప్ లైన్ లేక కొన్నాళ్ళు నుంచి సమస్య ఉంటె, 6 నెలల క్రితం కార్పొరేటర్ జితేందర్ నాథ్ నిధులు విడుదల చేయించి కొత్త లైన్ వేయించారు. అది కొద్ది రోజులకే మ్యాన్‌హోల్స్ బ్లాక్ అయ్యి భయట కి వోచి కాలనీ లో కి ప్రవహిస్తునాయి స్టానికులు ఫిర్యాదు చేశారు. వాటర్ వర్క్స్ మేనేజర్ సుజయ్ కి ఎన్నో సర్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోయారు. వర్ష కాలం వొస్తుంది అని నిర్లక్షంగా సమాధానం చెప్తున్నారని కాల్రు అన్న వొచ్చేది వర్ష కాలం జబ్బులపాలు అయ్యేఅవకాశం ఉంది అని అందుకాను తక్షణమే చర్యలు ఏ పట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు

## అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

- కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్

**అల్వాల్, జూన్13 (నినాదం న్యూస్) :** మచ్చ బొల్లారం డివిజన్ లోని వివిధ కాలనీలో పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ఆదేశానుసారంకూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ కు కార్పొరేటర్ వినతిపత్రం అందజేశారు. డ్రైనేజీ రిపేర్. మ్యాన్ హూన్ పనులు. వాటర్ డ్రైన్ బాక్స్ పనులకు. సిసి రోడ్ గాను భారీ వర్షాల వల్ల మెయిన్ రోడ్ ల గుంతల గుంతలతో ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారని తక్షణమే నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సురేందర్ రెడ్డి,



వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

## కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన, అభివృద్ధి

- కొలను హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్, జూన్13 (నినాదం న్యూస్) :** కార్పోరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అనుభవిద్యులైన శిక్షణ పొందిన అధ్యాపకులచే విద్య బోధన అందించడంతోపాటు విద్యార్థులకు కావాల్సిన మౌలిక సదుపా యాలు కల్పించి అభివృద్ధి చేస్తున్నామని కొలను హనుమంత రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో మనబడి కార్యక్ర మాన్ని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిందని కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళి కాబద్ధంగా నిర్వహించాలని ఇచ్చిన ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి సూచనల మేరకు 127 డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బి.శివ కుమార్ ఆధ్వర్యంలో గురుమూర్తి నగర్ పాఠశాలలో నిర్వహించారు. అనంతరం హనుమంత రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు కావలసిన నోటుబుక్కులు, పాఠ్యపుస్త కాలను, విద్యార్థులు కూర్చోడానికి కార్పొరేట్ స్థాయి బెంచులు సమకూర్చడంతో పాటు ప్రైవేట్ పాఠశాలలలకు ఏ మాత్రం తీసిపోకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడమే కాంగ్రె స్ ప్రభుత్వ ధ్యేయంగా ఆయన వివరించారు. పాఠశాల కరస్పాం డెంట్ చంద్రయ్య, నాగ వాణి ,రాఘవేంద్ర రెడ్డి పాఠశాల లో చదువుతున విద్యార్థులకు త్రాగు నీటి కోసం మినరల్ వాటర్ ప్లాంట్, బోర్ వెల్, స్కూల్ షెడ్ ఏర్పాటు చేయాలని కోరారు. పొద్దునే స్కూల్ ప్రేయర్ గురించి మైక్ సెట్ ఈ మౌలిక సదుపాయాలు గురించి కోలన్ హనుమంత్ రెడ్డి కి కరస్పాండెంట్ వినతి పత్రం అందజేశారు. తక్షణమే స్పందించిన హనుమంత రెడ్డి సంబంధించిన అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత తొందరలో అమలు చేయాలి అని ఆదేశించరు. బడిబాట కార్యక్రమంలో భాగంగా హనుమంత రెడ్డి చిన్నపిల్లలకు అక్షర అభ్యాసం చేయించి పాఠ్యపుస్తకాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జయరాం, డివిజన్ అధ్యక్షులు గణేష్, లాయక్ , సోషల్ మీడియా కోఆర్డినేటర్ తైలం శ్రీనివాస్, మైనార్టీ అధ్యక్షులు డివిజన్ ఉస్మాన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భాస్కర్ రెడ్డి, ఎల్లయ్య, నయీమ్, గురుమూర్తి నగర్ సొసైటీ నుండి రాణి, హర్షద్, ఓంకార్ రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, భాస్కర్ చారి, వెంకటేష్, శ్యామ్ సుందర్, సల్మాన్, డివిజన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి రాణి, జానకి, భాగ్య, లక్ష్మి రెడ్డి, ఆరిఫ్, అప్సర్ పాల్గొన్నారు.




## గ్రంథాలయ సంస్థ చైర్మన్‌ను కలిసిన జవహర్‌నగర్ నేతలు



**జవహర్ నగర్, జూన్13 (నినాదం న్యూస్):** గ్రంథాలయ సంస్థ చైర్మన్ కసిరెడ్డి ఉపేందర్రెడ్డిని జవహర్ నగర్ నాయకులు కలిశారు. ఈ మేరకు శుక్రవారం జవహర్ నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్కూరి రమేష్ ఆధ్వర్యంలో కేసీరెడ్డిని మర్యాదపూర్వంగా కలిసి పలు సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కిష్టయ్య, నాయకులు ప్రదీప్, తుపాకుల యాదగిరి పాల్గొన్నారు.

## కుషాయిగూడ కూరగాయల మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

**నాచారం, జూన్ 13 ( నినాదం న్యూస్ ) :** కుషాయిగూడ లోని కూరగాయల మార్కెట్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ ను కోరిన ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, చర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. కాప్రా సర్కిల్ లోని కుషాయిగూడ కూరగాయల మార్కెట్‌లో పైకప్పు మరమ్మత్తు, పెయింటింగ్, అలాగే సిమెంట్ రోడ్డు పనులకు నిధులను కేటాయించాలని కోరారు. మార్కెట్‌లో వ్యాపారం చేసే వ్యాపారుల నుంచి నాకు అనేక వినతులు వచ్చాయని తెలిపారు. పైకప్పు పాడైంది, వర్షాకాలంలో నీరు కారుతుంది. మార్కెట్ నిర్మించినప్పుడు చేసిన పెయింటింగ్ కూడా పాడైంది. మార్కెట్‌లోని రోడ్లు చెడిపోవటం వల్ల వ్యాపారులకు, కొనుగోలు దారులకు అసౌకర్యం కలుగుతోంది. కుషాయిగూడ హోల్ సేల్ కాంటా మరియు చిరు వ్యాపారుల సమస్యలు శాశ్వత పరిష్కారానికి కృషి చేయాలని వారు కోరారు.



## చర్లపల్లి డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా : ఎమ్మెల్యే



**నాచారం, జూన్ 13 ( నినాదం న్యూస్ ) :** చర్లపల్లి డివిజన్ నీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎమ్మెల్యే చర్లపల్లి డివిజన్ పరిధిలోని కుషాయిగూడ, వి .యన్ రెడ్డి నగర్, సాయి కృష్ణ ఎంక్లేవ్ , శివ సాయి నగర్, న్యూ వాసవి శివ నగర్, వైష్ణవి ఎంక్లేవ్ , సోనియా గాంధీ నగర్, డిసి కాలనీ, చర్లపల్లి విలేజ్, బి.యన్ రెడ్డి నగర్ లో మంజూరు చేయించిన పలు అభివృద్ధి కార్యక్రమాల పనులను పరిశీలించడానికి కాలనీల సమస్య పరిష్కారానికి అధికారులతో కలిసి పర్యటించారు. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వాటర్ వర్క్స్ మరియు జిహెచ్ఎంసి పరిధిలోని అన్ని పనులను ఎమ్మెల్యే పరిశీలించారు. పార్టీలకు అతీతంగా ఉప్పల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


## జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతిపత్రం అందజేత



**మహేశ్వరం, జూన్ 13 (నినాదం న్యూస్) :** కల్వకుర్తి నియోజకవర్గం మాడ్గుల మండల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ను హైదరాబాదులోని ఆయన నివాసంలో మాడ్గుల మండల జర్నలిస్టులు కలిసి వినతి పత్రం అందజేశారు. మేరకు ఎమ్మెల్యేకు అందజేసిన వినతి పత్రంలో మండల జర్నలిస్టులు యేండ్ల తరబడి ఇండ్ల స్థలాల కోసం స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే యడ్మ కిష్టారెడ్డిని, మాజీ ఎమ్మెల్యే వంశీ చందు రెడ్డిని, తాజా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ని సీనియర్ జర్నలిస్టులు పలుమార్లు కలిసి వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం శూన్యమని మీరైనా మా యందు దయ ఉంచి ఇండ్ల స్థలాలు మంజూరు చేయించాలని వారు ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నట్టు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పంజుగుల రాజు, చాట్ల యాదగిరి, కట్ట జంగయ్య, బావండ్లపల్లి నరసింహ, నాయకులు మాడ్గుల తాజా మాజీ ఎంపీటీసీ కొత్త పాండు గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జగన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగారం మున్సిపల్ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళిక సమావేశం

**కీసర ప్రతినిధి, జూన్ 13, (నినాదం న్యూస్) :** మేడ్చల్ జిల్లా, కీసర మండలం, నాగారం మున్సిపల్ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళికలో భాగంగా.. నాగారం మున్సిపల్ పరిధిలోని రచ్చ రామ్ రెడ్డి గార్డెన్స్ లో మహిళలకు తడి, పొడి చెత్త పై అవగాహన కల్పించడం జరిగినది. రోజు వారి కార్యక్రమాలలో మిగిలిన తడి చెత్తను తన ఇంటిలోనే కంపోస్ట్ ఎరువు తయారు చేయు విధానాన్ని అవగాహన కల్పించనైనది. జాతీయ పోషక ఆహార సమస్త వారి ప్రతినిధి ఆధ్వర్యంలో రోజువారి పోషక ఆహార విలువలపై అవగాహన కల్పించనైనది. స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో తయారు చేసిన ఉత్పత్తులను మేళాలో ప్రదర్శించినైనది. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని రాంపల్లిలోని మూడవవ వార్డ్ డి ఎస్ ఆర్ ఎనక్లేవ్ లో నాలా క్లీనింగ్ చేయనైనది. రాంపల్లి వార్డు కార్యాలయంలో సిబ్బందికి హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నది. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్. భాస్కర్ రెడ్డి, మేనేజర్ బి. సురేష్ రెడ్డి, జాతీయ పోషక ఆహార నుండి ఋషికేష్, మెప్మా ఎడిఎంసీ నరసింహ, మెప్మా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మహిళా కమిషన్ చైర్మెన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇంగిలే రామారావు



**జమ్మికుంట, జూన్ 13 (నినాదం న్యూస్) :** తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద ను హైదరాబాద్ లోని తన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఇల్లంతకుంట మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవ స్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు. ఈ సం దర్భంగా రామారావు మాట్లాడుతూ, మహి ళా కమిషన్ చైర్మన్ శారద జన్మదిన పురస్క రించుకొని వారిని మర్యాదపూర్వ కంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలి యజేసి శాలువాతో సన్మానం చేసి శ్రీ సీతా రామ చంద్రస్వామి దేవస్థానం యొక్క చిత్రపటం లడ్డు స్వామివారి ముత్యాల తలం బ్రాలు అందజేయడం జరిగిందని తెలిపారు. మహిళా కమిషన్ చైర్మన్ ని ఒకసారి అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లంతకుంట శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థాన దర్శనం కోసం రావాల్సిందిగా ఆహ్వానిం చడం జరిగిందని అన్నారు . ఈ కార్యక్ర మంలో ధర్మకర్త గోడిశాల పరమేష్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సలీం, ఎండి లాల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి



- జమ్మికుంట తహసీల్దార్ నల్ల వెంకట్ రెడ్డి

**జమ్మికుంట, జూన్ 13 (నినాదం న్యూస్) :** రైతుల సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి పోర్టల్ ను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని దీనిపై ప్రజలకు గతంలోని అవగాహన కల్పించామని గతంలో ఉన్న సమస్యలను పరిష్కరించ డానికి భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామని జమ్మికుంట తహసిల్దార్ నల్ల వెంకటరెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదే శాల మేరకు భూభారతి రెవెన్యూ సదస్సు లను మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని ఈ సదస్సు లలో రైతులు ప్రజలు తమకు ఉన్న సమ స్యలను దరఖాస్తు రూపంలో అందిస్తున్నారని ఆయన తెలిపారు. అందులో భాగంగా శుక్రవారం మండలం లోని సైదాబాద్ గ్రామం లో భూ భారతి రెవెన్యూ సదస్సు ఏర్పాటు చేయగా గ్రామస్తులు రైతులు 139 దరఖా స్తులు అందించారని వాటిని పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని ఆయన తెలిపా రు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్లు గడ్డం శంకర్ సత్యనారాయణ ఎం పి ఎస్ ఓ రమేష్ సర్వేయర్ మనోజ్ తోపాటు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగైలేశ్వర్‌ను సన్మానించిన టీఎన్జీవోస్ సంఘం



**కరీంనగర్, జూన్ 13(నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారిగా పనిచేస్తున్న యం. నాగైలేశ్వర్ ఇటీవల డిప్యూటీ డైరెక్టర్ పదవికి పదోన్నతి పొందిన సందర్భంగా, కరీంనగర్ జిల్లా జేఏసీ చైర్మన్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం టీఎన్జీవోస్ అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు ఆయనను వారి కార్యాలయంలో కలిసి శాలువ కప్పి, పుష్పగుచ్ఛము అందించి శుభాకాంక్షలు తెలిపారు. నాగైలేశ్వర్ కు పదోన్నతి లభించిన సందర్భంగా ఆయన మరింత ఉన్నత పదవులలోకి ఎదగాలని పాల్గొన్న సభ్యులందరూ ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు మడిపల్లి కాళీచరణ్, టీఎన్జీవో సంఘం కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, నాలుగవ తరగతి ఉద్యోగుల అధ్యక్ష కార్యదర్శులు రామస్వామి, సహాయ సాంఘిక సంక్షేమ అధికారులు విజయపాల్ రెడ్డి, తిరుపతి నాయక్, జిల్లా నాయకులు సభిత, సుద్దాల రాజయ్య, రాజేశ్వర్ రావు, వసతి గృహ అధికారుల సంఘం అధ్యక్షులు బోనాల రవి, సత్యం శైలజ వసతి గృహ సంక్షేమ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అనోజ్ బాబు వర్ధంతి సందర్భంగా స్పందనలో అన్నదానం




**జమ్మికుంట, జూన్ 13 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని శ్రీరాముల పల్లి గ్రామానికి చెందిన ఎదులాపురం వెంకటేష్ తన కొడుకు ఎదులాపురం అనోజ్ బాబు 11 వ వర్ధంతి సందర్భంగా జమ్మికుంట లోని స్పందన అనాధ ఆశ్రమంలో 25 కిలోల బియ్యం అందజేశారు. అనంతరం పిల్లలకు పండ్లు బిస్కెట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, 11 సంవత్సరాల క్రితం తన కుమారుడు మృతి చెందాడని అతని జ్ఞాపకార్థం అనాధాశ్రమంలో పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్లు పాలు పండ్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలు అనాధలు కారని ప్రేమగా చూసుకునే వారు ఉంటే ఎవరు కూడా అనాధలు కారని పిల్లలు భగవంతుడితో సమానమని వారికి కష్టం రాకుండా చూసుకుంటే ఆ భగవంతుడు మనల్ని కాపాడుతాడని ఉన్నాడు. ఈ కార్యక్రమంలో సురేష్ కుమార్ తో పాటు తదితరులున్నారు

# మహిళల ఆరోగ్యమే.. ఇంటి ఆరోగ్యం

- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్



**జమ్మికుంట, జూన్13 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సి.డి.ఏం.ఎ ఆదేశాల మేరకు 100రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మహిళలకు, పారిశుద్య కార్మికులకు ప్రత్యేక హెల్త్ క్యాంపు నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ డి.ఎం అండ్ హెచ్ వో చందు, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతాప్, మెప్మా జిల్లా మిషన్ కో-ఆర్డినేటర్ శ్రీవాణిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ హెల్త్ క్యాంపులో ప్రతి మహిళ, పారిశుద్య కార్మికులు వైద్య పరీక్షలు చేసుకోవాలన్నారు. ఈ వైద్య పరీక్షల్లో ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్యాంపు ఉదయం నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పెద్ద పెద్ద పట్టణంలోని ఆసుపత్రిలో వేలాది రూపాయలు వెచ్చించి ఓపికగా ఉంటారు. అదే విధంగా ఈ ప్రత్యేక హెల్త్ క్యాంపులో ప్రతి ఒక్కరు ఓపికగా ఉండి వైద్య పరీక్షలు నిర్వహించి ముందుకు తీసుకొని వెళ్ళాలన్నారు. మన ఆరోగ్యం మన ఓపిక అని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటి డి.ఎం. అండ్ హెచ్ వో చందు మాట్లాడుతూ ప్రత్యేకంగా మహిళలను దృష్టిలో పెట్టుకొని మహిళా వైద్యులతో ఈ క్యాంపు నిర్వహిస్తున్నామన్నారు. వచ్చే వ్యాధులను ముందుగా గుర్తించి వ్యాధిని అరికట్టాలన్నారు. ఈ వర్ష కాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రతి ఒక్కరు పరీక్షలు నిర్వ హించుకోవాలన్నారు. మహిళలో అధిక మరణాలు రొమ్ము క్యాన్సర్, ఎముకల క్యాన్సర్ లతో సంభవిస్తున్నాయన్నారు. వాటిని ముందుగా పరీక్షలు నిర్వహించి, చిన్న గాయం ఉన్న పరీక్షలు నిర్వహించు కుని, వచ్చే వ్యాధులను అరికట్టాలన్నారు. వైద్యులకు ఎటువంటి మొహమాటం లేకుండా వైద్య పరీక్షలు నిర్వహించుకోవాలన్నారు. మహిళల ఆరోగ్యం ఇంటికి రక్షణ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ జి రాజిరెడ్డి, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చందన, వైద్యులు హిమబిందు, మహోన్నత పటేల్, కంటి వైద్యులు జలధర్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, హెల్త్ సూపర్ వైజర్ రచన, అరుణల, మెప్మా సి.ఎల్ అర్పిలు మంజుల, జ్యోతి, ఏ. ఎన్ఎం లు రజిత, మంజుల, రాధ, సాజిద, కవిత మెప్మా అర్పిలు, సంఘ సభ్యులు, పారిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

## కరీంనగర్-తిరుపతి ట్రైన్‌కు కృషి చేసిన మంత్రి పొన్నంకు ధన్యవాదాలు : ప్రణవ్

**జమ్మికుంట, జూన్ 13 (నినాదం న్యూస్) :** జమ్మికుంట ప్రాంత ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సుదూర ప్రాంతాలకు వెళ్ళే క్రమంలో ప్రజల సౌకర్యార్థం కరీంనగర్ నుండి తిరుపతికి వెళ్ళే ట్రైన్ సదుపాయాన్ని వారానికి రెండు సార్లు నడిపేలా అనేక మార్లు కేంద్రానికి విజ్ఞాపన చేసి, కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్‌కు, కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవి,స్థానిక ఎంపీ బండి సంజయ్ కు హుజురాబాద్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపుతూ ఒక ప్రకటన విడుదల చేశారు హుజురాబాద్



కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్..గతంలో ఎంపీగా ఉన్న సమయంలో పొన్నం జమ్మికుంట రైల్వే స్టేషన్ అభివృద్ధికి కృషి చేశారని,కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్పుడు జమ్మికుంట రైల్వే స్టేషన్ ను మోడల్ రైల్వే స్టేషన్ గా మార్చి ఆధునీకరణ చేశారని అన్నారు.ప్రస్తుతం ఎంపీగా ఉన్న బండి సంజయ్ రైల్వే స్టేషన్ ల అభివృద్ధికి తగిన నిధులు తీసుకు రావాలని మరిన్ని ట్రైన్ సర్వీసులు జమ్మికుంట లో ఆగేలా చూడాలని,అలాగే నిత్యం ట్రాఫిక్ తో ఇబ్బంది పడుతున్న ఉప్పల్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నీ త్వరగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు.

## నైపుణ్య యువతే దేశ భవిత

- కెప్టెన్ డా.బుర్ర మధుసూదన్ రెడ్డి



**కరీంనగర్, జూన్ 13(నినాదం న్యూస్) :** యువశక్తి అత్యధికంగా ఉన్న భారతంలో నైపుణ్య యువత మాత్రమే దేశ ప్రగతికి ఊతం ఇస్తారని విశ్రాంత ప్రిన్సిపల్ కెప్టెన్ డా బుర్ర మధుసూదన్ రెడ్డి అన్నారు. నగర ఎలక్ట్రీషియన్లకు ఏర్పాటు చేసిన ఒక రోజు రీస్కిల్లింగ్-అప్స్కిల్లింగ్ కార్యశాలను ప్రారంభించి మాట్లాడుతూ, వృత్తి నైపుణ్యంతో కనీస శాస్త్ర అవగాహన తోడు కావాలని, యజమాని కుటుంబ భద్రత ప్రాధాన్యంగా భావించి నాణ్యమైన ఉత్పత్తులను వాడుతూ నమ్మకంగా పని చేయాలని కోరారు. ఎలక్ట్రీషియన్లు తమ కుటుంబ సంక్షేమంతో పాటు వారి పిల్లలకు మంచి గుణాలను అలవర్చుటకు తాము క్రమశిక్షణతో గడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్లకు సంబంధించిన పలు వృత్తిపరమైన సూచనలను ప్రముఖ ఎలక్ట్రికల్స్ నిపుణులు, ఉత్తమ శిక్షకులు కృష్ణారెడ్డి వివరించారు. విశిష్ట అతిథిగా కోల అన్నారెడ్డి మాట్లాడుతూ, తమ వృత్తిలో నిబద్ధతతో పని చేయాలని, మీ పేరు నమ్మకానికి చిరునామాగా ఉండాలని అన్నారు. ఏసి శిక్షణ పొందిన యువతకు సర్టిఫికెట్లు, టీ షర్టులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపీ నాయకులు శ్రీనివాస్‌తో పాటు 150 మంది ఎలక్ట్రీషియన్లు పాల్గొన్నారు. అనంతరం నిర్వహకులు అతిథులను ఘనంగా సన్మానించారు.

## నేడు జమ్మికుంటలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

**జమ్మికుంట, జూన్13 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలో నేడు ఉదయం 10:00 నుండి 11:30 నిమిషాల వరకు కొన్ని ప్రాంతాలలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పట్టణ ఏఈ కే సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. రెండవ శనివారం సందర్భంగా సబ్ స్టేషన్ మెయింటినెన్స్ నిర్వహిస్తామని దానికోసం పట్టణంలోని కృష్ణ కాలనీ ఎంప్లాయిస్ కాలనీ టీచర్స్ కాలనీ న్యూ మార్కెట్ ఏరియా బస్టాండ్ ఏరియా గాంధీ చౌక్ కేశవాపూర్ ఆబాది జమ్మికుంట తోపాటు పట్టణంలోని ఇండస్ట్రీస్ ఏరియాలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈ అసౌకర్యానికి ప్రజలు సహకరించాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే కోరపల్లి జగ్గయ్యపల్లి గ్రామస్తులు కూడా సహకరించాలని ఆయన కోరారు.

# ప్రాణదాతకు ప్రతీక.. 'పునర్జన్మే' వేదిక

- రక్తదానంపై అపోహలు వద్దు..
- అత్యవసర సాయకునిగా రజనీకాంత్
- నేడు రక్తదాన దినోత్సవం

జమ్మికుంట మండలం తనుగుల గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త అంబాల రజనీకాంత్ కు అనుకోకుండా జరిగిన ఒక ఘటన చలింపజేసింది. అదే "పునర్జన్మ" స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసేలా చేసిందని తద్వారా ఎంతో మందికి రక్తదానం చేస్తూ వారికి పునర్జన్మ ను ప్రసాదిస్తున్నాడు. రజనీకాంత్ తన నలుగురు స్నేహితులతో కలిసి ఏర్పాటుచేసిన పునర్జన్మ వాట్సాప్ గ్రూపు నేడు సుమారు 300 మంది సభ్యులతో విస్తృతమైంది.




**జమ్మికుంట, జూన్13 (నినాదం):** అత్యవసర రోగులకు రక్తం అందించేందుకే.. నేటి రక్తదాన దినోత్సవం సందర్భంగా నినాదంతో అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ, వేల కోట్ల రూపాయల డబ్బులు ఉన్నప్పటికీ రక్తాన్ని ఏ ఫ్యాక్టరీలో తయారు చేయలేరని ఆపదలో ఉన్న వారికి ఆర్థిక సహాయం ఎవరైనా చేస్తారని కానీ వారి ప్రాణాలను కాపాడాలంటే కచ్చితంగా కావాల్సింది రక్తం మాత్రమే అని దానిని అందిస్తూ పునర్జన్మను ప్రసాదించాలని ఒక దృఢ సంకల్పంతో పునర్జన్మ వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేయడం జరిగిందని తెలిపారు. రోడ్డు ప్రమాదాలలో గాయాలపాలై సమయానికి రక్తం దొరకక ఎంతోమంది మృత్యువాత పడుకున్నారని అలాంటి వారి కోసమే పునర్జన్మ ద్వారా రక్తాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు.




### రక్తదానంపై అనవసరమైన అపోహలు వద్దు..

రక్తదానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బందులు ఉండవని దీనిపై చాలామందిలో అపోహాలు ఉన్నాయని రజనీకాంత్ తెలిపారు. రక్తాన్ని దానం చేయడం వలన జరిగే రక్తం ఉత్పత్తి అవుతుందని దాని ద్వారా కొత్త రక్తంతో మనిషిలో ఉత్సాహం నిండుతుందని తెలిపారు. పునర్జన్మ వాట్సాప్ గ్రూప్ ద్వారా తన స్నేహితుడు దూడపాక శ్రీనివాస్ మూడెత్తుల కుమార్ కనుకుల దేవేందర్ ఐలవేణి కుమారస్వామి సహకారంతో ఎంతోమందికి రక్తాన్ని అందించడం జరిగిందని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

### విస్తృత ప్రచారం..

రక్తదానం తాను చేయడమే కాకుండా దానికోసం యువతలో చైతన్యం తీసుకువస్తూ విత్రుత ప్రచారాన్ని నిర్వహిస్తూ ఎక్కడ రక్తం కావాలన్నా సాధ్యమైనంతవరకు అందించే ఏర్పాటు చేస్తున్నానని భవిష్యత్తులో మరింత మెరుగైన సేవలను అందించడానికి ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నట్లు రజనీకాంత్ తెలిపారు. రక్తదానం చేయడం కోసం యువత చేస్తున్న సహకారం మరువలేనిది అని వారి సహకారంతోనే పునర్జన్మ ద్వారా ఎంతోమందికి రక్తాన్ని అందిస్తూ వారి కుటుంబాల్లో వెలుగులు నింపుకోవడం జరుగుతుందని అన్నారు.

### ఒక సంఘటన నన్ను కలిచి వేసింది..

అంబాల రజనీకాంత్ ఇతను ఎమ్మెస్ చదివి జమ్మికుంట కేంద్రంగా ఒక సీడ్ కంపెనీలో ఉద్యోగం చేస్తూ జీవిస్తున్నాం. ఒకసారి తన మిత్రుడి 12 రోజుల అబ్బాయికి బి పాజిటివ్ రక్తం కావలసి ఉండగా దానికోసం ఎంత ప్రయత్నం చేసినా దొరకలేదని రక్తం లేక ఆ బాలుడు చనిపోయాడని అప్పుడే రక్తం విలువ తెలిసిందని ఆ ఘటనతో నా మదిలో ఎలాగైనా ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందించాలని పునర్జన్మ వాట్సాప్ గ్రూప్ ద్వారా ఒక స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేసి వందలాది మందికి రక్తదానం చేస్తున్నానని తెలిపారు.

## 17,18న మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్స్ ఎంపికపోటీలు

- మండల విద్యాధికారి మంతెన హేమలత

**జమ్మికుంట, జూన్ 13 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో 17 ,18 న మండల స్థాయి స్పోర్ట్స్ స్కూల్ ఎంపిక పోటీలు జరుగుతాయని మండల విద్యాధికారి హేమ లత తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలలో 2025 -26 విద్యా సంవత్సరానికి గాను 4వ తరగతిలో ప్రవే శానికి అర్హులైన



విద్యార్థిని విద్యా ర్థుల నుండి దర ఖాస్తులు ఆహ్వానించ డమైనదని ఆమె తెలిపారు. హకీంపేట్, కరీంనగర్, అదిలాబా దులో ఉన్న క్రీడా పాఠశా లలకు మూడు అంచెల్లో ఎంపిక విధా నం ఉంటుందన్నారు. మండల స్థాయి లో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులు జిల్లా స్థాయిలో 23 జూన్ నుండి 26 వరకు, అందులో ఎంపికైన విద్యార్థులకు రాష్ట్రస్థా యిలో జూలై 1 నుండి 5వరకు ఎంపిక జరుగుతుందన్నా రు. హకీంపేటలో బాలురులకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు ,కరీంనగర్ లో బాలురులకు 20 సీట్లు, బాలికలకు 20 సీట్లు ఉన్నాయన్నారు. అదిలా బాదులో బాలురకు 20 సీట్లు ,బాలికలకు 20 సీట్లు మొత్తం 120 సీట్లకు ఈ ఎంపిక జరుగుతుందని తెలిపారు. 30 మీటర్ల ఫ్లయింగ్ స్టార్స్, స్టాండింగ్ బ్రాడ్ జంప్, 800 మీటర్ల రన్,6 ఐ 10 మీటర్ల షటిల్ రన్ మెడిసిన్ బాల్ త్రోవర్టికల్ జంప్ ఫ్లెక్సిబిలిటీ టెస్ట్, ఎత్తు, బరువు మొత్తం తొమ్మిది విభాగాల్లో 27 మార్కులకు గాను ఫిజికల్ పరీక్షలు నిర్వహి స్తారని తెలిపారు.వయసు ధృవీకరణ పోస్టర్ బోన్ అబ్ నార్మలిటిస్లో మెడికల్ పరీక్షలు నిర్వహిస్తార న్నారు.01-09-2016 నుండి 30-8- 2017 మధ్యన జన్మించి 8 నుండి 9 సంవత్సరాలు వయసు కలిగినవారు ఈ పోటీలకు అర్హులు అని తెలిపారు. 7 నుండి 15 వరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకో వాలన్నారు. సమాచారం కొరకు, ఇతర వివారాలకు సంబంధిత జిల్లా క్రీడా, యువజన శాఖ అధికారులను (అంబే ద్కర్ స్టేడియం కరీంనగర్) సంప్రదించాలని మండల విద్యాధికారి హేమలత కోరారు. వివరాల కొరకు జమ్మికుంట మండల కన్వీనర్ వి శ్రీలత సెల్ నెంబర్.9705617027 సంప్రదించాలని కోరారు.

## యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా..

- ఆత్మకూర్ 'టూ' మెట్‌పల్లి..
- సీసీ కెమెరాలు, అధికారుల కండ్లు కప్పి ఇసుక అక్రమ రవాణా జరుగుతుందా..?
- లేక మామూళ్ల మత్తులో.. చూసి చూడనట్లు వదిలేస్తున్నారా..?



**మెట్‌పల్లి, జూన్13 (నినాదం న్యూస్) :** మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని మెట్ పల్లి మండలం ఆత్మకూరు నుండి రామ లచ్చక్కపేట, జగ్గాసాగర్, వెల్లుల్ల మీదుగా మెట్ పల్లి పట్టణానికి దర్జాగా ప్రతి రోజు వందల ట్రిప్పులు ఇసుక అక్రమ రవాణా చేస్తుంటే, ఇసుక ట్రాక్టర్ లు ఢీకొని ఎంతో మంది ప్రాణాలు కోల్పోయిన, తమకేం సంబంధం అన్నట్లు సంబంధిత శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు చూస్తూ ఉండడం ఎన్నో అనుమానాలకు తావిస్తుంది. అలాగే మెట్ పల్లి డివిజన్ పరిధిలోని కోరుట్ల, పట్టణాలతో పాటు ఆయా మండలాల పరిసర గ్రామాల్లో కొన్ని రోజులుగా ఇసుక అక్రమ రవాణా దందా జోరుగా సాగుతోంది. ఇబ్రహీంపట్నం, మల్లాపూర్ మండలాల్లోని ఎర్దండి, వేములకుర్తి, ధాంరాజ్పల్లి, వల్గొండ, గ్రామాలా గోదావరి నది రేవు నుండి, మెట్ పల్లి మండలం లోని వెల్లుల్ల, ఆత్మకూర్, జగ్గసాగర్, మెట్ల చిట్టపూర్, గ్రామాలల్లో వాగులు మరియు ఒర్రెల్లో నుండి పగలు రాత్రి తేడాలేకుండా, ఈ అక్రమ ఇసుక రవాణా మూడు పువ్వులు, ఆరు కాయల్లా సాగుతోంది. కొన్ని నెలల క్రితం ఇసుక అక్రమ రవాణాపై అప్పటి మెట్ పల్లి సిఐ.ఏ. నిరంజన్ రెడ్డి, అప్పటి మెట్ పల్లి ఎస్సై ఎం.చిరంజీవి, రెవెన్యూ శాఖ అధికా రులు కలిసి కఠినంగా వ్యవహరించడంతో పాటు కొన్ని ట్రాక్టర్లను కూడా సీజ్ చేయడంతో కొన్ని రోజుల పాటు ఆగిపోయిన ఇసుక అక్రమ రవాణా, సి.ఐ, ఎస్సై లు ఇద్దరు బదిలీ కావడంతో కొంచెం గాలి పీల్చుకున్న అక్రమార్కుల ఆగడాలు ఇప్పుడు మళ్లీ మొదలైంది. మల్లాపూర్, ఇబ్రహీంప ట్నం, మండలాల్లోని గంగానది రేవుల్లో నుంచి, మెట్ పల్లి మండలం లోని మెట్ల చిట్టపూర్, వెల్లుల్ల, ఆత్మకూర్, వాగు రేవుల్లోంచి, ఎక్కువగా ఈ ఇసుక దందా రాత్రి పగలు తేడా లేకుండా సాగుతోంది. అర్ధరాత్రి 12 గంటల నుంచి మొదలైన ఇసుక అక్రమ రవాణా తెల్లవారు జామున 5 గంటల వరకు కొంతమంది అధికారుల అండదండలతో యథేచ్ఛగా సాగుతుందని సమాచా రం. అక్రమార్కులు ఖాళీ స్థలాల్లో ఇసుకను డంప్ చేసి అవసరాన్ని బట్టి 5వేల నుండి 6వేల వరకు అధిక ధరలకు రాత్రి సమయాల్లో ఇసుకను తరలిస్తున్నట్లు తెలు స్తుంది. పట్టణంలో పలు కూడళ్ళలో సీసీ కెమెరాలు, పోలీసు గస్తీలు ఏర్పాటు చేసినప్పటికీ సీసీ కెమెరాలను, పోలీసు లను, రెవెన్యూ అధికారుల కండ్లు గప్పి ఇసుక మాఫియా అక్రమ రవాణా చేస్తుందా. లేక వీరికి తెలిసే ఈ అక్రమ ఇసుక రవాణా సాగు తుందా అని ప్రజలు అక్కడక్కడ చర్చించుకుంటున్నా రు. ఇసుక అక్రమ రవాణా దారులు నిత్యం తహశీల్దార్ కార్యాలయంలో, పోలీసు స్టేషన్లలో త్రిష్టవేసి పైరవీలు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.



## రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో పతకాలు



**కరీంనగర్, జూన్ 13(నినాదం న్యూస్) :** జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ బాక్సింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో పతకలు రాష్ట్రస్థాయి బాక్సింగ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ పోటీల్లో ప్రతిభ చూపి ,సిర్మిత రెడ్డి గోల్డ్ మెడల్ 75కిలోలు ,సుకుమార్ సిల్వర్ మెడల్66కిలోలు జి సాకేత్ బ్రాంజు మెడల్ ను నిజామాబాద్ లో రాష్ట్రస్థాయి బాక్సింగ్ జూనియర్ ఛాంపియన్షిప్ లో విజయం సాధించారు. వీరిని కరీంనగర్ జిల్లా మేజిస్ట్రేట్ అండ్ కలెక్టర్ ప్రమీల సత్పతి, అభినందిం చడం జరిగింది .ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా ప్రెసిడెంట్ ప్రెసిడెంట్, సీనియర్ బాక్సింగ్ వైస్ ప్రెసిడెంట్ మడిపల్లి కాళీ చరణ్ ,ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి సత్యనారాయణ ,కొత్తకొండ సంపత్ కుమార్, రామకృష్ణ సీనియర్ క్రీడాకారులు ప్రసాద్ ,వరప్రసాద్ ,అజయ్ పాల్గొన్నారు.

# ఆపద్భాంధవులు
## రక్తదాతలే ప్రాణదాతలు





- రక్తదాతలే.. ప్రాణదాతలు
- రక్తంతో ప్రాణదానం
- నేడు 'ప్రపంచ రక్తదాతల దినోత్సవం'

**అన్ని దానాల కన్నా రక్త దానం గొప్పది. ఇది మరొకరి ప్రాణం నిలబెడుతుంది. ఈ సత్యం తెలుసుకున్న పలువురు ఆపత్కాలంలో ఉన్నవారికి రక్తం ఇచ్చి ప్రదాతలుగా నిలుస్తున్నారు. ఎందరో మానవతావాదులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకొచ్చి ఆదర్శంగా నిలుస్తున్నారు. మనిషి శరీరంలో రక్త ప్రసరణ అద్భుతాలకు నిలయం. 1665 లో రక్త ప్రసరణ విధానం కనుగొనడంతో మొదలైన ఆసక్తి, రక్తమార్పిడి రావడానికి బాటలు వేసింది.**

**.జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం న్యూస్):** 1969లో డాక్టర్ రిచర్డ్ లోవర్ ఒక కుక్క నుంచి మరో కుక్కకు ప్రయోగాత్మకంగా రక్తం ఎక్కించి విజయవంతంగా రక్త మార్పిడి చేశారు. దీంతో అందరిలోనూ ఆసక్తి పెరిగింది. ప్రయోగాల దశ జంతువుల నుంచి మనుషులకు ఎదిగింది. గొర్రెపిల్ల రక్తాన్ని మనిషికి ఎక్కించడం ద్వారా శాస్త్రజ్ఞులు మరో మైలురాయిని దాటారు. 1818లో మనిషి రక్తాన్ని మరో మనిషికి ఇచ్చే ప్రక్రియను కూడా డాక్టర్ జేమ్స్ బండెల్ విజయవంతంగా పూర్తిచేశారు. 1936లో తీవ్రగాయాలైన, రక్తస్రావం జరిగి ప్రాణాపాయ స్థితి ఏర్పడితే మరో వ్యక్తి రక్తం ఇవ్వడం ద్వారా ప్రాణాలు నిలపచ్చనే విషయం వెలుగులోకి వచ్చింది. 1962లో మన దేశంలో తొలిసారిగా రక్తదాన శిబిరాన్ని జాదవపూర్ యూనివర్సిటీలో ఏర్పాటు చేశారు.

**రక్తం.. రకాలు..!**
1901లో రక్తంలో ఏ, బీ,వో అనే వివిధ రకాల గ్రూపులు ఉంటాయని డాక్టర్ లాండ్‌స్టీనర్ కనుగొన్నారు. రక్తాన్ని వివిధ గ్రూపులుగా వర్గీకరించిన దృష్ట్యా ఎవరి రక్తం ఎవరికి ఇవ్వాలో శాస్త్రీయంగా నిర్ధారించారు. ఇందులో ఏ, బీ, ఓ ఏబీలో ఉంటుందని 1940లో డాక్టర్ ఈనర్ కనిపెట్టారు. దీని ద్వారా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పోయాయి. రక్తం తీసుకునేటప్పుడు కచ్చితంగా గ్రూపు పరీక్షలు నిర్వహిస్తారు. ఇందులో కూడా ఒకే గ్రూపు ఉన్నవారికి సైతం రక్తాన్ని కొన్ని సందర్భాల్లో సరిపోదు. ఆ సమయంలో కచ్చితంగా గ్రూపింగ్ చేశాకే రక్తం ఎక్కిస్తారు. ఈ విషయంలో ఎలాంటి తేడాలు లేకుండా వైద్యుని సమక్షంలో పరీక్షలు నిర్వహించి ఆ తర్వాత రోగికి రక్తం ఇస్తారు.

**.రక్తం దానం ఎవరు చేయాలి..!**
18 నుంచి 60 ఏళ్ల వయసు నుండి 45 కిలోల బరువున్న ఆరోగ్యవంతులు ఎవరైనా రక్తదానం చేయవచ్చు. మధుమేహం, గుండె జబ్బులు లేనివారు రక్తపోటు సాధారణంగా ఉన్నవారు రక్త దానం చేయడం ఉత్తమం. అయితే రక్తం ఇవ్వడానికి ముందు 75 గంటల పాటు మందులేవి తీసుకోవద్దు. ప్రధానంగా ఆస్పిరిన్ సంబంధిత మందులు అసలే వాడొద్దు. ప్రతి మూడు నెలలకొసారి రక్తదానం చేయవచ్చు. ప్రతి మనిషి రక్తం లోని జీవకణాల జీవితకాలం నాలుగు నెలలు మాత్రమే.. రక్తదానం చేసిన తరువాత 24 గంటల్లోగా ప్లాస్మా ఏర్పడుతుంది. నాలుగు వారాల్లో జీవకణాలు ఏర్పడతాయి. రక్తం దానం చేయడం వల్ల ఎలాంటి ఇబ్బంది ఉండదు. మన రక్తం మనకు వచ్చేస్తుంది. దీనిపై చాలా మందికి అపోహాలు ఉండడం వల్ల రక్తదానానికి ముందుకు రావడం లేదని వైద్య నిపుణులు చెబుతున్నారు.

**.రక్తం ఎవరు ఇవ్వకూడదంటే..!** హైపాటైటీస్ తో బాధపడుతున్న వారు రక్త దానం చేయకూడదు. మీ రక్తం ద్వారా ఈ వైరస్ ఇతరులకు కూడా సోకే ప్రమాదం ఉంది. హెచ్ఐవి పాజిటివ్ ఉన్న వారు స్వలింగ, సంపర్కులు మాదక ద్రవ్యాలు సేవించేవారు రక్తదానం చేయరాదు.

**400 మి. లీ లోపే సేకరణ..!**
.ఆరోగ్యంగా ఉన్న వారి శరీరంలో 5 నుంచి 6 లీటర్ల రక్తం ఉంటుంది. సాధారణంగా రక్తదానం చేసినప్పుడు దాత బరువును బట్టి 300మి.లీ నుంచి 400మి.లీ రక్తాన్ని మాత్రమే తీస్తారు. మన శరీరంలోని మొత్తం మొత్తంలో 8 శాతం మాత్రమే తీస్తారు. ఎంత రక్తాన్ని దానం చేస్తామో అంత దాదాపు వెంటనే సమకూరుతుంది. 24 గంటల నుంచి 76 గంటల్లో శరీరంలో రక్తం పెరిగి పూర్తి స్థాయికి చేరుకుంటుంది. రక్తాన్ని దానం చేయడం వల్ల రోగనిరోధక వ్యవస్థ ఏమాత్రం దెబ్బతినదు. అందువల్ల ఆరోగ్యవంతులు రక్తదానం విషయంలో ఎలాంటి అనుమానాలు పెట్టుకోవలసిన అవసరం లేదు. సంవత్సరానికి నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చు.

### రక్తదానం ప్రాణదానంతో సమానం



అత్యవసర పరిస్థితుల్లో రక్తం దానం చేసిన వాళ్లంతా ప్రాణదాతలతో సమానం.. నేను ఇప్పటి వరకు 71సార్లు రక్తదానం చేశాను...1994లో రక్తం దానం చేయడం ప్రారంభించి ప్రతి సంవత్సరం రెండు మూడుసార్లు అందజేస్తా.. కరోనా విపత్కర పరిస్థితుల్లో సైతం రక్తం ఇచ్చేందుకు ముందుకు వచ్చాను... 2014లో అప్పటి ఉమ్మడి రాష్ట్ర గవర్నర్ నరసంహన్ చేతుల మీదుగా ఉత్తమ రక్త దాత అవార్డ్, కలెక్టర్, ఎస్పీల చేతుల మీదుగా పలు అవార్డులు అందుకున్నా. ప్రాణాపాయ స్థితిలో ఉన్నావారికి రక్తం ఇస్తే పునర్జన్మ ఇచ్చిన వాళ్లమవుతాం

**-కామిడి సతీష్ రెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయుడు ములుగుపల్లి**









### ఆపదలో ఉన్నవారిని ఆదుకోవాలి..!



.ఆపదలో ఉన్నవారిని అత్యవసర సమయంలో రక్తం ఇచ్చి ప్రాణాలు నిలబెట్టినప్పుడు ఆ వ్యక్తి కుటుంబ సభ్యుల కళ్లల్లో కనిపించే కృతజ్ఞత భావం మరోసారి ప్రోత్సహిన్నిస్తుంది. ఇప్పటి వరకు 18 సార్లు రక్తదానం చేశాను. ప్రాణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారాన్ని అందించి తీరాలి.

**-మార్క రాముగౌడ్ బీఆర్ఎస్ నాయకులు మహాముత్తారం**

### అపోహలు తొలగించాలి..!




రక్తదానం చేసిన వ్యక్తి రెండు రోజుల్లో దానం చేసిన రక్తాన్ని తిరిగి పొందుతారు. రక్తదానం విషయంలో అపోహాలు తొలగించాలి. మిరాకిల్ వాలింటర్ ఆర్గనైజేషన్ ఏర్పాపు చేసి పలు స్వచ్ఛంధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం. ఐటీ మాస్టర్స్ కంప్యూటర్ ఎడ్యూకేషన్ ద్వారా ప్రతి ఏటా రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నాం. ఏడాదికి సుమారు 400ల యూనిట్ల రక్తాన్ని సేకరించి రక్తనిధి కేంద్రాలకు అందిస్తున్నాం.

**-వేముల శంకర్, ఐటీ మాస్టర్స్ కంప్యూటర్స్ ఎడ్యూకేషన్ వ్యవస్థాపకులు భూపాలపల్లి**




### ఆ పథకంతో
## నమ్మలేని రాబడి మీ సొంతం



సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ (ఎస్‌సీఎస్ఎస్) భారతదేశంలో ప్రభుత్వ మద్దతుతో పనిచేస్తుంది. పదవీ విరమణ తర్వాత స్థిరమైన ఆదాయం అవసరమయ్యే సీనియర్ సిటిజన్లకు ఆర్థిక భద్రత కల్పించడానికి 2004లో దీనిని ప్రవేశపెట్టారు. 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వారందరికీ త్రైమాసికానికి ఒకసారి చెల్లించేలా 8.2 శాతం స్థిర వడ్డీ రేటుతో ఈ పథకాన్ని అందుబాటులో ఉంచారు. అలాగే ఈ పథకంలో గరిష్టంగా 5 సంవత్సరాల కాలంలో రూ. 30 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. దీనిని అదనంగా మూడు సంవత్సరాలు పొడిగించవచ్చు. ఈ స్కీమ్ సెక్షన్ 80సీ కింద పెట్టుబడికి పన్ను మినహాయింపు లభిస్తుంది. కానీ సంపాదించిన వడ్డీపై మాత్రం పన్ను చెల్లించాల్సి ఉంటుంది.

**అర్హత**
పోస్టాఫీసు లేదా బ్యాంకులో ఎస్‌సీఎస్‌ఎస్ ఖాతా తెరవడానికి వ్యక్తి వయస్సు 60 ఏళ్లు పైబడి ఉండాలి. అలాగే 55 ఏళ్లు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్నా కానీ 60 ఏళ్లలోపు పదవీ విరమణ చేసిన పౌరులు కూడా పెట్టుబడి పెట్టవచ్చు. అయితే పదవీ విరమణ ప్రయోజనాలు పొందిన ఒక నెలలోపు పెట్టుబడి పెట్టాలి. 50 ఏళ్లు పైబడిన 60 ఏళ్లలోపు పదవీ విరమణ చేసిన రక్షణ ఉద్యోగులకు ఈ స్కీమ్ అందుబాటులో ఉంటుంది. పెట్టుబడి ప్రమాణాలు పదవీ విరమణ చేసిన పౌరుల మాదిరిగానే ఉంటాయి. వ్యక్తిగతంగా లేదా జీవిత భాగస్వామితో కలిసి ఖాతాలను తెరవవచ్చు. పౌరులు తమ పాన్ కార్డ్, ఆధార్ కార్డుల ద్వారా ఎస్‌సీఎస్ఎస్ ఖాతాను తెరవచ్చు.

**కీలక అంశాలు**
అర్హత ఉన్న వారందరూ ఎస్‌సీఎస్‌ఎస్‌లో కనీసం రూ. 1,000 నుండి గరిష్టంగా రూ. 30 లక్షల వరకు పెట్టుబడి పెట్టవచ్చు. ఎస్‌సీఎస్ఎస్ వడ్డీ రేటు ఏటా 8.2 శాతంగా నిర్ణయించబడుతుంది. రేటు త్రైమాసికానికి ఒకసారి అప్ డేట్ చేస్తారు. తుది రేటు ద్రవ్యోల్బణం, మార్కెట్ పరిస్థితులు, ఇతర అంశాల ద్వారా నిర్ణయిస్తారు. ఈ పొదుపు పథకం ఐదు సంవత్సరాలు ఉంటుంది. మీరు ఈ కాలాన్ని మరో మూడు సంవత్సరాలు పొడిగించుకోవచ్చు. మెచ్యూర్ అయిన చెందిన ఒక సంవత్సరం లోపు మీరు బ్యాంకుకు అభ్యర్థనను సమర్పించాలి. మీరు ఒకసారి మాత్రమే కాలపరిమితిని పొడిగించడానికి ఎంచుకోవచ్చు. ఖాతా తెరిచిన ఒక సంవత్సరం తర్వాత మీరు మీ ఎస్‌సీఎస్ఎస్ ఖాతా నుంచి ముందస్తుగా నిధులను ఉపసంహరించుకోవచ్చు. మీరు ఎస్‌సీఎస్ఎస్ పథకంలో ఖాతా తెరిస్తే మీరు త్రైమాసిక చెల్లింపులను పొందవచ్చు. అలాగే బ్యాంకులు ఏప్రిల్ 1, జూలై 1, అక్టోబర్ 1, జనవరి 1 తేదీలలో వడ్డీ చెల్లింపులు చేస్తాయి. ఈ స్కీమ్ ద్వారా పన్ను ప్రయోజనాలను పొందవచ్చు. ఎస్‌సీఎస్ఎస్‌లో పెట్టుబడులు ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద సంవత్సరానికి రూ. 1.5 లక్షల వరకు తగ్గింపులకు అర్హత ఉంటుంది.

# ఖర్చే లేకుండా బ్యాంకు ఖాతా




బ్యాంక్ ఖాతాలో కనీస బ్యాలెన్స్ నిర్వహించకపోతే జరిమానా విధించడం అనేది పరిపాటిగా మారింది. అయితే జీరో-బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతా తీసుకుంటే ఎలాంటి జరిమానాలు ఉండవని నిపుణులు చెబుతున్నారు. జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఖాతా మీ ఖాతాను ఎటువంటి తప్పనిసరి కనీస బ్యాలెన్స్ లేకుండా ఎటువంటి జరిమానా రుసుము లేకుండా నిర్వహించడానికి మిమ్మల్ని అనుమతిస్తుందని వివరిస్తున్నారు. ఈ ఖాతాలు ఉచిత డెబిట్ కార్డులతో పాటు ఉపసంహరణలు, మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్ మరియు ఆన్‌లైన్ డబ్బు బదిలీలు వంటి ముఖ్యమైన బ్యాంకింగ్ ప్రయోజనాలను అందిస్తాయని పేర్కొంటున్నారు. ఖాతాలో కనీస నగదు లేకపోయినా సాధారణ పొదుపు ఖాతాలు అందించే సేవలను ఆశ్వాదించవచ్చు. ఆర్‌బీఐ మార్గదర్శకాల ప్రకారం ఇలాంటి ఖాతాలను అధికారికంగా బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాలు అని పిలుస్తారు. భారతదేశంలోని అనేక అగ్ర బ్యాంకులు ఈ ఖాతాలను అందిస్తున్నాయి. అయితే ఈ ఖాతాల పరిమితుల గురించి తెలుసుకోవడం ముఖ్యం. చాలా బ్యాంకులు పరిమిత సంఖ్యలో ఉచిత లావాదేవీలను అనుమతిస్తాయి. సాధారణంగా నెలలో నాలుగు వరకు ఉండవచ్చు. ఈ పరిమితిని దాటిన తర్వాత బ్యాంక్ మీ జీరో బ్యాలెన్స్ ఖాతాను సాధారణ పొదుపు ఖాతాగా మార్చవచ్చు. దీనికి కనీస బ్యాలెన్స్‌ను నిర్వహించడం అవసరం అవతుంది.

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతా**
ఏటీఎం ద్వారా లేదా బ్యాంకు శాఖలో ఉచితంగా నగదు ఉపసంహరణలు చేయవచ్చు. నెఫ్ట్, ఆర్టీజీఎస్ వంటి ఎలక్ట్రానిక్ చెల్లింపు విధానాల ద్వారా డబ్బును స్వీకరించడానికి ఎలాంటి ఛార్జీలు వర్తించవు. ప్రాథమిక రూపే ఏటీఎం -కమ్-డెబిట్ కార్డ్ ఉచితంగా అందిస్తారు. వార్షిక నిర్వహణ రుసుము ఉండదు. ఖాతాల్లో గరిష్టంగా అనుమతించదగిన బ్యాలెన్స్ రూ. 50,000 వరకు ఉంటుంది. నెలకు నాలుగు ఉపసంహరణలు మాత్రమే అనుమతి ఉంటుంది.

**ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ ఫ్యూచర్ ఫస్ట్ సేవింగ్స్ ఖాతా**
భారతదేశంలోని ఎంపిక చేసిన ప్రముఖ సంస్థల నుంచి గ్రాడ్యుయేట్ మరియు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థులకు అందుబాటులో ఉంది. ఉచిత నిధుల బదిలీలు, నెఫ్ట్, ఆర్టీజీఎస్, ఐఎంపీఎస్, ఏటీఎం వినియోగం, నగదు డిపాజిట్లు/ఉపసంహరణలు వంటి సేవలు అందుబాటులో ఉన్నాయి. అన్ని బ్యాంకుల్లో అపరిమిత ఏటీఎం లావాదేవీలు చేయవచ్చు. ఆహారం, ప్రయాణం, షాపింగ్‌పై ప్రత్యేకమైన డీల్‌లను అందించే వీసా సిగ్నేచర్ డెబిట్ కార్డ్‌తో వస్తుంది. 35 లక్షల వ్యక్తిగత ప్రమాద కవర్ మరియు 1 కోటి రూపాయల విమాన ప్రమాద బీమాను అందిస్తుంది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు బేసిక్ ఖాతా దర్వా సేఫ్ డిపాజిట్ లాకర్ సౌకర్యాన్ని పొందే అవకాశం. ఫ్రీ పాస్‌బుక్ సర్వీసుతో పాటు ఏటీఎంలలో ఉచిత నగదు డిపాజిట్లతో పాటు విత్‌డ్రా సేవలు

**రుపే డెబిట్ కార్డు సేవలు**
నెలకు 4 వరకు ఉచిత ఉపసంహరణలు, వీటిలో ఏటీఎం లావాదేవీలు, ఆర్టీజీఎస్, నెఫ్ట్, ఐఎంపీఎస్, బ్రాంచ్ ఉపసంహరణలు, నిధుల బదిలీలు, స్టాండింగ్ సూచనలు, ఈఎంఐలు, పీఓఎస్ చెల్లింపులు ఉన్నాయి.

**యాక్సిస్ బ్యాంక్ బేసిక్ సేవింగ్స్ ఖాతా**
రూపే డెబిట్ కార్డ్ ఉచితంగా జారీ చేస్తారు. రోజువారీ ఏటీఎం విత్‌డ్రా పరిమితి రూ. 40,000, షాపింగ్ పరిమితి రూ. 1,00,000గా ఉంది. ఉచిత పాస్‌బుక్, నెలవారీ ఇ-స్టేట్‌మెంట్‌లు, ఎస్ఎంఎస్ అలెర్ట్స్ మీకు అనుకూలమైన సమయంలో ఇంటర్నెట్, మొబైల్ బ్యాంకింగ్ సేవలను ఆశ్వాదించవచ్చు.

### మ్యూచువల్ ఫండ్స్
# ఇన్వెస్టర్స్‌కు అలెర్ట్
### ఆ విషయంలో జాగ్రత్తలు తప్పనిసరి

ఏయూఎం లేదా నిర్వహణలో ఉన్న ఆస్తులు అంటే మ్యూచువల్ ఫండ్ నిర్వహించే మొత్తం డబ్బు విలువ. ఇందులో ప్రజలు పెట్టుబడి పెట్టిన మొత్తం డబ్బు, వడ్డీ, డివిడెండ్‌లు లేదా ఫండ్ పెట్టుబడులలో పెరుగుదల ద్వారా వచ్చే లాభాలు ఉంటాయి. ఉదాహరణకు చాలా మంది వ్యక్తులు ఒక ఫండ్‌లో పెట్టుబడి పెడితే అది కాలక్రమేణా పెరిగితే ఏయూఎం పెరుగుతుంది. ఎంత మంది వ్యక్తులు పెట్టుబడి పెడతారు లేదా ఉపసంహరించుకుంటారు, అలాగే మార్కెట్ ఎలా పనిచేస్తుందనే దానిపై ఆధారపడి ఏయూటం ప్రతిరోజూ పెరగవచ్చు లేదా తగ్గవచ్చు. సాధారణంగా పెద్ద ఏయూఎం అంటే ఆ ఫండ్ చాలా మంది పెట్టుబడిదారులతో ప్రజాదరణ పొందిందని విశ్వసిస్తారు. అయితే ఆ ఫండ్ ఎల్లప్పుడూ మంచి రాబడిని ఇవ్వదు. కొన్నిసార్లు చిన్న ఫండ్లు పెద్ద వాటి కంటే మెరుగ్గా పని చేస్తాయని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి మ్యూచువల్ ఫండ్ పరిమాణాన్ని చూడటానికి ఏయూఎం చాలా మంచి మార్గమని సూచిస్తున్నారు. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిదారులు ఏయూఎంను అర్థం చేసుకోవడం చాలా అవసరం ఎందుకంటే ఇది మ్యూచువల్ ఫండ్‌కు సంబంధించిన అనేక అంశాలను ప్రభావితం చేస్తుంది. మొదట అధిక ఏయూఎం సాధారణంగా పెట్టుబడిదారుల విశ్వాసం, నిధుల స్థిరత్వాన్ని సూచిస్తుంది. పెట్టుబడిదారులు తమ డబ్బును ఇప్పటికే గణనీయమైన మొత్తంలో ఆస్తులను నిర్వహిస్తున్న నిధుల్లో పెట్టుబడి పెట్టడానికి మరింత నమ్మకంగా ఉంటారు. పెద్ద ఏయూఎం ఉన్న నిధులు తరచుగా స్కేల్‌కు సంబంధించిన ఆర్థిక వ్యవస్థల నుంచి ప్రయోజనం పొందుతాయి. అలాగే కాలక్రమేణా ఖర్చు నిష్పత్తిని తగ్గిస్తాయి. మూడోది ఒక పెద్ద ఏయూఎం మెరుగైన వైవిధ్యాన్ని అందిస్తుంది. అలాగే ఆస్తుల్లో ప్రమాదాన్ని వ్యాపింపజేస్తుంది. అయితే ఇది ఎల్లప్పుడూ మెరుగైన పనితీరుకు సంకేతం కాదు. కొన్ని సందర్భాల్లో ముఖ్యంగా స్మాల్-క్యాప్ లేదా సెక్టోరల్ ఫండ్లలో చాలా పెద్ద ఏయూఎం స్టాక్ ధరలను ప్రభావితం చేయకుండా ఫండ్ మేనేజర్లు డబ్బును సమర్థవంతంగా ఉపయోగించడం కష్టతరం చేస్తుంది. అందువల్ల ఫండ్ మూల్యాంకనంలో ఏయూఎం అనేక అంశాలలో ఒకటిగా ఉండాలి. ఇది ఫండ్‌కు సంబంధించిన స్కేల్, ప్రజాదరణ గురించి మీకు తెలియజేస్తుంది.

# పొదుపుతో ఉన్నత భవిష్యత్‌కు మలుపు

**విద్యార్థి దశ నుంచి పాటించాల్సిందే..!**
విద్యార్థులకు ఆర్థిక నిర్వహణ అనేది చాలా కష్టతరమైన విషయం. పరిమిత ఆదాయం, స్థిరమైన ఖర్చులు, ఖర్చు చేయాలనే కోరిక వంటి వాటితో పొదుపు చాలా కష్టం అవుతుంది. అయితే ఆన్‌లైన్ సాధనాలు, కొన్ని తెలివైన ఎంపికల సహాయంతో పొదుపు అలవాట్లను పెంచుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. విద్యార్థులు తమ ఆన్‌లైన్ పొదుపు ప్రయాణాన్ని ప్రారంభించడానికి తెలిపే చిట్కాలను తెలుసుకుందాం.

**ఇంట్లోనే తినడం**
క్రమం తప్పకుండా బయట తినడం వల్ల మీరు అనుకున్న దానికంటే వేగంగా మీ బడ్జెట్ ఖర్చవుతుంది. ఇంట్లో తయారు చేసిన భోజనం ఆరోగ్యకరమైనది మాత్రమే కాదు. చాలా చౌకైనది కూడా. కాబట్టి ఈ విషయాన్ని భోజనాన్ని ప్లాన్ చేసుకోవడానికి, స్మార్ట్‌గా షాపింగ్ చేయడానికి ఉచిత రెసిపీ వెబ్‌సైట్‌లు లేదా యాప్‌లను ఉపయోగించండి. మీరు హాస్టల్ లేదా పీజీలో నివసిస్తున్నప్పటికీ మీరే భోజనం వండుకుంటే మీ నెలవారీ ఖర్చులో పెద్ద తేడాను గమనించవచ్చు.

**బడ్జెట్**
మీరు పొదుపు చేసే ముందు, మీ డబ్బు ఎక్కడికి పోతుందో తెలుసుకోవాలి. మీ ఆదాయం (భత్యం, పార్ట్-టైమ్ ఉద్యోగం, మొదలైనవి), ఖర్చులను (అద్దె, ఆహారం, ప్రయాణం, వినోదం) జాబితా చేయాలి. మీ ఖర్చులను ట్రాక్ చేయడానికి గూగుల్ షీట్‌లు లేదా ఇతర యాప్‌ల వంటి సాధనాలను ఉపయోగించాలి. మీ అలవాట్లను తెలుసుకున్న తర్వాత అధిక ఖర్చును నివారించడానికి నెలవారీ పరిమితులను సెట్ చేసుకోవాలి.

**పొదుపు ఖాతా**
విద్యార్థుల కోసం ప్రత్యేకంగా రూపొందించిన పొదుపు ఖాతాను ఎంచుకోండి. చాలా బ్యాంకులు హిడెన్ చార్జెస్ లేకుండా ఆన్‌లైన్ జీరో-బ్యాలెన్స్ ఖాతాలను అందిస్తున్నాయి. కొన్ని మీ బ్యాలెన్స్‌పై వడ్డీని కూడా ఇస్తాయి. ప్రత్యేక ఖాతాను కలిగి ఉండటం వల్ల మీరు ఖర్చు చేయకుండా పొదుపు చేయడానికి ప్రోత్సహిస్తారు. అత్యవసర పరిస్థితులకు లేదా భవిష్యత్తు అవసరాలకు ఆర్థిక పరిపుష్టిని నిర్మించడంలో సహాయపడుతుంది.

**బడ్జెటింగ్ యాప్‌లు**
సాంకేతికత మీరు ట్రాక్‌లో ఉండటానికి సహాయపడుతుంది. బడ్జెటింగ్ యాప్‌లు మీ ఖర్చులను వర్గీకరించడానికి, ఖర్చులను ట్రాక్ చేయడానికి, మీరు ఎక్కడ తగ్గించుకోవచ్చో చూపించడానికి సహాయపడతాయి. కొన్ని యాప్‌లు పొదుపు లక్ష్యాలను నిర్దేశించుకోవడానికి, అలాగే మీ బడ్జెట్‌ను అదుపులో ఉంచడానికి రిమైండర్‌లను పంపడానికి కూడా మిమ్మల్ని అనుమతిస్తాయి.

**పొదుపులను ఆటోమేట్ చేయడం**
పొదుపు ఆటోమెటిక్‌గా జరిగినప్పుడు సులభం అవుతుంది. ప్రతి వారం లేదా నెలకు మీ ప్రధాన ఖాతా నుంచి మీ పొదుపు ఖాతాకు ఆటో-బదిలీని సెటప్ చేయాలి. ఒకేసారి రూ. 100 అయినప్పటికీ అది కాలక్రమేణా పెరుగుతుంది. దాని గురించి ఆలోచించాల్సిన అవసరం లేకుండా స్థిరంగా ఉండడానికి ఆటోమేషన్ మీకు సహాయపడుతుంది.

**తగ్గింపుల ప్రయోజనాలు**
విద్యార్థిగా ఉండడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయి. అనేక వెబ్‌సైట్‌లు, యాప్‌లు స్ట్రీమింగ్ సేవలు, సాఫ్ట్‌వేర్, దుస్తులు, ఆహార డెలివరీ మరియు మరిన్నింటిపై విద్యార్థుల డిస్కౌంట్‌లను అందిస్తాయి.

# 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

## ఆర్థిక స్థితిని బాగు చేస్తూ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు

- శాంతి భద్రతల నిర్వహణ చాలా కీలక అంశం
- భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా రెవెన్యూ సదస్సుల నిర్వహణ
- ఎలిగేడు మండలానికి నూతన ప్రభుత్వ జూనియర్ కళా శాల మంజూరు చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**ఎలిగేడు (సుల్తానాబాద్), జూన్ 13 (నినాదం న్యూస్):** గత పాలకులు నాశనం చేసిన రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ అదే సమయంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖల మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వర్యులు దుదిల్ల శ్రీధర్ బాబు, కరీంనగర్ సుధా చైర్మన్ కే నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎమ్మెల్యేలు చింతకుంట విజయరమణా రావు మ క్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు లతో కలిసి ఎలిగేడు మండలంలో నూతన పోలీస్ స్టేషన్ ను ప్రారంభించారు. మంత్రి పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మండల ఏర్పా టుకు కృషిచేసిన నాయకులు ఎమ్మెల్యేగా గెలిచిన తరువాతే ఇక్కడ పోలీస్ స్టేషన్ వచ్చిందని అన్నా రు. నిత్యం ప్రజలతో ఉంటూ వారి కష్టాల పరిష్కా రం కోసం చిత్తశుద్ధితో కృషి చేసే నాయకుడు పెద్ద పల్లి ఎమ్మెల్యే గా ఉన్నారని మంత్రిఅభినందించా రు. ఎన్నికల సమయంలో కొంతమంది నాయకు లు అకస్మాత్తుగా ప్రజలలోకి వస్తారని, ఓడిపోయి న గెలిచిన తర్వాత కనిపించరని, పెద్దపల్లి ఎమ్మె ల్యే మాత్రం ఓడిపోయిన సమయంలో కూడా పూ ర్తిస్థాయిలో ప్రజలలో ఉన్నారని, ఎమ్మెల్యేగా గెలి చిన తర్వాత కూడా ప్రజలలో ఉంటూ పని చేస్తు న్నారని మంత్రి ప్రశంసించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థి తిని గత పాలకులు విచిన్నంచేసినప్పటికీ ఇందిర మ్మ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తుందని అన్నారు. గత పాలకుల సంక్షేమ పథకాలు కొనసాగిస్తూ అదనంగా నూతనంగా సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను ప్రజా ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. గత పాలకులు తీసుకుని వచ్చిన ధరణి చట్టం వల్ల కేవలం పాలకుల కుటుంబ సభ్యులు మాత్ర మే లబ్ది పొందారని, అనేక మంది రైతులకు కన్నీ ళ్లు మిగిల్చిన ధరణి చట్టాన్ని ప్రభుత్వం రద్దు చేసి భూ సమస్యల పరిష్కారానికి అద్భుతమైన భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అన్నారు. ప్రతి రెవెన్యూ గ్రామానికి అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నారని, ప్ర జల నుంచి భూ సమస్యల గురించి దరఖాస్తు లు తీసుకొని క్షేత్రస్థాయిలోనే వాటిని పరిష్కరిస్తారని అన్నారు. మహిళలకు ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకు లాల్లో డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంపు, పేదలకు సన్న బియ్యం పంపిణీ, 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్ర తి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని, రాబోయే 4 సంవత్సరాల కాలంలో సుమారు 20 లక్షల ఇంది రమ్మ ఇండ్లను కట్టాలని ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. మంత్రి వర్యులు దుద్దుల్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మండలం ఏర్పాటు చేసిన 24 సంవత్సరాల తర్వాత స్థానిక ఎమ్మెల్యే కృషి ఫలితంగా నే డు పోలీస్ స్టేషన్ ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. అత్యాధు నిక సదుపాయా లతో ఎలిగేడు మండలంలో పో లీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. సామాన్య ప్రజలకు కష్టాలను పరిష్కరించే దిశగా పోలీస్ అధికారులు నేడు విధులునిర్వహిస్తున్నారని, గ్రామ స్థాయి నుంచి పక్కాగా శాంతి భద్రతలు నిర్వహించేలా పోలీస్ వ్యవస్థ పని చేస్తుందని మంత్రి తెలిపారు. పోలీస్ స్టేషన్ కు చాలా తక్కువ మంది రావాలని, ప్రజలు శాంతియుతంగా ఉండాలని అన్నారు. ప్రభు త్వం ఎక్కడ ఆసుపత్రులను నిర్మించినా కూడా ప్రారంభోత్సవ సమయంలో ప్రాంత ప్రజలకు తక్కువ రోగాలు రావాలని, ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందాలని కోరుకుంటామని అదే విధంగా పోలీస్ స్టేషన్ కు రావాల్సిన పరిస్థితి ఎవరికి రావద్దని, తమ సమస్యలతో పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలను సొంత చుట్టాలు వస్తే ఏ విధంగా పరిష్కరిస్తామో ఆ విధంగాపోలీస్ సిబ్బంది పరిష్కరించాలని మంత్రి సూచించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎలిగేడు మండలానికి అత్యధిక సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని అన్నా రు. నిరుపేదలను స్పష్టంగా గుర్తించి వారికి సంక్షే మ పథకాలు లబ్ధిదారుల ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వై ద్య సదుపాయాలను వసతులను ప్రజా ప్రభుత్వం మెరుగుపర్చిందని, మన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ సతీమణి ఇటీవల గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో ప్రసవించిందని ప్రభుత్వ ఆసుపత్రినుఉపయోగించే ప్రజలలో భరోసా కల్పించినందుకు మంత్రి జిల్లా కలెక్టర్ ను అభినందించారు. పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 57వ మండలంగా 2001 సంవత్సరంలో ఎలిగేడు ఏర్పాటు కావడం జరిగిందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఎలిగేడు పోలీస్ స్టేషన్ హామి గత పాలకులు నిర్లక్ష్యం చేసిందని, ప్రజా పాలన వచ్చిన తర్వాత శ్రీధర్ బాబు నాయకత్వంలో ముఖ్యమంత్రి ఒప్పించి నేడు ఎలిగేడు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలోనే మండల ఆఫీసు, తహసిల్దార్ కార్యాలయం ఏర్పాటు చేశామని, ప్రస్తుతం ప్రజా పాలనలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎలిగేడు మండల ప్రజల కోసం రాబోయే విద్యా సంవత్సరం నాటికి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరు చేయాలని ఎమ్మెల్యే కోరారు. రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ మాట్లాడుతూ, మన కమిషనరేట్ పరిధిలో నాలుగు నూతన పోలీస్ స్టేషన్ లను ఒకే రోజు ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని, స్థానిక ఎమ్మెల్యే మంత్రివర్యుల కృషి ఫలితంగా ఇది సాధ్యమైందని అన్నారు. ఎలిగేడు మండలం లో 12 గ్రామ పంచాయతీల పరిధిలో గల 20వేల జనాభాకు ఉపయోగపడేలా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేశామని, 20 కిలోమీటర్ల ఏరియా పరిధిలో పోలీస్ స్టేషన్ నడిపించుకు నేందుకు అవసరమైన పోలీస్ సిబ్బంది ఎస్ఐ సిఐలను కేటాయించామ ని అన్నారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజలను ఎ లా రిసీవ్ చేసుకోవాలి అనే దానిపై సంపూర్ణ శిక్షణ సిబ్బందికి అందించామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్, డిసిపి కరుణాకర్, అదనపు కలెక్టర్లు డి.వేణు, జే.అరుణశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారి బి. గంగయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ , ప్రజా ప్రతినిదులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

### బడి వయసు గల పిల్లలందరూ

# పాఠశాలల్లో ఉండాలి



**-కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్ ,జూన్ 13, (నినాదం న్యూస్):** జిల్లాలో బడి వయసు గల ప్రతి ఒక్కరూ పాఠశాలలో ఉండే విధంగా అందరూ సమిష్టిగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లాలోని కాగజ్ నగర్ మండలం బట్టుపల్లి లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన అక్షరాభ్యాస కార్యక్రమానికి సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 5 సంవత్సరాలు వయసు నిండిన పిల్లలను పాఠశాలలో చేర్పించాలని, ఈ సంవత్సరం పాఠశాలలు ప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్, వర్క్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు అందించడం జరిగిందని తెలిపారు. సమయానికి ఏకరూప దుస్తులను అందించిన స్వయం సహాయక సంఘాల కృషి ఎంతో అభినందనీయమని తెలిపారు. సమాజంలో ఏదైనా సాధించాలంటే విద్యతో మాత్రమే సాధ్యమవుతుందని, విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణ అలవర్చుకోవాలని, పెద్దలు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు పట్టుదల, నైపుణ్యత, ఏకాగ్రతతో కృషిచేసి ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి అన్ని అర్హతలు ఉన్న, శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా విద్యాబోధన అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుత తరుణంలో ఎంతోమంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలలో చేరుతున్నారని, ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలలో ఇంగ్లీష్, తెలుగు, మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టులలో బోధన జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులపై దృష్టి సారించి తమ పిల్లలు ఏ సబ్జెక్టులలో వెనుకబడి ఉన్నారో గమనించి మెరుగుపడే విధంగా ఉపాధ్యాయులతో చర్చించాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ, తహసిల్దార్ మధుకర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రసాద్, మండల విద్యాధికారి, మహిళా సంఘాల సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

---

### ప్రభుత్వ విద్యా సంస్థలను

# సద్వినియోగం చేసుకోండి



**మంథని టౌన్ జూన్ 13 (నినాదం న్యూస్ )** ప్రభుత్వ విద్యా సంస్థలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని బాలికల పాఠశాల ప్రధానోపాధ్యయురాలు సుమలత అన్నారు. శుక్రవారం అదే పాఠశాలలో పని చేస్తున్న దొంతుల కుమార్ అనే ఉపాధ్యాయుడు వాళ్ళ కుమార్తె మనస్విని 8 వ తరగతిలో చేర్పించారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ విద్యార్థులకు కావాల్సిన అన్ని రకాల సదుపాయాలు ఉన్నాయన్నారు. ఉచిత విద్యతో పాటు మధ్యాహ్న భోజనం. పాఠ్య పుస్తకాలను అందిస్తామన్నారు. ప్రైవేట్ సంస్థల్లో వేలాది రూపాయలు వృధా చేసుకునే బదులు స్థానికంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పోచయ్య, మదూకర్, శ్రీనివాస్, పీ డి కోమురోజు శ్రీనివాస్, ఉమామహేశ్వర్ , రవీందర్ పాల్గొన్నారు.

---

### 5 సం.లలోపు పిల్లలకు ఆధార్ నమోదు చేయించాలి

**ఆసిఫాబాద్ ,జూన్ 13, (నినాదం న్యూస్):** జిల్లాలో 0-5 సంవత్సరాలలోపు వయసు గల పిల్లల ఆధార్ నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో విద్య, గిరిజన సంక్షేమ, గ్రామీణాభివృద్ధి, బ్యాంకు, తపాలా, పంచాయతీ రాజ్, రెవెన్యూ శాఖల అధికారులతో జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 5 సంవత్సరాలలోపు గల పిల్లలందరి ఆధార్ నమోదు చేయించాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి మండలంలో ఆధార్ నమోదు కేంద్రాలు పని చేయాలని, 5 సంవత్సరాలు, 15 సంవత్సరాలు దాటిన వారు ఆధార్ బయోమెట్రిక్ చేయించుకోవాలని తెలిపారు. ఈ నెల 15వ తేదీ నుండి 30వ తేదీ వరకు జిల్లాలో గల 102 గిరిజన గ్రామాలలో ప్రధానమంత్రి జూ గా పథకం కింద శిబిరాలు నిర్వహిస్తున్నందున ఆధార్ లేని వారిని గుర్తించి నమోదు చేయించాలని తెలిపారు. అభ్యంతరాలు ఉంటే కలెక్టరేట్ భవనంలోని ఈ- డిస్టిక్ మేనేజర్ గౌతమ్ ను సంప్రదించాలని తెలిపారు.

---

# లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

- జిల్లా గవర్నర్ నడిపేల్లి వెంకటేశ్వరరావు
- కీ.శే. వెంగళ శంకరయ్య జ్ఞాపకార్థం వైకుంఠ రథాన్ని లయన్స్ క్లబ్‌కు అందజేత




**సుల్తానాబాద్, జూన్ 13(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ లయన్ క్లబ్ సేవలుఅభినందనీయమని జిల్లా గవర్నర్ నడిపెల్లివెంకటే శ్వరరావు క్లబ్ ప్రతినిధులను కొనియాడారు. శుక్రవారం సుల్తానాబాద్ మండల కేంద్రం లోని స్వప్న కాలనీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 320 జి జిల్లా గవర్నర్ లయన్ నడి పెల్లి వెంకటేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా కీ.శే. వెంగళ శంకరయ్య జ్ఞాపకార్థం అతని భార్య పద్మ కుటుంబ సభ్యులు కిషోర్-కవిత లు వైకుంఠ రథాన్ని లయన్స్ క్లబ్బు అందజేసిన, అనంతరం కుటుంబ సభ్యు లతో కలసి జిల్లా గవర్నర్ వైకుంఠ రథాన్ని ప్రారంభోత్సవం చేశారు. గవర్నర్ మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ద్వారా ప్రజలకు సేవలందించాలనే గొప్ప సంకల్పంతో వైకుంఠ రథాన్ని అందజేసి తమ ధాతృత్వాన్ని చాటిన కీ.శే వెంగళ శంకరయ్య కుటుంబాన్ని అభినందించారు. అలాగే సుల్తానాబాద్ లయన్స్ క్లబ్ గత 24 సంవత్సరాలుగా ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలోలైన్స్ క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కోశాధికారి ఇరుకుల్ల ఆనంద్, జి ఎల్ టి కోఆర్డినేటర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, జిల్లా చీఫ్ -కోఆర్డినేటర్ వలస నీలయ్య, జిల్లా కోఆర్డినేటర్స్ - మాటేటి శ్రీ నివాస్, జూలూరి అశోక్, కార్యదర్శి పిట్టల వెంక టేశం,కోశాధికారి పూసాల సాంబమూర్తి, గజబీం కర్ జగన్,జూపల్లి తిరుమల్ రావు, ఎరబెల్లి సుధీ ర్ రావు, తమ్మ నవేణి సతీష్, పెరుమండ్ల హర్ష చక్రవర్తి, పల్ల అనిల్ కుమార్, నాగమల్ల ప్రశాంత్, ఏనుగు నరేందర్ రెడ్డి, ఆడెపు సదానందం, దాసరి ప్రసాద్ పాల్గొన్నారు.

---

# ప్రభుత్వ బడుల్లో మెరుగైన సౌకర్యాలు




**సుల్తానాబాద్, జూన్ 13(నినాదం న్యూస్):** ప్రభుత్వ బడుల్లో మెరుగైన సౌకర్యాలు ప్రభుత్వం కల్పి స్తుందని జిల్లా విద్యాధికారి మాధవి స్పష్టం చేశారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలం గర్రెప ల్లి పాఠశాలలో జరిగిన అక్షరాభ్యాస కార్యక్రమం లో జిల్లా విద్యాశాఖ అధికారి మాధవి,మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య, ఏ ఏ పి సి చైర్ పర్సన్ గౌతమి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు అశోక్ కుమార్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ, మం డల ప్రాథమిక పాఠశాల గర్రెపల్లి యందువిద్యా ర్థులకు అన్నివసతులు ఉన్నాయని, ఇట్టి సదు పాయాలనుగ్రామస్తులు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం జిల్లా విద్యాధికారి మాట్లాడు తూ, ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు ప్రైవేట్ పాఠశాలల కంటే చక్కగా ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నత విద్యా వంతులైన శిక్షణ పొం దిన ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులకు మంచి విద్యను అందిస్తున్నారని అని అలాగేపాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం, రాగి జావ అందిస్తున్నారని అన్నారు. గర్రెపల్లి పాఠశా లలో తల్లిదండ్రులు అన్ని కార్యక్రమాల్లో చక్కగా పాల్గొంటున్నారని ప్రశంసించారు. పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థుల కోసం ఏర్పాటుచేసిన ఫర్నిచ ర్, లైబ్రరీ బుక్స్, ప్రొజెక్టర్ ను ప్రారంభించారు.

---

### నగర పాలక సంస్థ చేపడుతున్న

# చర్యలకు ప్రజలు సహకరించాలి




**గోదావరిఖని జూన్ 13 (నినాదం న్యూస్):** వర్షాకాలంలో అంటువ్యాదులు ప్రబలకుండా నగర పాలక సంస్థ చేపడుతున్న చర్యలకు ప్రజలు సహకరించాలని డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి అన్నారు . వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం "డ్రై డే %-% ఫ్రై డే " కార్యక్రమం అన్ని వార్డుల్లో నిర్వహించగా లక్ష్మీ పురంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ నగర పాలక సంస్థ ద్వారా దోమల నిర్మూలన కొరకు , నీరు నిలిచిపోకుండా చూడడం , నిలువ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేయడం, ఫాగింగ్ తదితర కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ప్రజలు కూడా దోమల లార్వ పెరగకుం డా తమ ఇంటి పరిసరాలతో పాటు ఎయిర్ కూలర్లు , పాత టైర్లు , పూల కుండీలు , కొబ్బరి చిప్పలు మొదలైన వాటిలో నీరు నిలువ ఉండకుండా జాగ్రత్త పడాలని అన్నారు. ఈ సంధర్భంగా కాలువల్లో పూడిక తొలగింపు పనులు చేపట్టడంతో పాటు ఎయిర్ కూలర్లు , డ్రమ్ముల్లో నిలువ ఉన్న నీటిని మున్సిపల్ సిబ్బంది తొలగించారు. ఈ కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్లు నాగ భూషణం , కుమార స్వామి, కిరణ్ , ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్, ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్, మెప్మా సి ఓ ప్రియ దర్శిని, ఆర్‌పిలు, స్వశక్తి మహిళలు పాల్గొన్నారు.

---

### మంత్రి వాకిటి శ్రీహరిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన గుర్రాల మల్లేశం



**సుల్తానాబాద్, జూన్ 13(నినాదం న్యూస్):** పశుసంవర్ధక మత్స్యశాఖ మాత్యులువాకిటి శ్రీహరి ముదిరాజ్ ను తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల మల్లేశం ముది రాజ్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే అం దజేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలి యజేశారు. అలాగే ఆయనతోపాటు తెలంగాణ రాష్ట్ర శాసన మండలి ఉపాధ్యక్షులు తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు బండ ప్ర కాష్, బల్ల సత్తయ్య ముదిరాజ్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షులు, వెలగపూడి గోపాల్ లు శుభాకాంక్షలు తెలిపారు.

---


# ఎన్నికల హామీలు నెరవేర్చాలి



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 12(నినాదం న్యూస్):** ఈ నెల 21,22 న సిపిఐ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవెన శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం సిపిఐ జిల్లా 4వ మహాసభల పోస్టర్ ను ఓ కన్వెన్షన్ హాల్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వాగ్దానాలు అలానే మిగిలిపోతున్నాయని పేర్కొన్నారు. 6 గ్యాలంటీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్ లు చేయూత రూ.4 వేలు, మహిళలకు మహాలక్ష్మి రూ.2500 ,రైతు భరోసా రూ.15 వేలు ఇస్తామని ఎన్నికల హామీ అమలు కాలేదని పేర్కొన్నారు. విద్యా పేదవారికి అందడం లేదన్నారు. వైద్యం ప్రభుత్వ ఆసుపత్రిలో అరకొర వసతులు ఉన్నాయని హైదరాబాద్ వరంగల్ లాంటి హాస్పిటల్ కి వెళ్లిన ప్రభుత్వ ఆసుపత్రిలో సరైన వైద్యం అందటం లేదన్నారు. ఈ నెల 21,22 న సిపిఐ జిల్లా మహాసభలో కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి మరియు చాడ వెంకట రెడ్డి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పాల్గొంటారని తెలిపారు. మహాసభలో పాల్గొని మహాసభ లను విజయవంతం చేయాలని కోరారు. సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్,మేకల దాసు,మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు కలిందర్ అలీ ఖాన్,లింగం రవిలు పాల్గొన్నారు.

---

# అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 13(నినాదం న్యూస్):** మంచిర్యాల పట్టణంలో అభివృద్ధికి చేపట్టిన పనుల నిర్మాణాలు సాధ్యమైనంతగా త్వరితగతిన పూర్తి చేసేందుకు అధికారులు పట్టణ ప్రజల సహకారంతో కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు తెలిపారు. శుక్రవారం విశ్వనాథ ఆలయ ప్రాంగణంలో షాపింగ్ కాంప్లెక్స్ లను కూల్చివేసే కార్యక్రమా లను పరిశీలించి మాట్లా డారు. గురువారం ప్రారంభించిన ఆలయ ప్రాంగ ణంలోని షాపింగ్ కాంప్లెక్స్ ను రెండు మూడు రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందని అంతేకా కుండా ఆలయాల అంతర్భాగంలో కూడా ఆగమ శాస్త్ర పండితుల సలహాలతో మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని అన్నారు. అలాగే పట్టణంలోని రోడ్డు వెడల్పు కార్యక్రమాలు ఐటీ పార్కు నిర్మాణ పనులను లక్ష్మీ టాకీస్ నుండి రంగపేట వరకు వెళ్లే ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణాలు పట్టణంలో మాతా శిశు ఆసుపత్రి పనులు ఇదివరకే చేపట్టడం జరిగిందని పేర్కొ న్నారు. వచ్చే ఐదు, ఆరు నెలల్లో అన్ని పనులు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

శనివారం | తెలంగాణ
14 . 6. 2025
www.ninadam.co.in

# నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



- సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా తగిన చర్యలు తీసుకుంటాం
- విలీన గ్రామాల సమస్యలపై ప్రధాన దృష్టి
- నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్, జూన్ 13(నినాదం న్యూస్):** నగర పారిశుధ్యంను మరింత మెరుపరిచి... రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా తగిన చర్యలు తీస్కుంటా మని నూతన నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవా రం రోజు నూతన కమీషనర్ గా ప్రఫుల్ దేశాయ్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం బదిలి పై వెల్లిన కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ నూతన కమీషనర్ ప్రఫుల్ దేశాయ్‌కి తన బాధ్యత లను అప్పగించి.పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మీడియాతో మాట్లా డుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు ఇతర పథకాలు నగర ప్రజలకు అందేలా పరిపాలన బాధ్యలు చేపడుతామని తెలిపారు. అంతే కాకుండా నగర అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. స్మార్ట్ సిటి ప్రాజెక్టు అభివృద్ధి పనులతో పాటు ఇతర గ్రాంట్స్ అభివృద్ధి పనుల్లో గ్యాప్స్ పూర్తి చేసి అందులో ఉన్న సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. వివిధ కారణాలతో పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు ప్రారం భించి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నగరపా లక సంస్థ లో రెవెన్యూ, టౌన్ ప్లానింగ్, ఇంజనీరింగ్, బర్త్, డెత్ సెక్షన్లలో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. నగరపాలక సంస్థ ఆదాయ మార్గాల పై ప్రత్యేక దృష్టి సారిస్తామ న్నారు. రెవెన్యూ అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్లు, హౌజ్ పర్మిషన్ల కూడ దృష్టి పెడతామని తెలిపారు. ప్రధానంగా విలీన గ్రామాల సమస్యల పై ప్రధాన దృష్టి పెట్టి ప్రణాళిక ప్రకారం పరిష్కరిస్తామని తెలిపారు. విలీన గ్రామాల డివిజన్లను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తామన్నారు. నగరంలో అక్రమకట్ట డాలు ఉంటే టౌన్ ప్లానింగ్ విభాగం ద్వారా మున్సిపల్ నిబం ధనల ప్రకారం నోటీసులు జారీ చేసి పత్రాలను పరిశీలించి అనంతరం ఆక్షన్ తీస్కుంటామని తెలిపారు. నగరంలో అండర్ అసెస్మెంట్ల పై స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి. గ్యాప్స్ పూర్తి చేస్తామని తెలిపారు. గతంలోనే సుడా లో నూతన మస్టర్ ప్లాన్ తయారు చేశామని వచ్చే 50 సంవత్సరాలకు అనువుగా నూతన మస్టర్ ప్లాన్ ప్రకారం నగరాన్ని అభివృద్ధి చేయడంలో ముందుకు సాగుతామని తెలిపారు. నగర పారిశుధ్యంను మరింత మెరుగు పరుస్తామని తెలిపారు. నగర ప్రజలు కూడ చెత్తను పరిసరాల్లో వేయకుండా చెత్త బుట్టలు ఉన్నచోట వేయాలని పిలుపు నిచ్చారు. ఇంట్లో చెత్తను తడి పొడిగా వేరు చేయాలని అన్నారు. నగరపాల క సంస్థకు సవాల్‌గా మారిన డంపింగ్ యార్డు సమస్య పై ప్రధా న దృష్టి పెట్టి స్థానిక ప్రజా ప్రతినిధులు, జిల్లా కలెక్టర్ ఉన్నతా ధికారులతో చర్చించి సమస్యను ప్రభుత్వ దృష్టికి తీస్కెల్లి శాశ్వత పరిష్కారం కోసం ఆలోచన చేస్తామని తెలిపారు. ప్రస్తుతం నగర పాలక సంస్థ డీ లిమిటేషన్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేస్తామని తెలిపారు. ప్రజల నుండి వచ్చిన అభ్యంతరాలను పరిశీ లించి. మేజర్ సమస్యలు ఉన్న చోట్లను స్వయంగా విజిట్ చేసి డి లిమిటేషన్ చేస్తామన్నారు. హౌజ్ నెంబర్ల ప్రకారం డి లిమిటే షన్‌లో ఎలాంటి సమస్యలు ఉన్నా రూల్స్ ప్రకారం వాటిని ప్రరి ష్కరించి డి లిమిటేషన్ చేస్తామని తెలిపారు. ఏ కమ్యూనిటికి అన్యాయం జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సాధ్యమైనంత వరకు 100 శాతం డి లిమిటేషన్‌ను పారదర్శకం గా చేస్తామని హామీ ఇచ్చారు. వచ్చిన అభ్యంతరాలను డివిజన్ల వారిగా పరిశీలించి ఫీల్డ్ విజిట్ ద్వారా అభ్యంతరాలు ఇచ్చిన వారిని పిలిచి చూపిస్తామని తెలిపారు. డి లిమిటేషన్ ప్రక్రియలో ప్రజలకు న్యాయం జరిగేలా చర్యలు తీస్కుంటామని తెలిపారు. నగరపాలక సంస్థ పరిపాలన పరంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బం దులు రాకుండా సేవలు అందిస్తామని తెలిపారు. నగరపాలక సంస్థను అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు అందే సేవలు పూర్తి స్థాయిలో అందించేలా చర్యలు తీస్కుంటామని తెలిపారు. ప్రధానంగా పారిశుధ్యంలో సమూల మార్పులు తెచ్చి... పరిశు భ్రమైన నగరాన్ని ప్రజలకు అందించేలా చర్యలు తీస్కుంటామని తెలిపారు. నగరంలో పచ్చదనాన్ని మరింత పెంచి గ్రీన్ సిటిగా మార్చేందుకు తగిన చర్యలు తీస్కుంటామని తెలిపారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



**నల్లగొండ ప్రతినిధి జూన్ 13 (నినాదం న్యూస్):** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని, సాధారణ ప్రసవా లను పెంచాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. అలాగే శిశుమరణాల సంభవించ కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకో వాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రజల కు ఎప్పటికప్పుడు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఏఎన్ సి రిజిస్టర్, ఓపి రిజిస్టర్, హై రిస్క్ రిజిస్టర్ లను పరిశీలించారు. కాగా పి హెచ్ సి లో శుక్రవారం వరకు 40 ఎఎన్‌సిలు అయినట్టు పీహెచ్ సి వైద్యాధికారి ఏం ప్రదీప్ బాబు జిల్లా కలెక్టర్ కు వివరించారు. సాధారణ ప్రసవాలపై జిల్లా కలెక్టర్ వివరాలు తెలుసుకున్న సందర్భంలో పీహెచ్ సిలో గతనెల ఒక డెలి వరీ చేయడం జరిగిందని డాక్టర్ తెలపగా, ప్రస వాల సంఖ్య పెంచాలని, సాధారణ ప్రసవాలు చేయాలని అన్నా రు. శిశు మరణాలు సంభవిం చకుండా ముందుగానే తగు జాగ్రత్త చర్యలు తీసుకో వాలని అన్నారు. నూతనంగా మనం చేపట్టిన ప్రాథమిక వైద్యారోగ్య కేంద్రం సమా వేశం మందిరం నిర్మాణ పనులపై జిల్లా కలెక్టర్ ఆరా తీయగా, మీటింగ్ హాల్ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధంగా ఉందని వైద్యాధి కారి జిల్లా కలెక్టర్‌కు తెలి పారు. ఆసుపత్రి సేవ ల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. మరో వైద్యాధికారి డాక్టర్ మమత, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు .అనంతరం జిల్లా కలె క్టర్ తిప్పర్తికి నూతనంగా మంజూరైన జూని యర్ కళాశాల నిర్మాణానికై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థలాన్ని పరిశీలించారు.

## ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించాలి

**బ్యాంకర్లు, సంబంధిత శాఖల జిల్లా అధికారులతో డీసీసీ., డీ.ఎల్.ఆర్.సి సమా వేశం నిర్వహించిన అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**



**ఖమ్మం, జూన్ 13(నినాదం న్యూస్):** ప్రభుత్వ లక్ష్యాల సాధనలో బ్యాంకర్లు తోడ్పాటు అందించా లని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ బ్యాంకర్లను ఆదేశిం చారు. శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్‌లో బ్యాంకర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులతో డీసీసీ.,డీ.ఎల్.ఆర్.సి సమావేశం నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా లిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడు తూ 2024-25ఆర్థిక సంవత్సరంలో రైతులకు పంట రుణాలను లక్ష్యానికి మించి 20 శాతం అదనం గా పంపిణీ చేశామని, ఇదే స్ఫూర్తి రాబోయే ఆర్థిక సంవత్సరంలో కూడా చూపించాలని బ్యాం కర్లకు సూచించారు. మొత్తం వ్యవసాయ రంగా నికి సంబంధించి గత ఆర్థిక సంవత్సరం 7 వేల 24 కోట్ల రుణ పంపిణీ లక్ష్యం కాగా 8 వేల 89 కోట్లు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఎం.స్.ఎం.ఈ రంగానికి సంబంధించి 2 వేల 591 కోట్ల రుణ పంపిణీ లక్ష్యానికి గాను 1975 కోట్లు మాత్రమే పూర్తి చేశామని, రాబోయే సంవ త్సరంలో ఈ రంగంలో రుణ పంపిణీ పట్ల ప్రత్యే క శ్రద్ధ వహించాలని బ్యాంకర్లకు తెలిపారు. విద్య రుణాలు, హౌసింగ్ రుణాల మంజూరుపై ప్రజల లో మరింత అవగాహన కల్పించి వాటిని విని యోగించుకునేలా చూడాలని అన్నారు.2025-26 సంవత్సరంలో రైతులకు అందించే స్కేల్ ఆఫ్ లోన్ డిస్ట్రిబ్యూషన్ పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ టర్మ్ రుణాల పంపి ణీపై దృష్టి సారించాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి క్రింద విజయవంతంగా నడుస్తున్న వ్యాపార యూనిట్లకు ప్రచారం కల్పించాలని అన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి వార్షిక రుణ ప్రణా ళికను ఆవిష్కరించారు. 2025-26 వార్షిక రుణ ప్రణాళిక క్రింద వ్యవ సాయ శాఖ పరిధిలో 8 వేల 244 కోట్ల రూపాయలు, ఎం.స్.ఎం.ఈ. రంగానికి 2968 కోట్ల రూపాయలు, ఇతర ప్రాధాన్యత సెక్టార్‌కు 289 కోట్ల రూపాయలు, నాన్ ప్రయారిటీ సెక్టార్ క్రింద 4 వేల 682 కోట్లు మొత్తం 16 వేల 185 కోట్ల రూపాయల రుణ పంపిణీ లక్ష్యంగా నిర్దేశించుకోవడం జరి గింది. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ శ్రీనివాస్ రెడ్డి, ఎల్.డి. ఓ. చేతన్ గోరేకర్, నాబార్డ్ డి.డి.ఎం. సుజిత్ కుమార్, ఎస్.బి.ఐ. ఆర్.ఎం. బి. రాజశేఖర్, టి.జి.బి. ఆర్.ఎం. కె. విజయ్ కుమార్, డి.సి.సి.బి. జి.ఎం. వసంత రావు, యు.బి.ఐ. చీఫ్ మేనేజర్ లక్ష్మీ నరస య్య, సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, ఇతర బ్యాంకు కో ఆర్డినేటర్లు, పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, జూన్13(నినాదం న్యూస్):** ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా అనుదీప్ దురిశెట్టి శుక్ర వారం సాయంత్రం బాధ్యతలు స్వీకరిం చారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బదిలీలలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న అనుదీప్ దురిశెట్టి ఖమ్మం జిల్లా కలెక్టర్‌గా బదిలీ అయిన సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన అనుదీప్ దురిశెట్టిని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసిల్దార్ లు, కలెక్టరేట్ వివిధ సెక్షన్ ల పర్యవేక్షకులు, సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

## భూ సమస్యల పరిష్కారం కోసమే భూ భారతి

### నాయబ్ తాహసిల్దార్ షఫీ



**మంథని జూన్ 13 (నినాదం న్యూస్):** భూ సమస్యల పరిష్కారం కొరకే భూభారతి కార్యక్ర మాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, ప్రజలు సద్వినియోగం చేసుకో వాలని ముత్తా రం నాయబ్ తాహసిల్దార్ షఫీ పిలుపుని చ్చారు. ముత్తారం మండలం ఇప్పలపల్లి గ్రామంలో భూ భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుల భూ సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టము తీసు కొచ్చినట్లు పేర్కొన్నారు. ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గ్రామంలో 55 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. రైతులందరూ ఈ అవకా శాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ రెవెన్యూ సదస్సులో ఆర్ఎస్ శ్రీధర్, సీనియర్ అసిస్టెంట్ సందీప్ రెడ్డి రెవెన్యూ సిబ్బందితో గ్రామాల ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

NINADAM CINEMA

## ఆల్ఫా సర్ ప్రైజ్ కోసం...అలియా
# ఫుల్ హార్డ్ వర్క్



బాలీవుడ్ భామలు ఆలియా భట్, శార్వరీ వాఘ్.. లీడ్ రోల్స్‌లో ఆల్ఫా మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. శివ్ రావేల్ దర్శకత్వం వహిస్తున్న ఆ సినిమాను బాలీవుడ్ అగ్ర నిర్మాణసంస్థ యశ్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది. అయితే ఆ సంస్థకు చెందిన స్పై యూనివర్స్ లో రాబోతున్న మొదటి మహిళా స్పై మూవీ కావడంతో భారీ అంచనాలు న్నాయి. అనిల్ కపూర్, బాబీదేవోల్ కీలక పాత్రల్లో నటిస్తుండగా.. హృతిక్ రోషన్ క్యామియో రోల్‌లో కనిపించనున్నారు. అయితే ఆల్ఫా మూవీలో నెవ్వర్ బిఫోర్ అనేలా యాక్షన్ సీన్స్ ఉండనున్నట్లు ఇప్పటికే టాక్ వినిపించింది. హాలీవుడ్ యాక్షన్ కొరియోగ్రాఫర్ సమక్షంలో యుద్ధపోరాట సన్నివేశాలను తీస్తున్నట్లు ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. అదే సమయంలో ఇప్పుడు మరో వార్త సోషల్ మీడి యాలో చక్కర్లు కొడుతోంది. ఆల్ఫా మూవీలో స్పెషల్ సాంగ్ ఉన్నట్లు తెలుస్తోంది. హై ఆక్టేన్, గ్లామరస్ ఎక్స్ ట్రా వాగాన్‌గా సాంగ్ ఉండనున్నట్లు సమాచారం. ఆ పాటలో ఆలి యా భట్, శార్వరీ వాఘ్ కనిపించనున్నారట. వారిద్దరూ సాంగ్‌లో ముందెన్నడూ చూడని అవతార్‌లో కనిపిస్తారని టాక్. ఇప్పటికే సాంగ్ కోసం స్టూడియోలో ప్రాక్టీస్ చేస్తున్నారని తెలుస్తోంది. గంటల తరబడి రిహార్సల్స్‌లో నిమగ్నమై ఉన్నారని సమాచారం. సినిమా కోసం హార్డ్ వర్క్ చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. సాంగ్ అదిరిపోయేలా ఉండేం దుకు కష్టపడుతున్నారని వినికిడి. సాంగ్ కోసం జిమ్ సెషన్స్‌కు వెళ్తున్నారని టాక్ విని స్తోంది. భారీ బడ్జెట్ తో సాంగ్ రూపొందుతోందని ఇండస్ట్రీ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తు న్నాయి. అందుకు తగ్గట్లే బ్యూటీలు సిద్ధమవుతున్నారని టాక్ వస్తోంది. ఏదేమైనా ఇప్పుడు ఆ సాంగ్ విషయం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఉన్న అప్డేట్ ప్రకారం.. సాంగ్ బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడం ఖాయమనేలా అనిపిస్తుందని నెటిజన్లు అంటు న్నారు. “సాంగ్ గురించి ఆలియా, శార్వరి ఇద్దరూ ఉత్సాహంగా ఉన్నారు. ఉత్కం ఠ భరి తంగా సాంగ్ ఉండనుంది. యాక్షన్ ప్యాక్డ్ మూవీలో ఇద్దరు ఫిమేల్ లీడ్ రోల్స్‌తో స్పెషల్ సాంగ్ అంటే అర్థం చేసుకో వచ్చు. దృశ్యపరంగా అద్భు తమైన, హై ఎనర్జీతో పాట ఉండనుంది. వేరే లెవెల్‌లో రూపుదిద్దుకుంటుంది” అని సినీ వర్గాలు తెలిపాయి.



## జూలై18న లాక్ చేసిన
# హరిహరవీరమల్లు?

ఎన్నో వాయిదాల తర్వాత హరిహర వీరమల్లు సినిమా ప్రేక్ష కుల ముందుకు వస్తుందని అందరూ భావించిన తరుణంలో, సిజీ వర్క్స్ పూర్తి కాకపోవడంతో సినిమాను నిరవధికంగా వాయిదా వేశారు. నిజానికి, ఈ సినిమా 12న రిలీజ్ కావాల్సి ఉంది. విజువల ఎఫెక్ట్స్ కోసం రిలీజ్ చేయడం లేదని అనౌన్స్ చేశారు. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమాను వచ్చే నెల 18వ తేదీన ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఈ సినిమాను డైరెక్టర్ క్రిష్ మొదలుపెట్టారు, కానీ బడ్జెట్ సమస్యల కారణంగా ఆయన తప్పుకోవడంతో, నిర్మాత ఏ.ఎమ్. రత్నం కుమారుడు జ్యోతి కృష్ణ దర్శకత్వం వహించి సినిమాను పూర్తి చేశాడు. ఈ సినిమా రెండు భాగాలుగా రూ పొందుతోంది. మొదటి భాగం ఇప్పుడు రిలీజ్‌కు సిద్ధమ వుతోంది. నిధి అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తోంది.ఈ సినిమా వచ్చే నెల రిలీజ్ అయితే, ఈ నెల మొత్తం బాక్స్ ఆఫీస్ కాస్త డల్‌గానే ఉండే అవకాశం కనిపిస్తుంది. తెలంగాణ రాబిన్ హు డ్‌గా పేరున్న పండుగ సాయన్న బయోపిక్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు గతంలో ప్రచారం జరిగింది. మొగల్ కాలంలో వారిని ఎదిరించి, దోచి, పేదలకు పంచిపెట్టాడని ప్రచారం ఉంది. అధికారికంగా ప్రకటిం చినా, సినిమా రిలీజ్ అయ్యే వరకు వస్తుందా లేదా అనేది చెప్పలేని పరిస్థితి.

## రామ్‌చరణ్‌తో త్రివిక్రమ్ మూవీ లేనట్లేనా?



రామ్ చరణ్ హీరోగా త్రివిక్రమ్ దర్శకత్వంలో ఒక సినిమా రూపొందే అవకాశం ఉందని ప్రచారం జరిగింది. నిజానికి అదేమీ లేదని అర్థమయ్యేలా త్రివిక్రమ్ తరపున నిర్మాత నాగ వంశీ ఒక ట్వీట్ వేశాడు. ప్రస్తుతానికి వెంకటేష్, జూనియర్ ఎన్టీఆర్ సినిమాలను మాత్రమే త్రివిక్రమ్ ఫైనల్ చేశారని, ఆయనకు సంబంధించిన ఏ అప్‌డేట్ అయినా తాను సోషల్ మీడియా వేదికగా వెల్లడిస్తానని చెప్పాడు. అయితే, రామ్ చరణ్‌తో సినిమా ఉంటుందా, ఉండదా అనే చర్చపై అనేక వార్తలు వస్తున్నాయి. కానీ, ఇప్పట్లో రామ్ చరణ్ త్రివిక్రమ్‌తో సినిమా చేసే అవకాశం లేదు. ప్రస్తుతం రామ్ చరణ్, బుచ్చిబాబు దర్శకత్వంలో పెద్ది అనే సినిమాలో నటిస్తున్నాడు. ఈ సినిమా పూర్తయిన వెంటనే సుకుమార్ దర్శకత్వంలో మరో సినిమా సైన్ చేశాడు. ఆ సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్‌తో సినిమా చేయాలనుకున్నాడు, కానీ కొన్ని అంతర్గత కారణాల వల్ల ఆ సినిమాను పక్కన పెట్టేశాడు. తాజా సమాచారం ప్రకారం, రామ్ చరణ్ సుకుమార్ సినిమా పూర్తయిన వెంటనే సందీప్ రెడ్డి వంగాతో సినిమా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నాడు. ఈ సినిమా దాదాపు ఫైనల్ అయినప్పటికీ, అధికారికంగా అనౌన్స్ చేయకపోతే నిజమని చెప్పలేం. కాబట్టి, త్రివిక్రమ్-రామ్ చరణ్ సినిమా ప్రస్తుతానికి ఆగిపోయింది. భవిష్యత్తులో ఉండొచ్చు లేదా ఉండకపోవచ్చు. త్రివిక్రమ్ చెప్పిన కథ రామ్ చరణ్‌కు నచ్చినప్పటికీ, అంతర్గత కారణాల వల్ల ఆ సినిమాను పక్కన పెట్టినట్లు- తెలుస్తోంది.



## కుబేరా ప్రీ-ఈవెంట్
### 15కు రీషెడ్యూల్ వాయిదా...



ధనుష్ హీరోగా శేఖర్ కమ్ముల రూపొందించిన చిత్రం 'కుబేర ప్రీ రిలీజ్ ఈవెంట్ వాయిదా పడిం ది. అహ్మదాబాద్ విమాన ప్రమాదం కారణంగా వాయిదా వేశారు. ధనుష్, రష్మిక ,నాగార్జున కీలక పాత్రలో నటించారు. త్వరలో ఈ సినిమా ప్రేక్ష కుల ముందుకు రానున్న నేపథ్యంలో శుక్రవారం 'కుబేర' ఈవెంట్ నిర్వ హించాలని టీమ్ భావిం చింది. గురువారం జరిగిన ఎయిరిండియా విమాన ప్రమాదం దృష్ట్యా ఆ ఈవెంట్‌ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను తిరిగి జూన్ 15న ఆదివారం సాయంత్రం నిర్వహించనున్నట్లు చెప్పింది. ముందు అనుకున్నవిధంగానే హైదరాబాద్‌లోనే ఈ కార్యక్రమం జరగనుందని తెలిపిం ది. సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్‌మోహన్‌రావు ఈ చిత్రాన్ని నిర్మించారు. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన వ్యక్తికి.. వీధుల్లో జీవించే ఓ అతి పేదవాడికి మధ్య జరిగే సంఘర్షణే ఈ చిత్ర ప్రధా న ఇతివృత్తం. ఇందులో హవాలా, మనీలాండరింగ్ తదితర అంశాలు మిళితమై ఉంటాయి. దీంట్లో నటులు ఎక్కడా కనిపించరు. కేవలం పాత్రలు మాత్రమే కనిపిస్తా యని పుస్కుర్ రామ్‌మోహన్‌రావు ఇటీవల ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో దీనిని విడుదల చేయనున్నట్లు చెప్పారు. పాన్ ఇండియా స్థాయిలో రూపొందిన 'కుబేర' ఈనెల 20న విడుదల కానుంది.

## రాజాసాబ్ టీజర్ విజువల్స్ లీక్
### షేర్ చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక



ప్రభాస్ కథానాయకుడిగా మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న రొమాం టిక్ కామెడీ హారర్ ఫిల్మ్ 'ది రాజా సాబ్' జూన్ 16న ఈ సినిమా టీజర్ విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దీనికి లీకుల బెడద మొదలైంది. టీజర్ విజువల్ వీడియోలు కొన్ని నెట్టింట లీక్ అయ్యాయి. దీనిపై టీమ్ స్పందించింది. లీక్ కంటెంట్‌ను షేర్ చేసేవాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించింది. ఎవరైనా 'రాజాసాబ్' కంటెంట్‌కు సంబం ధించిన అనధికారక వీడియోలు, ఫొటోలు షేర్ చేస్తే వారి సోషల్ మీడియా అకౌంట్‌ను తక్షణమే నిలిపివేసేలా చర్యలు తీసుకుంటామని పేర్కొంది.

6tPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741